మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న
ప్రజావాణి దిన పత్రిక మరియు మన ప్రజావాణి NEWS TV చానల్
నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )
Ph: 9440032006

| రాజన్న సిరిసిల్ల | మంగళవారం | 11.08.2026 | సంపుటి : 01 | సంచిక : 220 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | TUESDAY | 11.08.2026 | Volume : 01 | Issue :220 | Pages : 12 | Cost : 2/- |

## సాగర్‌లో ముగిసిన
# వరుణయాగం

- పూర్ణాహుతిలో పాల్గొన్న రేవంత్ దంపతులు
- వేకువజామునే క్రతువు ప్రారంభించిన ఉత్తమ్ దంపతులు





**నాగార్జునసాగర్,ఆగస్టు 10 :** రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి జలాశయాలు నిండాలని, రైతాంగం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వం నాగార్జునసాగర్ వేదికగా 'మహా వరుణ యాగం' నిర్వహించింది. నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని విజయ్ విహార్ టూరిజం గెస్ట్‌హౌస్ ప్రాంగణంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఈ విశిష్ట ఆధ్యాత్మిక క్రతువును చేపట్టారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు , వేదపండితుల ఆధ్వర్యంలో మిగతా2లో...



# మన కీర్తిపతాకను రెపరెపలాడించారు

### - కామన్‌వెల్త్ క్రీడాకారులకు ప్రధాని మోడీ అభినందనలు

**న్యూఢిల్లీ,ఆగస్టు 10 :**దేశ కీర్తిపతాకను అంతర్జాతీయ స్థాయిలో నిలిపిన క్రీడాకారులను ప్రధాని మోడీ అభినందించారు. మీ గెలుపు...మీకే కాదు..దేశానికి గర్వకారణ మని వారిని ప్రశంసించారు. భారత బాక్సర్ లవ్లీ నాపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. కామన్వెల్త్ గేమ్స్‌లో పత కాలు సాధించిన అథ్లెట్లు ఆదివారం ప్రధానిని కలిసిన సంగతి తెలిసిందే. వారితో సరదాగా మాట్లాడిన మోదీ అథ్లెట్లకు లడ్డూలు తినిపించారు. ఈ సందర్భంగా బాక్సర్ లవ్లీనా.. గ్లాస్గోలో చేసిన పనిని ప్రధాని ప్రత్యేకంగా అభినందించారు. ఆ రెస్టరెంట్‌లో ఏం జరిగిందని మో ప్రశ్నించగా...అదేమీ చిన్న విషయం కాదని.. దేశమంతా సుదీర్ఘకాలం గుర్తు పెట్టుకుంటుందని ల్వ్లీనా మిగతా2లో...



## గ్లోబల్ హబ్‌గా తెలంగాణను ఇంధన రంగం అభివృద్ధి

**2030 నాటికి 500 గిగావాట్ల నాన్-ఫాసిల్ సామర్థ్యం లక్ష్యం**

**అమెరికా పర్యటనలో డిప్యూటీ సిఎం భట్టి**

**హైదరాబాద్,ఆగస్టు 10 :**తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అమెరికా పర్యటనలో భాగంగా ప్రపంచ ప్రసిద్ధ యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, బర్కిలీలోని గోల్డ్‌మన్ స్కూల్ మిగతా2లో...

## అమిత్ షా వివరణ
# ఇవ్వాల్సిందే

● అప్పటి వరకు పార్లమెంట్‌లో ప్రతిష్ఠంభన తప్పదు ● హెచ్చరించిన ప్రియాంక, రాహుల్ గాంధీ




**న్యూఢిల్లీ,ఆగస్టు 10 :**పార్లమెంట్ మార్చ్ సందర్భంగా విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు లాఠీచార్జ్ చేయడంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా వివరణ ఇవ్వాలని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ పట్టుబడుతోంది. ప్రకటన వచ్చేవరకు పార్లమెంట్‌లో అధికార, ప్రతిపక్షాల మధ్య ప్రతిష్ఠంభన కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా తేల్చి చెప్పారు. సోమవారం పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో ప్రియాంక గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. 'కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రకటన ఇచ్చే వరకు పార్లమెంట్‌లో ప్రతిష్ఠంభన కొనసాగుతుంది' మిగతా2లో...




## తెలంగాణ కోసమే
# బతికిన పెద్ది

- ప్రజల అభిమానం చూరగొన్న నేత
- నర్సంపేట కాలేజీకి పెద్ది పేరు పెడతాం
- సంతాపసభలో కేటీఆర్ వెల్లడి

**నర్సంపేట,ఆగస్టు 10 :**ఎంతకాలం బతికి నం అనేది కాదు.. ఎట్లా బతికినం అనేది ముఖ్యం అని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి జీవితమే అందుకు ఉదాహరణ అన్నారు. మిగతా2లో...



## బీసీలతో పాటు అన్ని కులాలకు
# సమాన అవకాశాలు

**రాజకీయాలకు అతీతంగా పనిచేయాల్సిన అవసరం ఉంది**

**స్వయం శక్తితో ఎదిగిన వ్యక్తి సర్వాయి పాపన్న**

**సచివాలయం ఎదురుగా మహనీయుల విగ్రహాలు ఏర్పాటు**

**పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి**

**హైదరాబాద్,ఆగస్టు 10 :** తెలంగాణలో బీసీలతో పాటు అన్ని కులాలకు సమాన అవకాశాలు కల్పించేందుకు రాజకీయాలకు అతీతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ అన్నారు. సర్వాయి పాపన్న వంటి వీరుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సర్వాయి పాపన్న గొప్పతనాన్ని వివరిస్తూ మహేష్ కుమార్ మాట్లాడుతూ.. ఎంతో మంది రాజులు, చక్రవర్తులు చరిత్రలో ఉన్నప్పటికీ, చిన్న జాతిలో పుట్టి పోరాటంతో రాజుగా ఎదిగిన వ్యక్తి సర్వాయి పాపన్న అని అన్నారు. పుట్టుకతోనే చక్రవర్తులుగా మారిన వారితో పోలిస్తే, పాపన్న పోరాడి రాజ య్యారని పేర్కొన్నారు. మేము రాజులమే.. మిగతా2లో...

## ఆర్భాటంగా మండలాలు,
# రెవెన్యూ డివిజన్లు

**ఎక్కడా కార్యాలయ భవనాల నిర్మాణమేదీ**

**భూభారతితో రైతులకు భరోసా కల్పించిన ప్రజాప్రభుత్వం**

**గత బిఆర్ఎస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ పొంగులేటి**

**హుస్నాబాబ్ నియోజకవర్గంలో పలు కార్యక్రమాలు ప్రారంభం**



**హనుమకొండ,ఆగస్టు 10 :** రాష్ట్రవ్యాప్తంగా గత పాలకులు ఆర్భాటంగా అనేక డివిజన్లు, జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేశారని.. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అయితే వాటికి ఎక్కడ కూడా ఆఫీసులు, ఇతరత్రా సౌకర్యాలు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.600 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 180 రెవెన్యూ తహశీల్దార్ కార్యాలయాలు, ఆర్డీవో మిగతా2లో...

## తెలంగాణలో ముగిసిన
# సర్ ప్రక్రియ

### - రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు






## రిఫార్మ్ ఉత్సవ్‌పై
# కార్యాచరణ

### - ప్రధాన కార్యదర్శులతో కేబినెట్ కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్,ఆగస్టు 10 :** భారత ప్రభుత్వ కేబినెట్ కార్యదర్శి డా. టి.వి. సోమనాథన్ సోమవారం అన్ని రాష్ట్రాలప్రధాన కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మిగతా2లో...

# మన కీర్తిపతాకను రెపరెపలాడించారు

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. కామన్వెల్త్ గేమ్స్‌లో మంచి ప్రదర్శన చేశాం. అది చివరి రోజు. చాలా సంతోషంగా గడపాల్సిన సందర్భం. అందుకోసం ఓ రెస్టరంట్‌కు వెళ్లాం. అయితే, మన మ్యాప్ సరిగా లేదని అనిపించింది. ఇదే విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లా. మార్పులు చేస్తామని చెప్పారు. సంబరాలు చేసుకుంటున్న సమయంలో మీరు మ్యాప్ ప్రాముఖ్యతను గుర్తించడం నిజంగా అభినందనీయం అని మోడీ అన్నారు.. ఆ వీడియో సాధారణమైంది కాదు. దేశ ప్రజలు సుదీర్ఘకాలం గుర్తుంచుకుంటారన్నారు. అసలేం జరిగిందంటే... గ్లాస్గోలోని ఓ రెస్టరెంట్‌కు లవ్లీనా తోపాటు కొందరు భారత అథ్లెట్లు డిన్నర్‌కు వెళ్లారు. అక్కడ ఉన్న హ్యాండ్ టవల్స్ పై భారత్ మ్యాప్ అసంపూర్తిగా ఉండటం లవ్లీనా గమనించింది. ఈశాన్య రాష్ట్రాలతోపాటు కశ్మీర్ పూర్తి భూభాగాలను ఆ చిత్రపటంలో చూపించక పోవడంతో సోషల్ మీడియా వేదికగా లవ్లీనా అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ తర్వాత రెస్టరంట్ క్షమాపణలు చెబుతూ ఓ ప్రకటనను జారీ చేసింది. అయితే, ఇది కావాలనే చేసిందని.. పొరపాటు కాదని అభిమానులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మరో బాక్సర్ నరేంద్ర బేర్వాల్ గతంలో తనకు పాక్ బాక్సర్‌తో ఎదురైన అనుభవాలను ప్రధానితో పంచుకున్నారు. 'పాకిస్థాన్ గురించి ఏ మాట్లాడినా నాకొక స్టోరీ గుర్తుకొస్తుంది సర్. అది 2015 మిలిటరీ గేమ్స్. నా ఫస్ట్ ఫైట్ పాకిస్థాన్ బాక్సర్‌తోనే. అప్పుడు ఉన్నతాధికారులు, సహచరులు ఒకటే చెప్పేవారు. పాక్ బాక్సర్ చేతిలో మాత్రం ఓడిపోవద్దని అనేవారు. ఆ మ్యాచ్‌లో వరుసగా రెండు రౌండ్లలో నేనే గెలిచా. మీరు 2014లో ప్రధానిగా వచ్చారు. మా ఆర్మీ కోచ్ పేరు కూడా నరేందర్ రాణా. దానిని ఉద్దేశిస్తూ సదరు పాక్ బాక్సర్ 'బ్రదర్ నీతో ఓ విషయం చెప్పాలను కుంటున్నా' అని అన్నాడు. సరే చెప్పు అని బదులిచ్చా. 'నీ పేరు నరేందర్. మీ కోచ్ పేరు నరేందర్. మీ ప్రధాని నరేంద్ర. నాకు ఇప్పట్నుంచి ఈ పేరు అంటేనే ఇష్టం ఉండదు ఇక' అని అన్నాడు' అని బాక్సర్ చెప్పాడు. ఆ మాటలకు ప్రధాని మోదీ గట్టిగా నవ్వేశారు.

# గ్లోబల్ హబ్‌గా తెలంగాణను ఇంధన రంగం అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

ఆఫ్ పబ్లిక్ పాలసీ పరిధిలోని 'ఇండియా ఎనర్జీ ,క్లైమేట్ సెంటర్'ను సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో భారతదేశ పునరుత్పాదక ఇంధన లక్ష్యాల సాధనతో పాటు తెలంగాణను స్వచ్ఛ ఇంధన రంగాన గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు అవసరమైన భవిష్యత్ ప్రణాళికలపై లోతుగా చర్చించారు. భారతదేశం నిర్దేశించుకున్న 2030 నాటికి 500 గిగావాట్ల నాన్-ఫాసిల్ సామర్థ్యా న్ని అందుకునేందుకు అవసరమైన వ్యూహాలు, తగ్గుతున్న శుద్ధ సాంకేతికత ఖర్చులు తెచ్చిపెడుతున్న నూతన అవకాశాలను ఈ సమావేశంలో పరిశీలిం చారు. గ్రిడ్ ఆధునీకరణ, పారిశ్రామిక డీకార్బనైజేషన్, ఆధునిక బ్యాటరీ ఇంధన నిల్వ వ్యవస్థల సమన్వయం , సమాన అవకాశాలతో కూడిన శక్తి పరివర్తన మార్గాలపై పరిశోధకులు, అధికారులతో డిప్యూటీ సీఎం విస్తృతంగా ఆలోచనలు పంచుకున్నారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రం చేపట్టిన వినూత్న పునరుత్పాదక ఇంధన మోడల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పారదర్శకమైన హరిత విధానం ద్వారా గ్రీన్ ఎనర్జీ రంగంలో భారీ పెట్టుబడులను ఆకర్షిస్తూ రాష్ట్రంలో సౌరశక్తి సహా ఇతర పునరుత్పాదక సామర్థ్యాన్ని వేగవంతంగా విస్తరిస్తున్న తీరును డిప్యూటీ సీఎం వివరించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళా స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యంతో సోలార్ ప్రాజెక్టుల నిర్వహణ చేపట్టడం, పీఎం-కుసుమ్ పథకం ద్వారా అన్నదాతలకు స్వచ్ఛ ఇంధనాన్ని అందించడం వంటి ప్రజాకేంద్రిత నమూనాలు అంతర్జాతీయ ప్రతినిధుల ప్రశంసలు అందుకున్నాయి. 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పాటు క్లీన్-టెక్ పరికరాల తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తున్న తీరును ఆయన సభ దృష్టికి తీసుకెళ్లారు. సిలికాన్ వ్యాలీ ఆవిష్కరణలు, కాలిఫోర్నియా రాష్ట్ర ఇంధన రంగానుభవాలను ఉపయోగించుకుని తెలంగాణలో సరికొత్త ఇంధన విప్లవానికి శ్రీకారం చుట్టాలని ఈ భేటీలో నిర్ణయిం చారు. విద్యుత్, రవాణా, పారిశ్రామిక , వాతావరణ స్థిరత్వ రంగాలలో సంయుక్త అధ్యయనాలు చేపట్టడం, విధాన నిర్ణేతలకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ ఇవ్వడం ద్వారా రాష్ట్రంలో ఇంధన భద్రతను, ఆర్థిక పోటీతత్వాన్ని మరింత బలోపేతం చేసేందుకు యూసీ బర్కీ ప్రతినిధులతో కలిసి పనిచేయడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

# తెలంగాణ కోసమే బతికిన పెద్ది

(మొదటి పేజీ తరువాయి)

వరంగల్ జిల్లా నర్సంపేటలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంస్మరణ సభకు హరీశ్ రావుతో కలిసి హాజరయ్యారు. పెద్ది చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పెద్ది సుదర్శన్ రెడ్డి అంతిమయాత్రకు వేలాది మంది తరలివచ్చారు.లక్షకు పైగా మంది 12 గంటల పాటు వర్షం పడుతున్నా ఎక్కడికి వెళ్లకుండా అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఆయన ఎలాంటి వ్యక్తో తెలుపడానికి ఇదే నిదర్శమన్నారు. పెద్ది కోరుకున్నట్లు వచ్చే రెండేండ్లలో అధికారంలోకి వస్తామన్నారు. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత నర్సంపేటలోని మెడికల్ కాలేజీకి పెద్ది సుదర్శన్ రెడ్డి పేరు పెడతామన్నారు. భవిష్యత్ తరాలు గుర్తు చేసుకునే విధంగా ఘన నివాళులు అర్పిద్దామన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ ఉద్యమాన్ని ఒంటిచేత్తో నడిపిన నాయకుడు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అని బీఆర్ఎస్ కేటీఆర్ అన్నారు. ప్రజల్లో సుదర్శన్‌రెడ్డి పట్ల ఉన్న గౌరవం.. ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నవారి సంఖ్యను చూస్తే తెలుస్తోందని చెప్పారు. వరంగల్ జిల్లా నర్సంపేటలో నిర్వహించిన పెద్ది సుదర్శన్ సంస్మరణ సభలో కేటీఆర్ మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో టీఆర్ఎస్ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చినా పెద్ది సుదర్శన్‌రెడ్డి భారీ ఎత్తున నిర్వహించేవారు. ఆయన్ను బతికించుకునేందుకు ఎంత ప్రయత్నం చేయాలో అంతా చేశాం. ఎవరైనా ఎంతకాలం బతికామన్నది ముఖ్యం కాదు.. ఎలా బతికామన్నదే ముఖ్యం. ఎమ్మెల్యేగా ఒక్కసారి గెలిచినా.. జనం గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయేలా ఆయన పనిచేశారు. నర్సంపేటలో నిర్మించే మెడికల్ కాలేజీకి పెద్ది సుదర్శన్‌రెడ్డి పేరు పెడతాం. ఆయన కుటుంబాన్ని కాపాడుకునే బాధ్యతను బీఆర్ఎస్ పార్టీ తీసుకుంటుందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంగా సాగిన పోరాటం, తెలంగాణ అనంతరం నర్సంపేట ఎమ్మెల్యే గా పెద్ది చేసిన శాశ్వత పనులపై చేసిన డాక్యుమెంట్ ప్రదర్శన పలువురిని కంటతడి పెట్టించింది. డాక్యుమెంటరీ చూసి పెద్ది భార్య స్వప్న కన్నీరుమున్నీరైంది. కార్యక్రమంలో శాసన మండలి విపక్షనేత సిరికొండ, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, మాజీ మంత్రి ఎర్రబెల్లి, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ భాస్కర్, చల్లా ధర్మారెడ్డి, అరూరి రమేష్, గండ్ర సహా పలువురు నేతలు హాజరయ్యారు.

# బీసీలతో పాటు అన్ని కులాలకు సమాన అవకాశాలు

(మొదటి పేజీ తరువాయి)

మేము కూడా పాలించగలుగుతాం అనే ఆత్మవిశ్వాసాన్ని పేద, వెనుకబడిన వర్గాల్లో కల్పించిన గొప్ప వ్యక్తి సర్వాయి పాపన్న అని మహేష్ కుమార్ అన్నారు. పేద వర్గాల కోసం పాపన్న పోరాటం చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కుల పెద్దలతో చర్చించి సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు మహేష్ కుమార్ తెలిపారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కూడా మాట్లాడినట్లు చెప్పారు. సెక్రటేరియట్ ముందు సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించినట్లు ఆయన తెలిపారు. త్వరలోనే విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని వెల్లడించారు. విగ్రహాలు కేవలం పూలమాలలు వేసేందుకు మాత్రమే కాదని, ఆయా మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగేందుకే విగ్రహాలను ఏర్పాటు చేయాలని మహేష్ కుమార్ అన్నారు. సామాజిక సంస్కర్తలు జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను కూడా ఆవిష్కరించనున్నట్లు మహేష్ కుమార్ తెలిపారు. సమాజంలోని వెనుకబడిన వర్గాలు, మహిళలు, పేదల కోసం పోరాడిన మహనీయుల స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.రాజకీయాలకు అతీతంగా రాహుల్ గాంధీ పాదయాత్ర చేశారని మహేష్ కుమార్ పేర్కొన్నారు. ఎవరు ఎంతో.. వారికి అంత అనేది రాహుల్ గాంధీ నినాదమని తెలిపారు. అదే నినాదంతో తెలంగాణలో కులగణన చేపట్టామని అన్నారు. రాష్ట్రంలో కులగణనకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయని చెప్పారు. అయితే అసెంబ్లీలో కులగణనకు మద్దతు ఇచ్చిన బీజేపీ.. కేంద్ర స్థాయిలో మాత్రం దానిని అడ్డుకుంటోందని విమర్శించారు. బీసీలు తమ హక్కుల కోసం పోరాడితే కొందరు దానిని ఇతరులకు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటంగా చిత్రీకరిస్తున్నారని మహేష్ కుమార్ అన్నారు. మా హక్కుల కోసం మేము పోరాడితే.. మాకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని అంటున్నారు. మేము ఎవరికి వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. అన్ని కులాలను కలుపుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. తమ కులం నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందని తెలిసినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు మద్దతు ఇచ్చారని, కులగణన చేపట్టారని పేర్కొన్నారు. ఎవరినీ ఇబ్బందులకు గురి చేయకుండా అన్ని కులాలను కలుపుకుని సమాన అవకాశాలతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. మంత్రిగా ఉన్న సమయంలో శ్రీనివాస్ గౌడ్ పార్టీలకు అతీతంగా బీసీల కోసం, కులాల సంక్షేమం కోసం పనిచేశారని మహేష్ కుమార్ పేర్కొన్నారు. తాను పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత బీసీలతో పాటు ఇతర కులాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని రాహుల్ గాంధీ సూచించారని తెలిపారు. ఈ క్రమంలో పార్టీ పదవుల్లో కూడా సామాజిక సమతుల్యతకు ప్రాధాన్యత ఇచ్చామని చెప్పారు. 79 శాతం ఉపాధ్యక్ష పదవులను బీసీలకు ఇచ్చామని, అదే సమయంలో అన్ని కులాలకు సమానంగా అవకాశాలు కల్పించామని మహేష్ కుమార్ వెల్లడించారు. కులాల హక్కులు, సామాజిక న్యాయం వంటి అంశాల్లో రాజకీయ పార్టీలకు అతీతంగా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు, గౌరవం లభించేలా ముందుకు సాగడమే లక్ష్యంగా ఉండాలని పేర్కొన్నారు.

# ఆర్భాటంగా మండలాలు, రెవెన్యూ డివిజన్లు

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయాలను యుద్ధ ప్రాతిపదికన సంవత్సరంలోపు పూర్తి చేశామని తెలిపారు. జిల్లాలోని ఎల్కతుర్తిలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ధరణిని బంగాళాఖాతంలో వేశామని.. భూభారతి చేపట్టి రైతులకు పూర్తి భద్రత, భరోసా ఇచ్చేలా భూములను ప్రక్షాళన చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతి రెవెన్యూ విలేజ్‌లోని ప్రతి అంగుళాన్ని సర్వే చేసి మనిషికి ఎలాగైతే ఆధార్ ఉందో, భూములకు కూడా భూధార్ ఇస్తామని చెప్పారు. రైతులందరి సహకారంతో భూముల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఒక భద్రత, భరోసా కల్పిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.రైతన్నల దీవెనలతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అన్నదాతను రాజు చేయడమే తమ లక్ష్యమని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. గడిచిన రెండున్నరేండ్లలో వేల కోట్లు రైతన్నల కోసం ఖర్చు చేశామని, కనీవినీ ఎరగని విధంగా పంటలు పండించామని ఆయన తెలిపారు. గతంలో సేకరించిన ధాన్యాన్ని స్టోర్ చేసే కెపాసిటీ లేకపోయినా.. చివరి గింజ వరకు కొంటామన్న ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని గుర్తుచేశారు. హనుమ కొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరులో లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పొంగులేటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. రైతులకు సంకెళ్లు వేసి, వరి వేస్తే ఉరి అన్న బీఆర్ఎస్ నాయకులు.. నేడు ధాన్యం కొనుగోళ్లపై రాజకీయం చేస్తూ పాదయాత్రలతో తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించడం లేదని, పదే పదే ఈ మాట చెప్పడంలో ఎలాంటి సంకోచం అవసరం లేదని.. పదేండ్లు రాష్ట్రాన్ని దోచుకున్న వారే నేడు గోబెల్స్ ప్రచారాలు చేస్తూ ఎద్దేవా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అమిత్ షా వివరణ ఇవ్వాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

అని అన్నారు. ఢిల్లీ ఘటనపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా సమాధానం చెప్పి తీరాల్సిందేనని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. విద్యార్థులపై దాడి ఘటనపై ప్రకటన ఇవ్వడానికి ఆయన పార్లమెంట్‌కు రావాల్సిందేనని పట్టుబట్టారు. పోలీసుల దాడిలో యువతులు, మైనర్లు గాయపడ్డారని అన్నారు. కాల్పులపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరగాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు జరిపిన దాడిపై ఎందుకు మౌనంగా ఉంటున్నారంటూ కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఈ 'నేరం'పై ఆయన సమాధానం చెప్పాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రయాగ్‌రాజ్‌లో శనివారం జరిగిన 'ఛాత్రోంకీ గూంజ్' కార్యక్రమంలో ఓ విద్యార్థి నీట్‌కు సన్నద్ధమైన తాను సర్వం కోల్పోయానని, తనకు ఏ అవకాశాలు మిగల్లేదని ఆవేదనతో తెలిపాడని రాహుల్ వెల్లడించారు. దిల్లీలోని జంతర్ మంతర్‌వద్ద విద్యార్థుల ఆందోళన ముగిసి చాలా రోజులవుతునప్పటికీ ఇప్పటి వరకూ వారిపై పోలీసుల దాడికి సంబంధించి అమిత్ షా నోటి నుంచి ఒక్క మాట కూడా పెగల్లేదని రాహుల్ విమర్శించారు. మరోవైపు విద్యార్థులకు క్షమాపణ చెప్పడానికి బదులు వారిని క్షమిస్తున్నానంటూ ప్రధాని మోదీ తీరిక లేకుండా ఉన్నారని ఆక్షేపించారు.

# రిఫార్మ్ ఉత్సవ్‌పై కార్యాచరణ

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిపాదించిన 'రిఫార్మ్ ఉత్సవ్ కార్యక్రమం అమలు, కార్యాచరణపై రాష్ట్రాలకు వివరించారు. అక్టోబర్ 2026 నుంచి రిఫార్మ్ ఉత్సవ్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయనున్నట్లు కేబినెట్ కార్యదర్శి తెలిపారు. ప్రజల అభిప్రాయాలు, సూచనలను సేకరించి, వాటిని ఆచరణాత్మక సంస్కరణలుగా మార్చి, నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికతో అమలు చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.రిఫార్మ్ ఉత్సవ్‌ను మూడు దశల్లో అమలు చేయనున్నారు. మొదటి దశగా ఆగస్టు-సెప్టెంబర్ 2026లో సన్నాహక కార్యక్రమాలు చేపట్టనున్నారు. పరిపాలనా వ్యవస్థ ఏర్పాటు, అధికారుల సెన్సిటైజేషన్, ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు ఉంటాయి. రెండో దశ అక్టోబర్-డిసెంబర్ 2026లో రిఫార్మ్ ఉత్సవ్గా నిర్వహించనున్నారు. ఇందులో జన్ మంథన్ కార్యక్రమం అక్టోబర్ 1 నుంచి 31 వరకు, విమర్శ్ జన్ సమాధాన్ కార్యక్రమాలు అక్టోబర్ 10 నుంచి నవంబర్ 30 వరకు నిర్వహించి, త్వరితగతిన అమలు చేయగల సంస్కరణలు, మధ్యకాలిక సంస్కరణలపై దృష్టి సారించనున్నారు. సంకల్ప సిద్ధి కార్యక్రమం అక్టోబర్ 10 నుంచి డిసెంబర్ 20 వరకు జాతీయ, రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్నారు. మూడో దశగా డిసెంబర్ 28, 2026 నుంచి తదుపరి చర్యలు చేపట్టనున్నారు. ఇందులో నిర్మాణాత్మక సంస్కరణలపై నిరంతర పర్యవేక్షణ, తదుపరి చర్యలు మరియు సమర్పణ ఉంటాయి. రిఫార్మ్ ఉత్సవ్ అమలుకు ప్రతి రాష్ట్రంలో ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన స్టేట్ కోఆర్డినేటివ్ కమిటీ ఏర్పాటు చేయడంతో పాటు స్టేట్ నోడల్ ఆఫీసర్ ను, జిల్లా స్థాయిలో నోడల్ అధికారులను నియమించనున్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో పాటు నవీన్ మిట్టల్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ముగిసిన సర్ ప్రక్రియ

**హైదరాబాద్,ఆగస్టు 10:** తెలంగాణలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎన్యూమరేషన్ ..సర్ పక్రియ ముగిసింది. రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు తేల్చారు. తెలంగాణలో 73,95,954 మంది ఓటర్లను తొలగించినట్లు సమాచారం. ఇప్పటివరకు 2,64,30,494 ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పక్రియ పూర్తయ్యింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 78.14 శాతం డిజిటలైజేషన్ నమోదైంది.అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 94.30 శాతం డిజిటలైజేషన్ పూర్తయ్యింది. ఆ తర్వాతి స్థానాల్లో మెదక్ 90.54 శాతం, సూర్యాపేట 90.43 శాతంతో ఉన్నాయి. ఇక, హైదరాబాద్ 27,74,687 ఎన్యూమరేషన్ ఫారాలతో 58.58 శాతం డిజిటలైజేషన్ పూర్తై చివరి స్థానంలో నిలిచింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 63.82 శాతం, రంగారెడ్డి జిల్లాలో 64.91 శాతం, కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో 89.45 శాతం, జగిత్యాల జిల్లాలో 89.60 శాతం డిజిటలైజేషన్ పూర్తయ్యింది. రెండు సార్లు గడువు పొడిగించినప్పటికీ హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో డిజిటలైజేషన్ శాతం పెరగలేదు. కాగా, తెలంగాణలో సర్ పక్రియ పూర్తయినట్లు ఈనెల 12న సీఈవో ప్రకటన చేయనున్నట్లు తెలుస్తోంది. అలాగే, ఈ నెల 17న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల కానున్నట్లు సమాచారం. ఆ తర్వాత నెల రోజుల పాటు అభ్యంతరాల స్వీకరణ కొనసాగనుంది. అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా విడుదల కానుంది.

# సాగర్‌లో ముగిసిన వరుణయాగం

(మొదటి పేజీ తరువాయి)

108 మంది రుత్వికులు 11 హోమగుండాలతో ఈ మహా యాగాన్ని శాస్త్రోక్తంగా పూజలు జరిపి పూర్తి చేశారు. ఈ వరుణ యాగంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొని హోమగుండంలో పూర్ణాహుతి సామాగ్రిని సమర్పించారు. కృష్ణా, గోదావరి నదులు జలకళను సంతరించుకోవాలని, రాష్ట్రంలోని చెరువులు , రిజర్వాయర్లు నిండి పంటలు సమృద్ధిగా పండాలని సీఎం దంపతులు వరుణ దేవుడిని ప్రార్థించారు. ఈ క్రతువులో పలువురు ప్రజాప్రతినిధులు , అధికారులు పాల్గొనగా, శాస్త్రోక్తంగా నిర్వహించిన మహాపూర్ణాహుతితో ఈ వరుణ యాగం ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసి రాష్ట్రం పాడిపంటలతో విలసిల్లాలని కాంక్షిస్తూ.. ప్రభుత్వం వరుణయాగం నిర్వహిస్తోంది. సోమవారం తెల్లవారుజామున ఆదిపూజ నిర్వహించి యాగ క్రతువును ప్రారంభించారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి దంపతులు ఈ యాగంలో పాల్గొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, మాజీమంత్రి జానారెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు యాగ క్రతువులో పాల్గొన్నారు.

# మజ్లిస్‌కు కొమ్ముకాస్తున్న రంగనాథ్

- నాదర్‌గుల్ ఆక్రమణలపై చర్యలు తీసుకుని హైడ్రా
- మీడియాతో చిట్‌చాట్‌లో రాంచంద్రరావు విమర్శలు

**హైదరాబాద్,ఆగస్టు 10 :** హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. హైకోర్టు చెప్పినా రంగనాథ్ తీరు మారడం లేదని వ్యాఖ్యానించారు. సోమవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. రంగనాథ్‌కు మజ్లీస్ మీదున్న ప్రేమ.. ప్రజల మీద లేదని విమర్శించారు. కోర్ట్‌ను తప్పుదోవ పట్టిస్తూ కాలయాపన చేయడం సరికాదన్నారు. నాదర్‌గుల్‌లో చాలా ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా ఎందుకు పరిరక్షించడం లేదని ప్రశ్నించారు. అక్కడ ఎన్నో ఎకరాల భూమిలో అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని తెలిపారు.

వేల ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడామని చెబుతున్న హైడ్రా.. మరి ఆ భూములను ఎక్కడ దాచిపెట్టారని.. ఎందుకు ప్రజల ముందు ఉంచడం లేదని నిలదీశారు. పరిపాలనలో లోపంతోనే అధికారులపై ఆరోపణలు వస్తున్నాయని రామచందర్‌రావు విమర్శించారు. సల్కమ్ చెరువులో అక్రమ నిర్మాణాలపై హైడ్రా చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. కోర్టులను కూడా అధికారులు తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. న్యాయస్థానాల ఆదేశాలున్నా చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వ భూములను ఎవరు కబ్జా చేసినా చూస్తూ ఊరుకోం. క్యూర్‌పై ఆగస్ట్ 15 తర్వాత భాజపా ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహిస్తాం. ఆ తర్వాత ఉద్యమాలు ఉధృతం చేస్తాం. భాజపా రాష్ట్ర అధ్యక్షుడిని రెండేళ్ల తర్వాత తప్పకుండా మారుస్తారు. ఎస్ఐఆర్ పక్రియ ముగిసిన తర్వాత జీహెచ్ఎంసీ ఎన్నికలు ఉంటాయని అనుకుంటున్నాం. ఇథనాల్‌తో వాహనాల ఇంజిన్‌లు పాడైపోతాయని ఇండియా కూటమి తప్పుడు ప్రచారం చేస్తోందని రామచందర్‌రావు అన్నారు.

# విద్యార్థులు కు ఫీజు రాయితీ పై మేడ్చెల్ ఎమ్ ఎల్ ఏ తో ఉప్పల్ ఎమ్ ఎల్ ఏ భేటీ

● మేడ్చెల్ ఎమ్ ఎల్ ఏ సి ఎచ్ మల్లా రెడ్డి తో ఉప్పల్ ఎమ్ ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి



**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 10 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల లో ఉప్పల్ విద్యార్థులకు ఫీజు రాయితీపై మేడ్చల్ ఎమ్మెల్యేతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమావేశం ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన విద్యార్థులకు మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజు రాయితీ కల్పించే అంశంపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మేడ్చల్ ఎమ్మెల్యే చామకుర మల్లారెడ్డి తో సోమవారం నాడు సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులకు ఫీజు రాయితీ కల్పించి, వారు ఉన్నత విద్యను కొనసాగించేలా సహకరించాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. ఉప్పల్ నియోజకవర్గ విద్యార్థుల విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, విద్యార్థులకు అందుబాటులో ఉండేలా అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# ఉప్పుసాక గ్రామ పంచాయతీ ప్రజలందరికి బోనాల పండుగ శుభాకాంక్షలు...

● సర్పంచ్...వరస.మంగమ్మ



**బూర్గంపాడు మండలం,( ప్రజావాణి) న్యూస్, ఉప్పుసాక ఆగష్టు 10:**ఉప్పుసాక గ్రామపంచాయతీ ప్రజలందరికీ గ్రామ సర్పంచ్ వరస.మంగమ్మ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.బోనాల పండుగను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సర్పంచ్ వర్షం మంగమ్మ కోరారు. గ్రామంలో పండుగ సందర్భంగా ప్రశాంతమైన వాతావరణాన్ని కాపాడుతూ అందరూ ఐకమత్యంతో వేడుకలు నిర్వహించుకోవాలని ఆమె సూచించారు.

# కమలాపూర్ లో పూజల శివశంకర్ 97వ జయంతి నిర్వహణ



**ప్రజావాణి ఆగస్టు 10** కమలాపూర్ మండల కేంద్రంలో మాజీ కేంద్రమంత్రి మాజీ గవర్నర్ పూజల శివశంకర్ 97వ జయంతి కార్యక్రమాన్ని డాక్టర్ గుండవు చరణ్ పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా చరణ్ పటేల్ మాట్లాడుతూ పూజల శివశంకర్ మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి సలహాదారుడుగా పనిచేయడంతో పాటు కేంద్రంలో పలు మంత్రి పదవులు వివిధ రాష్ట్రాల్లో గవర్నర్ గా బాధ్యతలు నిర్వహించారని తెలిపారు పేదరికం నుంచి వచ్చిన శివశంకర్ న్యాయ శాస్త్రంలో పట్టా పొంది ప్రజ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగాడని పేర్కొన్నారు బీసీల హక్కుల కోసం శివశంకర్ అనేక పోరాటాలు నిర్వహించారని బీసీలకు రిజర్వేషన్లు కల్పన కోసం కృషి చేశారని తెలిపారు న్యాయవ్యవస్థలో బీసీలకు ప్రాధాన్యత కల్పించే విధానాల కోసం ఆయన పని చేశారని పేర్కొన్నారు బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం దక్కినప్పుడే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని శివ శంకర్ తన జీవిత పుస్తకంలో పేర్కొన్నారని చరణ్ పటేల్ తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు

● అక్రమంగా బంధించి పాలన సాగించలేరు

● అక్రమంగా అరెస్టు చేసిన ప్రజాసంఘాల నాయకులను వెంటనే విడుదల చేయాలి...

● జె. సక్రు ఎస్ కే ఎం రాష్ట్ర నాయకులు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి,ఆగస్టు 10 (ప్రజావాణి)** భారత వ్యవసాయ రంగాన్ని విదేశీ కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడాన్ని రద్దు చేయాలని,పంటలకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎస్ కే ఎం,అఖిల భారత రైతు కూలీ సంఘాల ఆధ్వర్యంలో శాంతియుతంగా చేపట్టిన జైలు భరో కార్యక్రమం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థి,యువజన, కార్మిక,రైతు సంఘాల నేతలను వెంటనే విడుదల చేయాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు జె.సక్రు డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలిపే హక్కును కాలరాస్తూ పోలీసులు ముందస్తు, అక్రమ అరెస్టులకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.అరెస్ట్ అయిన నాయకులను,కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.శాంతియుతంగా నిరసన తెలుపుతున్న నాయకులను,కార్యకర్తలను అరెస్టు చేయడాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరారు.

# ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో హన్మాజీపేట్‌లో ఓపెన్ జిమ్ ప్రారంభం

● గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యానికి ఓపెన్ జిమ్‌లు ఎంతో ఉపయోగకరం: డా. చెన్నమనేని వికాస్



**ప్రజావాణి వేములవాడ టౌన్ 10 ఆగస్ట్ 2026ం:**ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఓపెన్ జిమ్‌ను సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డాక్టర్ చెన్నమనేని వికాస్ హాజరై ఓపెన్ జిమ్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా డా. చెన్నమనేని వికాస్ మాట్లాడుతూ ప్రజలు ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో యువత, విద్యార్థులు, ప్రజలకు వ్యాయామ సదుపాయాలు అందుబాటులోకి రావడం ఎంతో ప్రయోజనకరమని అన్నారు.ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ ఓపెన్ జిమ్‌ను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జంకే మధు, పాలకవర్గం, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు, యువత, తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ విధానాలు ఆపాలి...

● కందునూరి శ్రీనివాస్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు...





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో,ఆగస్టు 10 (ప్రజావాణి)** కేంద్ర బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక ఆగమేఘాల మీద ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ చేయడానికి పూనుకుందని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ విధానాలు ఆపాలని సిపిఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వ కార్మిక,కర్షక, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో సోమవారం గార్ల పట్టణ కేంద్రంలో కార్మిక,రైతు, సీఐటీయూ,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన జైల్ భరో కార్యక్రమంతో గార్ల పట్టణ కేంద్రం దద్దరిల్లింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యాన్ని, ప్రైవేటీకరణ విధానాలను ఆపాలని డిమాండ్ చేశారు.రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి వ్యవసాయ వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని కోరారు.స్వాతంత్రం పూర్వం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను యజమానులకు అనుకూలంగా మార్చి కార్మికులను బానిసత్వంలోకి నెట్టే నాలుగు కార్మిక కోడ్లను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు.కార్మికులందరికీ సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనంగా రూ.26 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి,వి.పి వెంకటేశ్వర్లు,ఈశ్వర్ లింగం, వీరస్వామి,గోవింద్, నాగమణి,రామకృష్ణ, ఉపేందర్ రెడ్డి,రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి మండలంలో గుప్పుమంటున్న గుడుంబా...?

● ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యం - ప్రజల ప్రాణాలతో చెలగాటం

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** నేలకొండపల్లి: ప్రభుత్వం గుడుంబాపై నిషేధం విధించి కఠిన చర్యలు తీసుకుంటున్నామని ప్రకటనలు చేస్తున్నా, నేలకొండపల్లి మండలంలో మాత్రం నాటుసారా వ్యాపారం రెచ్చిపోతోంది. ఎక్సైజ్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా మండలంలోని పలు గ్రామాల్లో గుట్టుచప్పుడు కాకుండా గుడుంబా తయారీ, విక్రయాలు మూడుపూలు ఆరుకాయలుగా సాగుతున్నాయి.

ఇంటింటికి సరఫరా.. చేయబడుతుంది... ఇక్కడ...!

శంకర్ గిరి తండా నుండి, రాజేశ్వరపురం, చెన్నారం తో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో గుడుంబా వ్యాపారం విస్తరించింది. టూ-వీలర్లపై సీసాలతో నింపి ఇంటింటికి సరఫరాలి చేస్తున్నారు. కస్టమర్ ఫోన్ చేస్తే 10 నిమిషాల్లో ఇంటి దగ్గరికి డెలివరీ ఇస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. రాత్రి వేళల్లో ఈ వ్యాపారం మరింత జోరుగా సాగుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి.



ప్రాణాంతక కెమికల్స్ తో సారా తయారీ...? ప్రజల ప్రాణాలకు పొంచి ఉన్న ముప్పు....?

పక్కా పద్ధతులు లేకుండా వివిధ రకాల కెమికల్స్, మందులు కలిపి నాటుసారాలిను తయారు చేస్తున్నారు. చౌకగా దొరుకుతుందనే కారణంతో కూలీలు, రోజువారీ కార్మికులు దీనికి బానిసలవుతున్నారు. నాటుసారా తాగి ఇప్పటికే అనేకమంది తీవ్ర అనారోగ్యాలకు గురై ఆస్పత్రుల పాలయ్యారు. కొన్ని కుటుంబాల్లో భర్తలు తాగి కొట్టడం, డబ్బులు దుర్వినియోగం చేయడంతో ఇళ్లు లూటీ అయిన ఘటనలు కూడా ఉన్నాయి. గ్రామాల్లో కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు పెరిగిపోతున్నాయి.

ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యం.. జోరుగా గుడుంబా వ్యాపారం...?

ప్రభుత్వం ఒకపక్క గుడుంబాపై ఉక్కుపాదం మోపుతామని చెబుతుండగా, మరోపక్క ఎక్సైజ్ డిపార్ట్మెంట్ మాత్రం నిద్రపోతున్నట్లు కనిపిస్తోంది. ఫిర్యాదులు చేసినా పట్టించుకునే నాథుడు లేడని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, సిబ్బందికి ముడుపులు అందుతున్నాయనే ప్రచారం కూడా జరుగుతోంది.ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి పూర్తిస్థాయిలో విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు. గుడుంబా తయారు చేసేవారిపై, సరఫరా చేసేవారిపై నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.ఎక్సైజ్ అధికారులు ఇప్పటికైనా సమగ్ర చర్యలు తీసుకుంటారో ఏదో భవిష్యత్తులో తేలనున్నది.

# ఘనంగా ఆదర్శ్ రెడ్డి జన్మదిన వేడుకలు

● కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు





**రామచంద్రపురం,ఆగస్టు 10(ప్రజావాణి) :**పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, యువ నాయకుడు వెన్నవరం ఆదర్శ్ రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రాపురం మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, మహిళా సంఘాల నాయకులు, కాలనీ అధ్యక్షులు, పరమేష్ యాదవ్, డైరెక్టర్లు, యువ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ఆదర్శ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భారతి నగర్ డివిజన్‌ను ఆదర్శ్ రెడ్డి దంపతులు అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడంతో పాటు, పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.

జీహెచ్ఎంసీ కార్మికులకు గొడుగుల పంపిణీ

ఆదర్శ్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఉద్యమకారుడు సంపత్ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ కార్మికులకు గొడుగులను పంపిణీ చేశారు. సింధు ఆదర్శ్ రెడ్డి కార్మికులకు గొడుగులను అందజేశారు. ప్రజారోగ్యం, పారిశుద్ధ్య పరిరక్షణలో కీలకంగా పనిచేస్తున్న కార్మికుల సేవలను ఈ సందర్భంగా అభినందించారు. వారి సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అనుబంధ విభాగాల అధ్యక్షులు, మహిళా సంఘాల నాయకులు, కాలనీ అధ్యక్షులు, డైరెక్టర్లు, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో రెండు ఇళ్లు దగ్ధం

● భారీగా ఆస్తి నష్టం

● పంచనామా నిర్వహించిన జైపూర్ మండల అధికారులు





**శివ్వారం,ఆగస్టు 10,ప్రజావాణి:**మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని శివ్వారం గ్రామ పంచాయతీ పరిధిలో కరెంట్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఈ నెల 9న (ఆగస్టు 9, 2026) సంభవించిన ఈ విద్యుత్ ప్రమాదంలో గ్రామానికి చెందిన రేగళ్ల గణేష్, రేగళ్ల శైలజలకు చెందిన రెండు ఇళ్లు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. ప్రమాద సమయంలో ఇళ్లలో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పినప్పటికీ, తీవ్ర ఆస్తి నష్టం వాటిల్లింది.

మరుసటి రోజు (ఆగస్టు 10న) అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రమాద స్థలాన్ని సందర్శించి, ఇళ్ల పరిస్థితిని పరిశీలించి పంచనామా నిర్వహించారు.

బాధిత కుటుంబాలకు జరిగిన నష్టం వివరాలు:

రేగళ్ల గణేష్ కుటుంబం:

(ఫ్రిజ్, కూలర్, ఇనుప బీరువా, దుస్తులు, 6 తులాల బంగారం, రూ. 1 లక్ష నగదు, మంచం, గ్యాస్ పొయ్యి, టేబుల్, అసలు సర్టిఫికెట్లు (Originals) ,ఫ్యాన్ పూర్తిగా కాలిపోయాయి.

రేగళ్ల శైలజ కుటుంబం:

టీవీ, గ్యాస్ సిలిండర్, కూలర్, దుస్తులు, పిండి మిషన్, గ్యాస్ స్టవ్, రూ. 50 వేల నగదు, పాత్రలు, వంట సామాగ్రి, 50 కేజీల బియ్యం, తలుపులు, ఇంటి పైకప్పు (దూలాలు, వాసాలు, రాడటీలు) దగ్ధమయ్యాయి.

ఈ పంచనామా కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీపతి బాపురావు, ఆర్ఐ తిరుపతి, సర్పంచ్ అంజన్ గౌడ్, జీపీఓ భారతి, పంచాయతీ కార్యదర్శి సృజన, కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ విశ్వంభర్ రెడ్డితో పాటు బాధితులు పాల్గొన్నారు. తీవ్రంగా నష్టపోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# తోర్నాలలో రాష్ట్రకూట శైలి వీరగల్లు





**ప్రజావాణి,ఆగస్టు 10:**సిద్దిపేట జిల్లా ధూళిమిట్ట మండలం తోర్నాల గ్రామంలో రాష్ట్రకూటుల కాలం (10--11వ శతాబ్దం) నాటి వీరగల్లు శిల్పాన్ని గుర్తించినట్లు ఔత్సాహిక చరిత్రకారుడు కొలిపాక శ్రీనివాస్ తెలిపారు. గ్రామంలోని దుర్గమ్మ ఆలయానికి వెళ్లే మార్గంలో చెట్ల మధ్య ఈ పురాతన శిల్పం ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.రెండు అంతస్తులుగా చెక్కిన ఈ శిల్పం ఆత్మార్పణ వీరగల్లుగా కనిపిస్తోందని శ్రీనివాస్ వివరించారు. మొదటి అంతస్తులో వీరుడు తలపై కొప్పు, దానికి పొడవాటి రుమాలు కట్టి, తొడల వరకు పొట్టి లాగు, నడుమున నడికట్టు ధరించినట్లు తెలిపారు. ముంజేతులకు, దండలకు కడియాలు, చెవులకు పెద్ద కుండలాలు ధరించిన వీరుడు కుడిచేతిలో కత్తిని ఎత్తి భుజానికి ఆనించి, ఎడమచేతిలో ఫలం లేదా శివలింగాన్ని పట్టుకున్నట్లు శిల్పంలో కనిపిస్తోందన్నారు.కుడిచేతిలోని కత్తితో తలను నరుక్కొని ఆత్మార్పణం చేసుకున్న వీరుని రూపం శిల్పంలో స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. వీరుడి పైభాగంలోని రెండో అంతస్తులో ఇద్దరు అమరగణాల మధ్య ఆత్మార్పణం చేసుకున్న వీరుడి రూపాన్ని చెక్కినట్లు వివరించారు.శిల్ప నిర్మాణం, శైలిని పరిశీలిస్తే ఇది రాష్ట్రకూటుల కాలానికి చెందిన ఆత్మార్పణ వీరగల్లు అని భావించవచ్చని శ్రీనివాస్ తెలిపారు. ఇలాంటి వీరగల్లు శిల్పాలు ఆనాటి వైభవ వీరభక్తికి, ఆధ్యాత్మిక విశ్వాసాలకు నిదర్శనాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. గ్రామంలో ఉన్న ఈ చారిత్రక శిల్పాన్ని అధికారులు సంరక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

# హక్కుల సాధన కోసం హమాలీల జైల్ భరో బైక్ ర్యాలీ

- నిరసన కార్యక్రమానికి నంగునూరు నుంచి సిద్ధిపేటకు భారీగా తరలిన కార్మికులు

**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 10,:**కార్మికుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలనే డిమాండ్‌తో సీఐటీయూ నంగునూరు హమాలి యూనియన్ ఆధ్వర్యంలో హమాలి కార్మికులు కదం తొక్కారు. సీఐటీయూ చేపట్టిన 'జైలు భరో' కార్యక్రమంలో భాగంగా నంగునూరు మండల కేంద్రం నుంచి సిద్ధిపేటలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమానికి జైల్ భరో బైక్ ర్యాలీ నిర్వహించి సిద్ధిపేటకు బయలు దేరారు. ఈ సందర్భంగా హమాలి కార్మికులు పెద్ద సంఖ్యలో ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా తరలి వెళ్లారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, తమ న్యాయమైన డిమాండ్లను పరిగణనలోకి తీసుకోవాలని వారు నినాదాలు చేశారు. రోజువారీ కష్టంతో కుటుంబాలను పోషించుకుంటున్న హమాలీలకు ప్రభుత్వం అండగా నిలవాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు.

హమాలీల సమస్యలను పరిష్కరించాలి



ఈ సందర్భంగా హమాలి యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. మార్కెట్లు, గోదాములు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు తదితర ప్రాంతాల్లో కష్టపడి పనిచేస్తున్న హమాలి కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. శారీరక శ్రమతో జీవనం సాగిస్తున్న హమాలీలకు మెరుగైన సంక్షేమం, పని భద్రత, తగిన పారితోషికం, సామాజిక భద్రత వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కార్మికుల సమస్యలు కేవలం వ్యక్తిగత సమస్యలు కాదని, వారి కుటుంబాల జీవనోపాధితో ముడిపడి ఉన్న అంశాలని నాయకులు పేర్కొన్నారు. హమాలీల శ్రమకు తగిన గుర్తింపు, గౌరవం లభించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఐక్యంగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

ఐక్యతతో పోరాటం

సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో హమాలి కార్మికులు ఉత్సాహంగా పాల్గొనడం ద్వారా తమ ఐక్యతను చాటుకున్నారు. నంగునూరు నుంచి సిద్ధిపేటకు బైక్‌లపై ర్యాలీగా బయలుదేరిన కార్మికులు అక్కడ నిర్వహించే నిరసన కార్యక్రమంలో పాల్గొని తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నారు. కార్మికుల హక్కుల కోసం నిర్వహించే ఉద్యమాల్లో హమాలి కార్మికులు ఐక్యంగా పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. తమ సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఈ జైల్ భరో బైక్ ర్యాలీలో హమాలి యూనియన్ అధ్యక్షుడు అనరాజు ఎల్లయ్య, దేవులపల్లి బాలరాజు, అనరాజు తిరుపతి, దేవులపల్లి రాంబాబు, దేవులపల్లి యాదగిరి, దేవులపల్లి దేవేందర్, దేవులపల్లి కనకరాజు, గొడుగు హనుమంతు, గాడిచర్ల సంపత్ తదితర హమాలి కార్మికులు పాల్గొన్నారు.

# మిడ్ మ్యానేర్ బ్యాక్ వాటర్ కి వచ్చే పర్యాటకుల భద్రతకు చర్యలు.

- పర్యాటకులు పోలీస్ వారి సూచనలు, హెచ్చరికలు తప్పనిసరిగా పాటించాలి.
- మిడ్ మ్యానేర్ బ్యాక్ వాటర్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ.



**ప్రజావాణి వేములవాడ టౌన్ 10 ఆగస్ట్ 2026** రాజన్న సిరిసిల్లజిల్లా తంగళ్లపల్లి మండలం గోపాలరావుపల్లి గ్రామ శివారులోని మిడ్ మ్యానేర్ బ్యాక్ వాటర్ ప్రాంతాన్ని ఈరోజు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పోలీసు అధికారులతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా బ్యాక్ వాటర్ ప్రాంతంలో పర్యాటకుల భద్రత కోసం చేపడుతున్న చర్యలను పరిశీలించారు. పర్యాటకుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని, నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. బ్యాక్ వాటర్ పరిసరాల్లోని ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, పర్యాటకులు ఆయా ప్రాంతాలకు వెళ్లకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా చిన్నారులు, కుటుంబాలతో వచ్చే పర్యాటకుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశించారు. పర్యాటకులు పోలీసుల సూచనలు, హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని, నీటి ప్రాంతాలకు దూరంగా ఉండాలని, ప్రమాదకర ప్రాంతాల్లోకి వెళ్లకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, సరదా విషాధంగా మారకుండా చూసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఎస్పీ గారి వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సిబ్బంది ఉన్నారు.

# కొత్త పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ

- జైపూర్ ఎంపీడీవో శ్రీపతి బాపురావు ప్రకటన

**జైపూర్, ఆగస్టు 10, ప్రజావాణి:**మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని అర్హులైన పేదలందరికీ కొత్త పింఛన్లు అందించేందుకుగానూ ఈరోజు, రేపు (ఆగస్టు 10, 11) దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కొత్తగా పింఛను పొందగోరే దరఖాస్తుదారులకు ఉన్న సందేహాలను నివృత్తి చేసి, పంచాయతీ కార్యదర్శుల ద్వారా వివరాలను క్రోడీకరించి మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి సమర్పించాలని సర్పంచులు, కార్యదర్శులను ఆదేశించారు.

పింఛను పొందేందుకు ఆదాయ ధ్రువీకరణ పత్రం (Income Certificate) లేనివారు, ఆన్‌లైన్ ద్వారా పొందిన కొత్త రేషన్ కార్డు (FSC Card) జిరాక్స్ ప్రతినైనా సమర్పించవచ్చని స్పష్టం చేశారు.



దరఖాస్తుతో జతచేయాల్సిన పత్రాలు:

పూర్తిగా నింపిన పింఛను దరఖాస్తు ఫారం

ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్

బ్యాంక్ ఖాతా పాస్‌బుక్ జిరాక్స్

ఇటీవల తీసిన పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో

వయస్సు ధ్రువీకరణ కోసం: ఓటర్ ఐడీ, 10వ తరగతి మార్కుల మెమో లేదా జనన ధ్రువీకరణ పత్రం (బర్త్ సర్టిఫికేట్)

వివిధ కేటగిరీల వారీగా సమర్పించాల్సిన అదనపు ఆధారాలు:

వితంతు పింఛను: భర్త మరణ ధ్రువీకరణ పత్రం (Death Certificate) , భర్త ఆధార్ కార్డు జిరాక్స్.

ఒంటరి మహిళ పింఛను: కోర్టు విడాకుల పత్రం లేదా ఎంఆర్ఓ (తహసీల్దార్) జారీ చేసిన ధ్రువీకరణ పత్రం.

చేనేత కార్మికులు: టెక్స్‌టైల్ శాఖ జారీ చేసిన అర్హత ధ్రువీకరణ పత్రం. కల్లు గీత కార్మికులు: ఎక్సైజ్ శాఖ జారీ చేసిన అర్హత ధ్రువీకరణ పత్రం. గ్రామాల్లో అర్హులైన వారందరికీ ఈ సమాచారాన్ని చేరవేసి, దరఖాస్తులతో పాటు అన్ని ఆధారాలు సరిగ్గా ఉన్నాయో లేదో పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలని కార్యదర్శులకు సూచించారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



**బెజ్జంకి, ఆగష్టు 10(ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ముక్కిసా లచ్చవ్వ ఇటీవల మృతి చెందగా సోమవారం మానకొండూరు మాజీ శాసనసభ్యులు డా. రసమయి బాలకిషన్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మృతురాలి యొక్క చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ బెజ్జంకి మండల అధ్యక్షులు పాకాల మైపాల్ రెడ్డి, లింగాల లక్ష్మణ్, శ్రీనివాస్ గుప్తా, తిరుపతి రెడ్డి, రాజిరెడ్డి, ఎలా శేఖర్ బాబు, అంజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బాల్ రెడ్డి, జగన్ రెడ్డి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# గౌడ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా కొమిరె వెంకటసాయి






**రాజన్న సిరిసిల్ల, ప్రజావాణి:**తెలంగాణ గౌడ యువజన సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులుగా వేములవాడ అర్బన్ మండలం కొడుముంజ గ్రామానికి చెందిన కొమిరె వెంకటసాయి గౌడ్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు నరేష్ గౌడ్, జిల్లా అధ్యక్షులు సందీప్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా కొమిరె వెంకటసాయి గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షులు గా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు నరేష్ గౌడ్, జిల్లా అధ్యక్షులు సందీప్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గౌడ యువజన సంఘం అభివృద్ధికి, గౌడ యువత సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# జిల్లా ఎస్టీ మోర్చాలో మూడవత్ శివులు నాయక్‌కు కీలక బాధ్యతలు

- పార్టీ బలోపేతాని కి అంకితభావంతో పనిచేస్తా: మూడవత్ శివులు నాయక్

**మెదక్:** భారతీయ జనతా పార్టీ అనుబంధ ఎస్టీ మోర్చాలో మూడవత్ శివులు నాయక్‌కు కీలక బాధ్యతలు అప్పగించారు. జిల్లా కేంద్రంలోని ఎస్టీ మోర్చా జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఎస్టీ మోర్చా ప్రతినిధులు, కార్యకర్తల సమక్షంలో ఈ బాధ్యతలను అప్పగించినట్లు తెలిపారు. కొత్త బాధ్యతలు చేపట్టిన మూడవత్ శివులు నాయక్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఎస్టీ మోర్చా ఆధ్వర్యంలో కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. మూడవత్ శివులు నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో ఎస్టీ మోర్చాను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు, విద్య, ఉపాధి, తాగునీరు, రహదారులు, గృహాలు, సాగునీరు, మౌలిక వసతులు తదితర అంశాలపై ప్రజలతో చర్చిస్తామని మూడవత్ శివులు



నాయక్ తెలిపారు. ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై గిరిజన ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందేలా అవసరమైన సమాచారాన్ని ప్రజలకు చేరవేస్తామని తెలిపారు. గ్రామస్థాయిలో పార్టీ కార్యకర్తలను మరింత చురుగ్గా తయారు చేయడం, యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం, గిరిజన యువతలో రాజకీయ, సామాజిక అవగాహన పెంపొందించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. ప్రతి గ్రామంలో పార్టీ కార్యకలాపాలను విస్తరించి ప్రజలతో నిరంతరం మమేకమై పనిచేస్తామని తెలిపారు. ఎస్టీ మోర్చా నాయకులు మాట్లాడుతూ మూడవత్ శివులు నాయక్‌కు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారనే నమ్మకం తమకు ఉందన్నారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు గిరిజన సమాజం అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం పెంచుకుంటూ ముందుకు సాగాలని సూచించారు.



పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో పనిచేయాలని, ప్రజా సమస్యలపై నిరంతరం స్పందించాలని నాయకులు పేర్కొన్నారు. ఎస్టీ మోర్చా ద్వారా గిరిజన ప్రాంతాల్లో పార్టీకి మరింత బలమైన పునాది ఏర్పడేలా కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా మూడవత్ శివులు నాయక్‌ను ఎస్టీ మోర్చా నాయకులు, పార్టీ పదాధికారులు, మండల నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు, యువ నాయకులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త బాధ్యతల్లో విజయవంతంగా పనిచేసి పార్టీకి, గిరిజన ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమం అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు మూడవత్ శివులు నాయక్‌కు అభినందనలు తెలియజేశారు.

# దేశభక్తిని చాటుతూ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేత

- ప్రధాని మోదీ పిలుపుతో 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకుడు కోస్ని వినయ్ యాదవ్

**తంగళ్లపల్లి ప్రజావాణి ఆగస్టు 10** ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా తంగళ్లపల్లి బీజేపీ ప్రధాన కార్యదర్శి కోస్ని వినయ్ యాదవ్ తన నివాసంపై జాతీయ జెండాను ఎగురవేశారు. కుటుంబ సభ్యులు, పిల్లలతో కలిసి జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశ సమైక్యత, సార్వభౌమత్వం, దేశభక్తి భావనను చాటాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం 'భారత్ మాతాకీ జై' అంటూ నినాదాలు చేశారు.



# ప్రతి ఇంటిపై జాతీయ పతాకం రెపరెపలాడాలి

- దేశభక్తి ప్రతి గుండెలో వెలగాలి
- నంగునూరులో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం

**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 10:** దేశభక్తి భావనను ప్రతి కుటుంబానికి చేరువ చేయడంతో పాటు జాతీయ ఐక్యతను చాటేలా ప్రతి ఇంటిపై జాతీయ పతాకం రెపరెపలాడాలని బీజేపీ నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు చౌడుచర్ల వెంకట్రామిరెడ్డి, సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు వల్లపురెడ్డి రజినీకర్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతిరెడ్డి, గంధం పరమేశ్వరరెడ్డి, యాదగిరి, గోటూరి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చిన "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా సోమవారం నంగునూరు గ్రామంలో తమ ఇళ్లపై జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జాతీయ పతాకం దేశ గౌరవానికి, ఐక్యతకు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు ప్రతీక అని అన్నారు.



త్రివర్ణ పతాకాన్ని చూసిన ప్రతిసారీ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులు, సైనికులు, మహనీయుల సేవలను స్మరించుకోవాలని సూచించారు. "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం కేవలం ప్రతి ఇంటిపై జెండా ఎగుర వేయడం మాత్రమే కాదని చెప్పారు. దేశభక్తి భావనను ప్రతి కుటుంబంలో పెంపొందించడం, జాతీయ సమైక్యతను బలోపేతం చేయడం, యువతలో దేశం పట్ల బాధ్యతను పెంచడం, రాజ్యాంగ విలువల పట్ల గౌరవాన్ని పెంపొందించడం దీని ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. జాతీయ పతాకం ముందు ప్రతి ఒక్కరూ సమానమని చెప్పారు. కులం,మతం,ప్రాంతం, భాషలకు అతీతంగా "ముందుగా మనమంతా భారతీయులం" అనే భావన ప్రతి ఒక్కరిలో బలపడాలని అన్నారు. దేశం అందించిన స్వేచ్ఛను గౌరవిస్తూ ప్రతి పౌరుడు తన బాధ్యతలను నిర్వర్తించి దేశ ప్రగతిలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. చిన్నారులకు దేశభక్తి, జాతీయ గౌరవం, రాజ్యాంగ విలువలు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల గురించి తెలియజేయడం తల్లిదండ్రులు, పెద్దల బాధ్యత అని అన్నారు. "తిరంగా మన గర్వం.. భారతదేశం మన గౌరవం.. దేశభక్తి మన బాధ్యత" అంటూ వారు దేశభక్తి సందేశాన్ని చాటారు.

# నీరుకుల్ల లో భూసాని శ్రీనుపై కోతుల దాడి

- కోతులు, కుక్కల బెడద నివారించాలని మూడు గ్రామాల ప్రజల విజ్ఞప్తి



**ఆత్మకూరు ప్రజావాణి ఆగస్టు 10**నీరుకుల్ల: గ్రామంలో కోతుల బెడద రోజురోజుకు తీవ్రరూపం దాలుస్తోంది. తాజాగా భూసాని శ్రీను ముదిరాజ్‌పై కోతులు దాడి చేయడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. కోతుల దాడులతో పాటు వీధికుక్కల బెడద కూడా గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మూడు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, పాలకవర్గాలు తక్షణమే స్పందించి కోతులను పట్టే సిబ్బంది, కుక్కలను పట్టే సిబ్బందితో చర్యలు చేపట్టాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు. మూడు గ్రామాల ప్రజాప్రతినిధులు, పాలకవర్గ సభ్యులు సమావేశమై దీనిపై సమగ్ర నిర్ణయం తీసుకుని కోతులు, కుక్కల బెడద నుంచి గ్రామ ప్రజలకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఉప్పల్ ను మండలం గా ప్రకటించాలని కౌశిక్ రెడ్డి



**ప్రజావాణి ఆగస్టు 10** కమలాపూర్ మండలంలోని ఉప్పల్ గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని మంత్రి పొంగిలివేటి శ్రీనివాస్ గారిని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కోరారు సోమవారం జరిగిన ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతూ మండల ఏర్పాటుకు ఉప్పల్ కు అన్ని అర్హతలు ఉన్నాయని తెలిపారు మండల సాధన కోసం గ్రామ ప్రజలు ఏళ్లుగా ఉద్యమిస్తున్నారని గుర్తు చేశారు వీణవంక మండలంలోని చెల్లూరు ను కూడా మండలంగా ప్రకటించాలని మంత్రిని కోరారు

# బ్యాంక్ కాలనీలోని స్టార్మ్ వాటర్ డ్రైన్ పనులను పర్యవేక్షించిన

- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 10 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** యుద్ధ ప్రాతిపతకన బ్యాంక్ కాలనీ బాక్స్ డ్రైన్ పనులును బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ బ్యాంక్ కాలనీలో వర్షపు నీటికి శాశ్వత పరిష్కారం రాష్ట్ర నాయకులు బన్నాల బీరప్ప గడ్డ డివిజన్లోని బ్యాంక్ కాలనీలో సుమారు 54 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ పనులను జిహెచ్ఎంసి అధికారులు కాంట్రాక్టర్ తో కలిసి పర్యవేక్షించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ అనంతరం ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ పిస్తా హౌస్ బ్యాంక్ కాలనీ మీదుగా వర్షపు నీరు పోవడానికి గతంలో బ్యాంక్ కాలనీ విజ్ఞాన్ స్కూల్ నుండి ఆటో స్టాండ్ వరకు 1000 ఎఎ దయ పైప్ లైన్ వేయడం జరిగిందని అదేవిధంగా బ్యాంక్ కాలనీ ఫణి మెడికల్ షాప్ నుండి సాయిరాం నగర్ కాలనీ ట్రాన్స్ఫార్మర్ వరకు బాక్స్ డ్రైన్ పనులు పూర్తయ్యాయని, ఇప్పుడు బ్యాంక్ కాలనీ ఆటో స్టాండ్ నుండి ఫణి మెడికల్ షాప్ వరకు నాలుగు ఫీట్ల వెడల్పుతో బాక్స్ డ్రైన్ పనులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో శంకుస్థాపన చేసుకోవడం జరిగిన విషయాన్ని గుర్తు చేస్తూ ఈరోజు కాంట్రాక్టర్ తో ఆ పనులను పర్యవేక్షిస్తూ బ్యాంకు కాలనీ మెయిన్ రోడ్డు కావడం వల్ల యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తయ్యే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రజలకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలకు సైన్ బోర్డు ఏర్పాటు చేయాలని , నిర్మాణ సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని లేనిచో కఠిన చర్యలు తప్పవని,కాంట్రాక్టర్ తో అన్నారు

# దేశభక్తి నినాదాలతో మార్మోగిన పెద్దపల్లి.. ఘనంగా 'హర్ ఘర్ తిరంగా'

- జెండా చౌరస్తాలో జాతీయ జెండా ఆవిష్కరణ





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి:ఆగస్టు 10:**భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తాలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్మీ అధికారి మేకల విజయ్‌కుమార్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం బీజేపీ నాయకులు, కార్యకర్తలు చేతుల్లో జాతీయ జెండాలను పట్టుకుని 'భారత్ మాతాకీ జై', 'వందేమాతరం' అంటూ నినాదాలు చేయడంతో పెద్దపల్లి పట్టణం దేశభక్తి నినాదాలతో మార్మోగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసేలా ప్రజలను ప్రోత్సహించడమే 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. దేశభక్తి, జాతీయ సమైక్యతా భావాలను మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం ద్వారా జాతీయ జెండాపై గౌరవం, దేశభక్తి భావనను ప్రతి కుటుంబంలో పెంపొందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి శివంగర్ సతీష్, తిరంగా యాత్ర కో-కన్వీనర్ కావేటి రాజగోపాల్, బెజ్జంకి దిలీప్, గుడ్ల సతీష్, మహంత కృష్ణ, బొడ్డుపల్లి కుమార్, అఖిల్, మధుకర్, హరీష్, పోగుల రాజు, మంతెన కృష్ణ, మహేష్, శ్రావణ్, రమేష్, శివసాయి, సురేష్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొల్చారం మండల గర్భిణీ స్త్రీలకు "మాతృదేవోభవ" కానుక



**కొల్చారం.ఆగస్టు 10 ప్రజావాణి :**కొల్చారం మండలంలో 300 మంది గర్భిణీ స్త్రీలకు ఉచితంగా ప్రోటీన్ కిట్ల పంపిణీ కొల్చారం మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి "మాతృదేవోభవ" కార్యక్రమం ద్వారా 300 ప్రోటీన్ కిట్లను ఉచితంగా పంపిణీ చేశారు.కొల్చారం మండల కేంద్రంలోని బాబా గార్డెన్స్, రంగపేటలోని శ్రీ రంగనాయక ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో గర్భిణీ స్త్రీలకు ప్రోటీన్ కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలకు అవసరమైన పోషకాహారం అందించడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యానికి తోడ్పడాలనే ఉద్దేశంతో మాతృదేవోభవ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రతి తల్లి ఆరోగ్యంగా ఉండటం, ప్రతి బిడ్డ ఆరోగ్యంగా జన్మించడం సమాజ బాధ్యత అని పేర్కొన్నారు.అనంతరం గర్భిణీ స్త్రీలతో కలిసి ఆవుల రాజిరెడ్డి భోజనం చేశారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలతో ఆప్యాయంగా మాట్లాడి వారిఆరోగ్య పరిస్థితులు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన ప్రణయ్ కృషి అటహాసంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు





**ప్రజావాణి ఆగస్టు 10** కమలాపూర్ మండలం ఇందిరమ్మ ఇండ్ల డబుల్ బెడ్రూంలో పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంతోషంతో లబ్ధిదారులు మంత్రులుగా ఎమ్మెల్సీలుగా వీపుగా ఉన్న చేయని పనిని చేసి చూపించిన ప్రణయ్ మంత్రులతో నిత్యం మాట్లాడుతూ వాటి అభివృద్ధికి నిధులు కేటాయించేలా మంత్రులను ఒప్పించిన ప్రణయ్ త్వరలో మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు నియోజకవర్గానికి మరికొన్ని ఇండ్లు అభివృద్ధి నిధుల కేటాయించాలని మంత్రులను కోరిన హుజరాబాద్ ఇన్చార్జి వోడితెల ప్రణయ్ గడిచిన ఐదేళ్లలో హుజురాబాద్ ప్రాంతానికి మంత్రిగా శాసన మండలి సభ్యునిగా ప్రభుత్వ వీపుగా ఉన్న కూడా పేదలకు ఇండ్లు పంపిణీ విషయంలో చేయలేని పనిని రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ఇండ్ల పట్టాలు ఇప్పించి చేసి చూపించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితెల ప్రణయ్ బాబు కమలాపూర్ మండలంలో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సొంతింటి కల కోసం సోమవారం రోజున రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను అందజేశారు ఈ సందర్భంగా కమలాపూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పార్టీ జెండా గద్దెను పార్టీ పథకాన్ని వారు ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల చేత ఎన్నుకోబడిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి ఏడాదిలోనే రాష్ట్రంలో గుడిసెలు లేని ఇల్లు ఉండాలని లక్ష్యంతో నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు చేశామని వాటి నిర్మాణం దాదాపు పూర్తి కావచ్చింది మరల మరో విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు ఆనాడు ఐదేళ్ల అధికారంలో ఉండి అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని మార్చి ఎన్నికల సమయంలో డబుల్ హామీ ఇచ్చింది అది కలగానే బిఆర్ఎస్ పార్టీ మార్చాలని కనీసం కట్టిన ఇళ్లను కూడా పంచే స్థితిలో లేరని దీన్ని బట్టి ఎన్నికల కోసం వాటిని మభ్య పెట్టారే తప్ప పేదల సంక్షేమంపై నిజమైన చిత్తశుద్ధి లేదని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి గడపకి సంక్షేమం ప్రతి ఇంటికి అభివృద్ధితో ముందుకు వెళ్తామని అన్ని వర్గాల వారికి కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే ఆదుకుంటుందని అన్నారు కులం మతం చూడకుండా అర్హులైన ప్రతి పేదింటి ఆడబిడ్డకు సంక్షేమ పథకాలు ఇస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగినేని రాజేందర్రెడ్డి కూడా మాజీ చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి



హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వోడితెలా ప్రణయ్ ప్రభుత్వ అధికారులు కమలాపూర్ మండల సర్పంచులు ఉప సర్పంచులు మండల అధ్యక్షుడు వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమం

- పేదల పొట్టలు గొట్టి సంపన్నులకు సేవలు చేస్తున్న మోడీ.
- లేబర్ కోడ్స్ రద్దు అయ్యే వరకు ఉద్యమం.
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు.



**నర్సాపూర్.ఆగస్టు 10ప్రజావాణి:** జైల్ బారో కార్యక్రమం లో భాగంగా నర్సాపూర్ బస్సు స్టాప్ వద్ద ధర్నా, రాస్తారోకో.కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమం చేస్తామని,పేదల పొట్టలు గొట్టి సంపన్నులకు సేవలు చేస్తున్న మోడీ నిరంకుశ విధానాలపై లేబర్ కోడ్స్ రద్దు అయ్యే వరకు ఉద్యమం చేస్తామని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు హెచ్చరించారు. కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా మరియు AIKS, AIAWU సంఘాల జైలు భరో జాతీయ పిలుపులో భాగంగా సోమవారం నర్సాపూర్ పట్టణంలో చిల్డ్రన్స్ పార్క్ నుండి బస్సు స్టాప్ వరకు ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చెప్పటారు ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్పొరేట్, మతోన్మాద విధానాలపై దేశ వ్యాప్త ఉద్యమం చేస్తున్నామని అన్నారు.12 ఏండ్ల నుండి దేశాన్ని పరిపాలిస్తున్న మోడీ దేశ సంపదను పెట్టుబడిదారులకు కట్టాబేడుతున్నారని అన్నారు. మతోన్మాద, కార్పొరేట్ విధానాలు అమలు చేసి ప్రజలపై భారలు వేసే హక్కు మోడీకి ఎక్కడిదని అన్నారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ ఎవ్వరి ప్రయోజనాల కోసం అమలు చేస్తున్నారని మండిపడరు. లేబర్ కోడ్స్ అమలు చెయడం అంటే కార్మికుల శ్రమను పెట్టుబడిదారులకు దోచిపెట్టడమే అవుతుందని అన్నారు. విద్యుత్ రంగాన్ని ప్రయివేట్ చేసి రైతులపై భారలు వేయాలని మోడీ ప్రభుత్వం చూస్తుందని గుర్తుచేసారు . ఉచిత విద్యుత్ను రద్దు చేసి రైతులపై భారలు వేస్తుందని అన్నారు. ప్రయివేట్ విద్యుత్ సంస్థల లాభాలా కోసం ప్రభుత్వ విద్యుత్ సంస్థలను నిర్వీర్యం చేస్తుందని, రైతులతో పాటు ఇండ్లకు స్మార్ట్ మీటర్స్ బిగించాలని మోడీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికొడుతామని అన్నారు. ఉచిత విద్యుత్ రద్దు చేయదానికి మోడీ ప్రభుత్వం ఆలోచన చేస్తుందని అన్నారు.విత్తన సవరణ చట్టం అమలు చేసి విదేశీ విత్తనా సంస్థలకు లాభాలు తేవడమేనా దేశ భక్తి అని అన్నారు. మోడీ ప్రభుత్వం విదేశాలతో వాణిజ్య ఒప్పందలు చేసుకుంటుందని 34 రకాల సరకులను విదేశాల నుండి దిగుమతి చేసుకోవడం అంటే దేశంలో రైతులు పండించే పంటలకు గిట్టుబాటుధరలు లేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపు, విత్తనా బిల్లు, స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందల వలన దేశంలోని రైతులను వ్యవసాయ రంగం నుండి బయటకు నెట్టెందుకు కుట్రలు చేస్తున్నారని,కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా మోడీ నిరుద్యోగ యువతను మోసం చేస్తున్నారని అన్నారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు వి బి గ్రామ్ జి పథకాన్ని అమలు చేస్తున్నారని, గ్రామీణ ప్రాంతంలోని ఉపాధి కూలీల పొట్టగొట్టేందుకు మోడీ చేస్తున్న కుట్రలు తిప్పోకోడతా మణి అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో మోడీ ప్రభుత్వ విధానాలపై ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చంద్రయ్య, రమేష్, రాములు, అశోక్, నర్సింలు, శంకర్ పుష్ప, లక్ష్మి, షాఖుర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల యువజన వ్యతిరేక విధానాలను తిప్పికొడదాం

- బెజ్జంకిలో ఘనంగా ఏఐవైఎఫ్ మండల 4వ మహాసభ
- యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి-కనుకుంట్ల శంకర్



**బెజ్జంకి, ఆగస్టు 9 (ప్రజావాణి):**కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమయ్యాయని ఏఐవైఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల శంకర్ విమర్శించారు. యువత సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు నిర్దిష్ట కార్యాచరణ చేపట్టాలని డిమాండ్ చేశారు.సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ మండల 4వ మహాసభ మండల మాజీ అధ్యక్షుడు బోనగిరి శ్రావణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ ఏఐవైఎఫ్ జెండాను ఎగురవేశారు.ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరచడం, కాంట్రాక్టీకరణ--ఔట్‌సోర్సింగ్‌నుప్రోత్సహించడం, నియామకాల్లో జాప్యం, విద్యా--వైద్య రంగాల వాణిజ్యీకరణ వంటి విధానాలతో యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని శంకర్ అన్నారు. నాలుగు లేబర్ కోడ్స్, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలను వేగవంతం చేసి, ఎన్నికల హామీలను పూర్తిస్థాయి లో అమలు చేయాలని డిమాండ్ చేశారు. యువత హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 8, 9, 10 తేదీల్లో యాదగిరిగుట్టలో జరగనున్న ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలు యువజన సమస్యలు, విద్య--ఉపాధి హక్కులు, రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య--లౌకిక భారత నిర్మాణంపై నూతన కార్యాచరణకు రూపకల్పన చేయనున్నాయని తెలిపారు.అనంతరం నూతన కమిటీ ఎన్నిక మహాసభలో ఏఐవైఎఫ్ మండల నూతన కమిటీనిఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ బెజ్జంకి మండల కార్యదర్శి బోనగిరి రూపేష్,ఏఐవైఎఫ్ మండలకార్యదర్శి దొంతరవేణి మహేష్తో పాటు నాయకులు మిద్దె రవి, నరేష్, రాకేష్,బాబు,చరణ్, లక్ష్మణ్, బాలమల్లు,మహేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా కన్వీనర్‌గా నరేష్ నాయక్‌కు బాధ్యతలు





**రామాయంపేట:** భారతీయ జనతా పార్టీకి సంబంధించిన సోషల్ మీడియా కార్యకలాపాలను మరింత బలోపేతం చేసే దిశగా నరేష్ నాయక్‌కు సోషల్ మీడియా కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించారు. ఈ బాధ్యతలను బీజేపీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ మరియు ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు రాములు నాయక్ చేతుల మీదుగా నరేష్ నాయక్‌కు అధికారికంగా అప్పగించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజా సమస్యలు, పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత కాలంలో సామాజిక మాధ్యమాలు ప్రజలకు సమాచారాన్ని చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, పార్టీ కార్యకలాపాలను క్షేత్రస్థాయి నుంచి ప్రజలకు చేరేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.సోషల్ మీడియా కన్వీనర్‌గా బాధ్యతలు స్వీకరించిన నరేష్ నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు రాములు నాయక్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, నాయకుల సందేశాలు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసేలా పనిచేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నరేష్ నాయక్‌కు అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతలతో పార్టీ సోషల్ మీడియా విభాగాన్ని మరింత చురుకుగా ముందుకు తీసుకెళ్లాలని వారు ఆకాంక్షించారు.

# బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడతాం

- భారత కమ్యూనిస్టు పార్టీ పాదయాత్రలో భాగంగా ప్రచార యాత్ర యాత్ర
- సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు




**ప్రజావాణి మిర్యాలగూడ ఆగస్టు 10** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పాదయాత్రలో ప్రచార యాత్రలో భాగంగా ఈరోజు మిర్యాలగూడ పట్టణంలో పెద్ద ఎత్తున పాదయాత్ర చేయడం జరిగినది ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు ,మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్రంలో బిజెపి పాలన అస్తవ్యస్తంగావటంతో సిపిఐ పార్టీ ప్రజా పోరాటాల వైపు ప్రజలని మమేకం చేసింది కే పాదయాత్రలు ప్రచార జాతాలు కొనసాగిస్తున్నామని వారన్నారు కేంద్ర ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత డీజిల్ పెట్రోల్ గ్యాస్ నిత్యవసర వస్తువులు ధరలు పెరగడం వలన అన్ని వర్గాలకు సంబంధించినటువంటి ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు ఇవ్వాల స్వామినాథన్ కమిషన్ సిఫారసును అమలు చేయకుండా భారతదేశంలో రైతులకు ఏ విధంగా న్యాయం జరుగుతుందో బిజెపి ప్రభుత్వం చెప్పాలని సందర్భంగా వారు అన్నారు రైతుల పండించిన పంటకు కనీసం మద్దతు ధర చట్టబద్ధత కూడా కల్పించలేకుండా పోతుందని వెంటనే చట్టబద్ధత కల్పించాలని వారన్నారు రైతులు పొలంలో చల్లి ఎరువుల ధరలు ఒక బస్తాకు 600 రూపాయల నుండి 800 రూపాయల వరకు ధర.పెరిగిందని దానివలన రైతులు వ్యవసాయానికి దూరమయ్యే పరిస్థితి ఒకవైపు ఈ దేశానికి రైతు వెన్నుముకని రైతు ఏడిస్తేనే రాజ్యం ఏడుస్తుందని ప్రగల్బాలు చెప్పే నాయకులు ఇవాళ రైతు పరిస్థితి ఆగమే గోచముగా ఉందని వారన్నారు ఒకవైపు 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులుగా విభజించి కార్మికుల బ్రతుకులతో చలగాటాలాడుతుందని ఈ చట్టాల వలన కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం కలిగే విధంగా ఉన్నాయి తప్ప కార్మికులకు రైతులకు ఉపయోగపడే విధంగా లేవని వారన్నారు ఈ బీజేపీ ప్రభుత్వం వచ్చిన కానుండి అన్ని వర్గాల ప్రజలు కార్మికులు, రైతులు ఆందోళన చెందుతున్నారని వారన్నారు అందుకే కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకుపోయి భవిష్యత్తులో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని కేంద్ర ప్రభుత్వం పై పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు చేస్తామని పాదయాత్రలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శిలు అంజ నపల్లి రామలింగం, జిల్లా యాదగిరి, పోలేపల్లి విజయ్ కుమార్, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి ధీరావత్ లింగా నాయక్, సాలె జగన్, ప్రజానాట్యమండలి నాయకులు వెన్నెల, వెంకన్న, కలకొండశ్రీను ,వంగూర్ శీను, మహిళా సమైక్య నాయకురాలు దాసర్లదుర్గమ్మ ,ఎర్రబోతు పద్మ, ఎస్కే షమీం, డి శాంతి, లింగంపల్లి సైదమ్మ, జమ్ముల, కోటయ్య ,లక్ష్మయ్య ,ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు బస్కా పరమేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు జిల్లా యశ్వంత్, బంటు దేవి, వరప్రసాద్, చింతమల రాములు, గువ్వ వెంకటయ్య ,నగేష్ ,వెంకన్న ,శ్యామ్, భాష జహీర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నూతన మండల అధ్యక్షులు గా కోట రాజు మాదిగ ఏకగ్రీవంగా ఎన్నిక

- నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 10** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మత దురంహకారం కుల వివక్షత సాఫీక అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం జరిగే కర్తవ్య నిర్వహణకై జాతిని సమగ్ర అభివృద్ధి వైపు నడిపించే దిశగా క్షేత్రస్థాయిలో ఎమ్మార్పీఎస్ కమిటీల పునర్నిర్మాణం ఏర్పాటు చేయుటలో భాగంగా ఈరోజు నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం దామరచర్ల మండల ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల కమిటీ సమావేశం మండల ఇన్చార్జి సందాల శంభయ్య మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశానికి హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ సాధించిన అనంతరం ఎమ్మార్పీఎస్ జాతీయ స్థాయిలో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగల పేదరిక నిర్మూలన కోసం అదేవిధంగా సామాజిక,ఆర్థిక,రాజకీయ అసమానతలు లేని వ్యవస్థ కోసం భవిష్యత్తు పోరాటం కొనసాగుతుందని తెలిపారు ఈ పోరాటానికి మాదిగలు మరింత శక్తివంతంగా సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నుకున్నారు.ఎమ్మార్పీఎస్ మండల కమిటీ వివరాలు...అధ్యక్షులుగా: కోట రాజు మాదిగ అధికార ప్రతినిధి:- వట్టపు సైదులు మాదిగ ప్రధాన కార్యదర్శిగా:దోరేపల్లి సూర్య మాదిగ ఉపాధ్యక్షులు:1.కారపాటి గాంధీ మాదిగ 2.కొమ్ము పృధి రాజు మాదిగ కార్యదర్శి:మంద శ్రీను మాదిగ ఈ కార్యక్రమంలో ఎతీజూం సీనియర్ నాయకులూ రేడపంగు జేయరాజు మాదిగ, కోట ప్రసాద్ మాదిగ, పోలెపల్లి బాబు, మంద నాగేంద్రబాబు మాదిగ,కోట నాగేశ్వరరావు మాదిగ, సందాల దేవయ్య మాదిగ, సందాల రమేష్ మాదిగ, పాతకోటి నాగరాజు మాదిగ, సందాల శ్యామ్సెన్ మాదిగ, సందాల లక్షణ్ మాదిగ, మంద మధు మాదిగ.అలాగే ఈ సమావేశంలో మండలంలోని అన్ని గ్రామాల మాదిగ నాయకులు పాల్గొన్నారు.

# హక్కుల సాధనకై రణభేరి.. 'కేసముద్రం'లో నిరసన జ్వాలలు!

- రైతు, కార్మిక లోకం రోడ్డెక్కితే.. వరంగల్ హైవే స్తంభించింది!
- ఉపాధి హామీ మార్పులు, లేబర్ కోడ్‌లపై కార్మికుల ఆక్రోశం.
- పోలీసుల అరెస్టులు -- తోపులాటతో కేసముద్రంలో తీవ్ర ఉద్రిక్తత.





**కేసముద్రం ఆగష్టు 10,ప్రజావాణి.**రెక్కాడితే గాని డొక్కాడని పేద కార్మికులు, దేశానికి అన్నం పెట్టే రైతన్నలు తమ హక్కుల సాధనకై రోడ్డెక్కారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల, రైతు–కార్మిక వ్యతిరేక విధానాలపై కేసముద్రం నడిబొడ్డున నిరసన జ్వాలలు ఎగిసిపడ్డాయి. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విత్తన, విద్యుత్ చట్టాలను తక్షణమే రద్దు చేయాలని, 29 కార్మిక చట్టాలను కాలరాస్తూ తెచ్చిన 4 లేబర్ కోడ్‌లను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం కేసముద్రంలో భారీ ప్రజా ప్రదర్శన, రాస్తారోకో నిర్వహించారు.గ్రామీణ పేదలకు కొండంత అండగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, దాని స్థానంలో 'వీబీ జీ గ్రామ్ జీ' పేరుతో కొత్త పథకాన్ని తీసుకురావడంపై వ్యవసాయ కార్మికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడమేనని, పేదల పొట్టకొట్టడమేనని నాయకులు మండిపడ్డారు.ఈ నిరసనలో అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, గ్రామ పంచాయతీ, మున్సిపల్ స్కావెంజర్లు, గ్రామీణ హమాలీలు, భవన నిర్మాణ కార్మికులు వేలాదిగా తరలివచ్చారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి చేతుల్లో ఎర్రజెండాలు పట్టుకుని నినాదాలు చేస్తూ మహాత్మ జ్యోతిబాపూలే సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వరంగల్ వెళ్లే ప్రధాన రహదారిపై బైఠాయించడంతో రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.రాస్తారోకో సమాచారం అందుకున్న కేసముద్రం ఎస్సై క్రాంతి కిరణ్ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళన విరమించాలని కోరారు. శాంతియుతంగా సాగుతున్న నిరసనను ఆపబోమని,కేంద్రం దిగివచ్చే వరకు పోరాటం ఆపమని నాయకులు తెగేసి చెప్పారు.దీంతో పోలీసులు ఆందోళనకారులను బలవంతంగా అరెస్ట్ చేయడానికి ప్రయత్నించడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలీసులకు, కార్యకర్తలకు మధ్య తీవ్ర తోపులాట జరిగింది. చివరకు పోలీసులు ముఖ్య నాయకులను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారిని వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు.ఈ ప్రజా పోరాటంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న, తెలంగాణ రైతు సంఘం, సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘాల ముఖ్య నాయకులు బొబ్బల యాకుబ్ రెడ్డి, చాగంటి కిషన్, తాడబోయిన శ్రీశైలం, జల్లే జయరాజ్, మోడెం వెంకటేశ్వర్లు, నీరుటి జలంధర్, కావటి నరసయ్య, అల్పుగొండ సావిత్ర, బండి దర్గయ్య, ముద్రగోలు సారయ్య, సుంకరి వెంకన్న, తోట యాకమ్మ, జాన్పాటి జ్యోతి, పొన్నాల జ్యోతి, పోతరబోయిన ఉప్పలయ్య, ఎస్.కే. సలీమ, ఏదరబోయిన సురేష్, కే. రజిని, నాగేంద్ర, మట్టె రాము, సుజాత, వెంకన్న, మాణిక్యం, ఉపేందర్ తదితర వందలాది మంది కార్మికులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాప్రా డివిజన్ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 10 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కాప్రా డివిజన్ లోని శ్రీ నల్లపోచమ్మ దేవాలయం సాయిరాం నగర్ నల్ల పోచమ్మ ఆలయం ఇందిరానగర్ ఎల్లమ్మ దేవాలయం సాయిబాబా నగర్ పోచమ్మ ఆలయం సాయిరాం నగర్ పోచమ్మ ఆలయం ఎల్లారెడ్డి గూడ ఆలయాల్లో జరిగిన బోనాల ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయాల కమిటీ సభ్యులు మందుముల పరమేశ్వర్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక, హైదరాబాద్ లో బోనాల ఉత్సవాలు నెలరోజుల పాటు వారవారం ప్రాంతాల వారిగా అంగరంగ వైభవంగా జరుపుకుంటారని పేర్కొన్నారు కాప్రా డివిజన్ లో జరిగిన బోనాల ఉత్సవాల్లో పాల్గొని ఉప్పల్ నియోజకవర్గం ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవార్లను కోరుకున్నానన్నారు.లఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ,సీత రామ్ రెడ్డి డిసిసి కార్యదర్శి మురళి ,బట్టల శ్రీనివాస్ ,కొబరి నాగరాజు గారు జిల్లా మైనారిటీ చైర్మన్, అజీజ్, భూపాల్ రెడ్డి, విఠల్ నాయక్,వంపుగూడ డివిజన్ అధ్యక్షులు టీలు యాదవ్, కాప్రా డివిజన్ అధ్యక్షులు తెన్నరు శ్రీహరి, పూర్ణ యాదవ్, జగదీష్, రాజు,రాకేష్ యాదవ్, లింగం,సత్యనారాయణ, ప్రశాంత్ గౌడ్,మనోజ్ ఇమ్రాన్,సంతోష్ ,డివిజన్ కాంగ్రెస్ కమిటీ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా పెద్దపల్లిలో జైల్‌భరో




**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 10**:కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త కార్మిక, ఉద్యోగ, రైతు సంఘాల పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం జైల్‌భరో కార్యక్రమం నిర్వహించారు. CITU, IFTU అనుబంధ సంఘాలతో పాటు AIKMS, పంచాయతీరాజ్, అంగన్‌వాడీ, ఆశా, మున్సిపల్ కార్మిక సంఘాలకు చెందిన వందలాది మంది కార్మికులు, ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు.వ్యవసాయ మార్కెట్ నుంచి కార్మికులు, ప్రజలు భారీ ప్రదర్శనగా బయలుదేరి బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అక్కడ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కొద్దిసేపటి అనంతరం పోలీసులు జోక్యం చేసుకుని రాస్తారోకోను భగ్నం చేశారు. ఈ సందర్భంగా CITU నాయకులు కామ్రేడ్ ముత్యం రావు, రవిని పోలీసులు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా IFTU రాష్ట్ర అధ్యక్షుడు ఐ. కృష్ణ, CITU పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ ముత్యం రావు, కామ్రేడ్ విజయలక్ష్మి, కామ్రేడ్ రవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరిస్తూ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా విధానాలను అమలు చేస్తోందని ఆరోపించారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ, 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చడం ద్వారా కార్మికుల హక్కులను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు.రైతుల వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే విధానాలను కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తోందని నాయకులు ఆరోపించారు. విద్యుత్ చట్టం, VB-G RAM చట్టం, భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందం వంటి విధానాలతో రైతులు, వ్యవసాయ రంగంపై ప్రతికూల ప్రభావం పడుతోందన్నారు. దేశంలో ధరలు, నిరుద్యోగం పెరుగుతున్నాయని, అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆందోళనలు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం తీవ్ర అణచివేతకు పాల్పడుతోందని వారు విమర్శించారు.కార్మికులు, రైతులు, ఉద్యోగులు, ప్రజల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో IFTU పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బి. అశోక్, AIKMS నాయకుడు కామ్రేడ్ ఐ. రాజయ్య, PYL జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఆరుమూల తిరుపతి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకుడు కామ్రేడ్ లింగమూర్తి, మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకుడు కామ్రేడ్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వనంలోని చెట్ల విక్రయంపై వివాదం

- పంచాయతీ తీర్మానం లేకుండానే అమ్మేశారంటూ ఆరోపణ
- అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఉపసర్పంచ్ జి. రాములు డిమాండ్



**మన సమగ్ర ప్రజావాణి ఆగష్టు 10 ( పోసానిపేట్ ) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** పోసానిపేట్ గ్రామంలోని పల్లె ప్రకృతి వనంలో ఉన్న చెట్లు,మొక్కలను గ్రామపంచాయతీ తీర్మానం లేకుండానే విక్రయించారనే ఆరోపణలు వెలువడ్డాయి.గ్రామ సర్పంచ్ ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని,తనకు నచ్చిన ధరలకు చెట్లను విక్రయించారని గ్రామ ఉపసర్పంచ్ జి.రాములు ఆరోపించారు.పల్లె ప్రకృతి వనంలో పెరిగిన చెట్లను తొలగించడం లేదా విక్రయించడం జరిగితే,అందుకు సంబంధించిన అనుమతులు,గ్రామపంచాయతీ తీర్మానం, విక్రయించిన చెట్ల సంఖ్య, నిర్ణయించిన ధర,వచ్చిన ఆదాయం తదితర వివరాలను అధికారులు పరిశీలించాలని ఆయన కోరారు.ఈ వ్యవహారంపై సంబంధిత పంచాయతీరాజ్ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి,నిబంధనలకు విరుద్ధంగా చెట్ల విక్రయం జరిగినట్లు తేలితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ఉపసర్పంచ్ జి. రాములు డిమాండ్ చేశారు.

# సాయి రూప ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం, ఫలాలు, వాటర్ బాటిళ్ల పంపిణీ...!

- అన్నదాత సుఖీభవ.
- "అన్నం పరబ్రహ్మ స్వరూపం."
- "దయచేసి ఆహారాన్ని వృధా చేయకండి."





**//వేములవాడ// ఆగస్టు - 10 (ప్రజావాణి) ఆర్. సి. ఇంచార్జ్. తాటిపల్లి నరసింహస్వామి.**వేములవాడ పట్టణంలోని రాజన్న ఆలయ ఆవరణలో సోమవారం సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నిరాశ్రయులకు, ఆకలితో అలమటిస్తున్న అన్నార్తులకు, వీధియాచకులకు మధ్యాహ్నం అన్నప్రసాదంతో పాటు వాటర్ బాటిళ్లు, అరటిపండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు పిల్లీ బాబురావు మాట్లాడుతూ, దాతల సహకారంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించగలు గుతున్నామని తెలిపారు. సోమవారంరోజు కొదుమంజ వాస్తవ్యులు నాగుల మనీషా పుట్టినరోజు సందర్భంగా వారి పేరు మీద అన్నప్రసాదం, వాటర్ బాటిళ్లు, అరటిపండ్లు పంపిణీ చేయడం జరిగిందని వెల్లడించారు. సహకరించిన ప్రతి దాతకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు కోశాధికారి దూలం భూమేష్ గౌడ్, ఎద్దండి రాజు సరళ, నందగిరి సత్యం గౌడ్, వాసాల హరిప్రసాద్, గొంటి నవీన్. తదితరులు పాల్గొన్నారు.

# నెల్లికుదురు ఎస్సైగా 'కరుణాకర్ బాధ్యతలు స్వీకరణ



**ప్రజావాణి,నెల్లికుదురు:** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం నూతన ఎస్సైగా గంగారపు కరుణాకర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సుదీర్ఘకాలంగా పనిచేసిన ఎస్సై రమేష్ బాబు పెద్ద గూడూరు ఎస్సైగా బదిలీ అయ్యారు. బదిలీపై వచ్చిన ఎస్సై కరుణాకర్ ఇనుగుర్తి మండల ఎస్సైగా విధులు నిర్వర్తిస్తూ పోలీస్ శాఖ సాధారణ బదిలీల్లో భాగంగా నెల్లికుదురు పోలీస్ స్టేషన్ కు ఎస్సైగా వచ్చారు.ఎస్సై కరుణాకర్ గతంలో నెల్లికుదురు శిక్షణ ఎస్ఐగా పనిచేయడంతో ఈ ప్రాంతం పై ఆయనకు అవగాహన ఉంది. ఈ సందర్భంగా నూతన ఎస్సై మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు. తమ సమస్యలపై ఎవరైనా నిర్భయంగా పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదులు చేసుకోవచ్చని,ఎవరి మధ్య వర్తిత్వం, పైరవీలు అవసరం లేకుండా నేరుగా రావచ్చని తెలిపారు.

## ఉప్పల్ నియోజకవర్గం లో ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 10 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉప్పల్ నియోజకవర్గంలో వైభవంగా ఆషాఢ మాస బోనాల పండుగ ఉత్సవాలు పలహారం బండ్లు, తోట్టెల ఊరేగింపుల్లో పాల్గొన్నారు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గొల్లూరి అంజయ్య ఉప్పల్ నియోజకవర్గంలోని వివిధ జీహెచ్ఎంసీ డివిజన్లలో ఆషాఢ మాస బోనాల పండుగ వేడుకలు ఎంతో ఆధ్యాత్మిక ఉత్సాహంతో, వైభవంగా నిర్వహించబడ్డాయి. భక్తులు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు, తోట్టెలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో ఉప్పల్ నియోజకవర్గం మీర్‌పేట్ హెచ్‌బి కాలనీ 4వ డివిజన్ జి ఎచ్ ఎమ్ సి మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య మరియు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రతినిధులు, సభ్యులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారువివిధ డివిజన్లలో జరిగిన వేడుకల ముఖ్యాంశాలు ఏఎస్ రావు నగర్ డివిజన్ ఈసిఐఎల్ పరిధిలో బిజెపి నాయకులు కనుకుల రజనీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పలహారం బండి ఊరేగింపు అత్యంత వైభవంగా నిర్వహించారు మీర్‌పేట్ హెచ్‌బి కాలనీ డివిజన్ బిజెపి నాయకులు వి.సందీప్ యాదవ్ ఆధ్వర్యంలో పలహారం బండి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో డివిజన్‌లో అమ్మ వారి తొట్టెల ఊరేగింపును కన్నులపండువగా నిర్వహించారు మీర్‌పేట్ హెచ్‌బి కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్‌టీఆర్ నగర్ నల్ల పోచమ్మ తల్లి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి బోనాల ఉత్సవాలు అత్యంత ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగాయి ఈ సందర్భంగా స్టాండింగ్ కౌన్సిల్ మాజీ సభ్యులు గొల్లూరి అంజయ్య మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను ప్రజలందరూ కలిసికట్టుగా జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. అమ్మవారి దయాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్



**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 10సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** సంగారెడ్డి పట్టణంలో ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ జగ్గారెడ్డి కలిసి పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సభలు, కార్యక్రమాలు నిర్వహించనున్న అంబేద్కర్ స్టేడియం, తారా డిగ్రీ కళాశాల ప్రాంగణాలను వారు సందర్శించి పరిశీలించారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఇతర ప్రముఖులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, బారికేడింగ్, వేదిక ఏర్పాట్లు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా సంబంధిత ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ అధికారులు , ఆర్డీఓ మున్సిపల్ కమిషనర్ తాసిల్దారు పోలీసు శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి కబ్జా..

- చదును చేయడంతో వెలుగులోకి
- గంగాపురిలో ప్రభుత్వ భూమిపై ఆక్రమణ





**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 10, ప్రజావాణి:** గంగాపురి గ్రామంలోని సర్వే నంబర్లు 973, 974, 975, 976లో ఉన్న ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైనట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆక్రమణకు గురైన భూమిని ఇటీవల చదును చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. రెవెన్యూ రికార్డుల్లో సదరు భూమి ఆబాది భూమిగా నమోదై ఉన్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి చదును చేసిన వ్యవహారంపై రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టి, భూమిని పరిరక్షించాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే ఈ భూమిని అర్హులైన పేదలకు నివేశన స్థలాలుగా కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు.

## వెల్గటూర్ లో రూ. 5 లక్షలతో మిషన్ భగీరథ పనులు ప్రారంభం



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, వెల్గటూర్ ఆగస్టు 10 (ప్రజావాణి):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో ప్రజలకు ఎలాంటి తాగునీటి ఎద్దడి లేకుండా చూసేందుకు రూ. 5 లక్షల ప్రత్యేక అభివృద్ధి నిధుల (ఎస్డీఎఫ్) తో చేపట్టనున్న మిషన్ భగీరథ పైప్‌లైన్ నిర్మాణ పనులు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి, ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో మంజూరైన ఈ పనులను స్థానిక పాలకవర్గం, కాంగ్రెస్ నాయకులు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బండమీది కవిత – గోపి, కాంగ్రెస్ ప్రతినిధులు మాట్లాడుతూ... గ్రామంలోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన మంచినీరు అందించడమే ధ్యేయంగా ఈ పనులను చేపట్టినట్లు తెలిపారు. పైప్‌లైన్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి, త్వరలోనే గ్రామీణులకు నీటి సరఫరాను అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గంద్ర ప్రతాప్ రావు, మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ గంద్ర శ్రీకాంత్ రావు, జిల్లా అధికార ప్రతినిధి గుండాటి సందీప్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్, బీసీ సెల్ అధ్యక్షుడు బండెల ఉదయ్ గౌడ్, వార్డ్ సభ్యులు నక్క సురేష్, గుమ్ముల లక్ష్మీ, నాయకులు గుమ్ముల వెంకటేశ్, వెలగందుల సంతోష్, గుమ్ముల అజయ్, బుసర్తి గంగారం, మిషన్ భగీరథ ఏఈ సాయి, కారొబార్లు పంబాల సతీశ్, లకుమల్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారులను బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన ఇద్దరు అరెస్ట్...!

- బెదిరింపులు, అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.
- నిందుతుల వద్ద రూ.5 0,000/- నగదు,రెండు. మొబైల్ ఫోన్స్ స్వాధీనం.
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.

**//వేములవాడ// ఆగస్టు - 10 (ప్రజావాణి) ఆర్. సి. ఇంచార్జ్. తాటిపల్లి నరసింహస్వామి.** వేములవాడ వ్యాపారం చేస్తున్న వారిని లక్ష్యంగా చేసుకుని బెదిరించి లక్షల్లో డబ్బులు డిమాండ్ చేసిన ఇద్దరిని వేములవాడ పట్టణ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వారి వద్ద నుంచి రూ.50,000 నగదు, 2 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే శు క్రవారం వివరాలు వెల్లడించారు. మొదటి ఘటన – స్టోన్ క్రషర్ యజమాని టార్గెట్ వేములవాడ పట్టణ పరిధిలోని అగ్రహారం గ్రామ శివారులో స్టోన్ క్రషర్ నిర్వహిస్తున్న నీలం గురవయ్యను నిందితులు టార్గెట్ చేశారు. ఈ నెల 9న దండు వినోద్ తన ఫోన్ నుంచి గురవయ్యకు కాల్ చేసి, క్రషర్ లైసెన్స్, భూమి



విషయంలో అసత్య ప్రచారం చేస్తామని బెదిరించాడు. అనంతరం ఇద్దరు నిందితులు గురవయ్యను అగ్రహారం గుట్టల వద్దకు తీసుకెళ్లి, “అసత్య ప్రచారాలు చేయకుండా ఉండాలంటే రూ.20 లక్షలు ఇవ్వాలి. ఇవ్వకపోతే వ్యాపారం దెబ్బతీస్తాం” అని బెదిరించారు. భయపడిన గురవయ్య ఏటీఎం నుంచి రూ.50,000 తీసుకువచ్చి వేములవాడ అగ్రహారం టీ పాయింట్ వద్ద వారికి ఇచ్చాడు. రెండో ఘటన – రైస్ మిల్ యజమాని వేములవాడకు చెందిన రైస్ మిల్లర్ బండ మల్లేశంను కూడా ఇదే తరహాలో బెదిరించి రూ.10 లక్షలు డిమాండ్ చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేశారు. ఆదివారం రాత్రి సాయినగర్‌లో ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట అయినా వారు దండు వినోద్, తండ్రి ఐలయ్య, 33 సంవత్సరాలు, నివాసం: ఏగలాస్పూర్ గ్రామం, కొనరావుపేట మండలం. ప్రస్తుతం సాయినగర్, వేములవాడ. పెద్దిగారి అమరగొండ అజయ్, తండ్రి నాగమల్లయ్య, 27 సంవత్సరాలు, నివాసం: నాంపల్లి, వేములవాడ. వారి వద్ద నుంచి రూ.50,000 నగదు, 2 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసి సోమవారం రోజున రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు.

ఈసందర్భంగా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ, “ఎవరైనా బెదిరింపులకు పాల్పడి డబ్బులు డిమాండ్ చేస్తే ప్రజలు భయపడవద్దు. వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలి లేదా 112కు డయల్ చేయాలి. వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు ఎలాంటి ఒత్తిళ్లకు లొంగవద్దు. అసత్య ప్రచారాలతో భయభ్రాంతులకు గురిచేసి అక్రమంగా డబ్బులు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవు” అని హెచ్చరించారు.

# మానవ హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి:

- కొండల రాజేందర్‌కుమార్

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఆగస్టు 10** ఘనంగా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా నాలుగో వార్షికోత్సవ వేడుకలు

కారంచేడు: మానవ హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి కొండల రాజేందర్‌కుమార్ అన్నారు. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా నాలుగో వార్షికోత్సవ వేడుకలు ఆదివారం కారంచేడు గ్రామంలోని దగ్గుబాటి వారి కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు.

సంస్థ వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చెన్నుపాటి శ్రీకాంత్, జాతీయ ప్రధాన కార్యదర్శి ముత్యాల బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు కారిదాసు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అమృతం వీర, సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీ పి. ప్రసాద్, ఉమెన్ వింగ్ సౌత్ ఇండియా అధ్యక్షురాలు కోన వరలక్ష్మి, సౌత్ ఇండియా ప్రధాన కార్యదర్శి గద్దె రాజ్యలక్ష్మి తదితరులతో పాటు జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రతినిధులు, మానవ హక్కుల కార్యకర్తలు, సంస్థ సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చెన్నుపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ రాజ్యాంగం, చట్టాలు ప్రతి పౌరుడికి కల్పించిన మానవ హక్కులను అందరికీ అందేలా చూడటమే సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. హక్కుల ఉల్లంఘనకు గురైన బాధితులకు అండగా నిలిచి, వారికి న్యాయం జరిగే వరకు సంస్థ తరఫున కృషి చేస్తామని పేర్కొన్నారు.

ప్రజల హక్కుల పరిరక్షణకు అంకితభావంతో పనిచేస్తాం




కొండల రాజేందర్‌కుమార్ మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చెన్నుపాటి శ్రీకాంత్ మార్గదర్శకత్వంలో ప్రజలకు తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పించడంతో పాటు, హక్కుల ఉల్లంఘనకు గురైన బాధితులకు అండగా నిలిచేందుకు నిరంతరం పనిచేస్తామని తెలిపారు.

పెద్దపల్లి జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా కార్యకలాపాలను మరింత విస్తృతం చేస్తామని అన్నారు. సంస్థ సేవలను మండలాలు, గ్రామాల స్థాయికి తీసుకెళ్లి ప్రజలకు మరింత చేరువ చేస్తామని పేర్కొన్నారు.

కొండల రాజేందర్‌కుమార్‌కు ఘన సన్మానం

హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా నాలుగో వార్షికోత్సవ వేడుకల్లో పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి కొండల రాజేందర్‌కుమార్‌ను సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చెన్నుపాటి శ్రీకాంత్ ఘనంగా సన్మానించారు. గజమాలతో సత్కరించి, శాలువా కప్పి, జ్ఞాపిక షీల్డులను అందజేశారు.




సంస్థ కోసం కొండల రాజేందర్‌కుమార్ అందిస్తున్న సేవలను, ప్రజల్లో మానవ హక్కులపై అవగాహన కల్పించేందుకు చేస్తున్న కృషిని డాక్టర్ చెన్నుపాటి శ్రీకాంత్ అభినందించారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అమృతం వీర, జాతీయ ప్రధాన కార్యదర్శి ముత్యాల బాబు తదితర నాయకులు కూడా ఆయన సేవలను ప్రశంసించారు. అనంతరం సంస్థలో విశిష్ట సేవలు అందించిన పలువురు జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రతినిధులు, కార్యకర్తలను ఘనంగా సన్మానించారు. సంస్థ భవిష్యత్ కార్యక్రమాలు, మానవ హక్కుల పరిరక్షణకు చేపట్టాల్సిన కార్యాచరణపై నాయకులు చర్చించారు. కార్యక్రమంలో జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, మానవ హక్కుల కార్యకర్తలు, సంస్థ ప్రతినిధులు, సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భువనగిరిలో పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు...

- తరలివచ్చిన అభి మానులు కార్యకర్తలు.
- జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు పండ్లు బ్రెడ్ల పంపిణి.
- యువత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు.
- వృద్ధాశ్రమాలు అనాధ శరణాలయాలలో అన్న దాన కార్యక్రమాలు.

**ఆగస్టు 10 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ద సుజలదాత , భువనగిరి నియోజకవర్గ మొదటి మాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఉదయం కుమ్మరి వాడ లోని శ్రీ గణపతి ఆలయం లో పూజా కార్యక్రమం నిర్వహించిన అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించి 33వ వార్డు విద్యానగర్ శ్రీవాణి విద్యాలయంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని ప్రారంభించి దంత సమస్యలు ఉన్నవారికి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. అనంతరం భువనగిరి పట్టణ ప్రిన్స్ చౌరస్తా వద్ద రక్తదాన



శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో శేఖర్ రెడ్డి అభిమానులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రక్త దానాలు నిర్వ హించారు. అనంతరం ఘనంగా కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. కేవలం సంబరాలకే పరిమితం కాకుండా పలు సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహించారు. కార్య క్రమంలో చివరగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో పైళ్ల శేఖర్ రెడ్డి ఈ ప్రాంతానికి సేవ చేసే భాగ్యం మళ్లీ కలగాలని నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఆనందలతో వారు వారి కుటుంబ సభ్యులు ఉండాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్ , బిఆర్ఎస్ పార్టీ పట్టణ ద మండల అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ , జనగాం పాండు , పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి , కౌన్సిలర్లు చెన్న స్వాతి మహేష్ , నాకోటి నగేష్ , చీమల రాజు , ఏలే శివకుమార్ , నాయకులు సురపల్లి రమేష్ , బల్గూరి మధుసూదన్ రెడ్డి , జెక్క రాఘవేందర్ రెడ్డి , ర్యాకల శ్రీనివాస్ ,తాడూరు బిక్షపతి , తాడం రాజ శేఖర్ , శివకుమార్ , నితీష్ , సూరజ్ , ఇండ్ల శ్రీనివాస్ , రొయ్యల పవన్ , సైదులు , విక్రమ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# వానలు కురవాలని మహావరణ యాగం

- నాగార్జునసాగర్ లో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు





**ప్రజావాణి ఆగస్టు 10** నాగార్జునసాగర్ లో ప్రారంభమైన మహా వరుణ యాగం లో భాగంగా రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, జలాశయాలు, చెరువులు నిండి, పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ నాగార్జునసాగర్‌లో నిర్వహించిన వరుణ యాగంలో పాల్గొన్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బి ఎల్ ఆర్, నాగార్జునసాగర్‌లో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ,ఆధ్వర్యంలో నిర్వహించిన వరుణ యాగం లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులుకుందూరు జానారెడ్డి , శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు వేముల వీరేశం, కుందూరు జైవీర్ రెడ్డి, శంకర్ నాయక్, మందుల సామ్యూల్, బాలు నాయక్, కైలాష్ నేత, గుత్త అమిత్ రెడ్డి, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొని మాట్లాడుతూ ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రవ్యాప్తంగా సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, జలాశయాలు, చెరువులు పూర్తిస్థాయిలో నిండి సాగు మరియు తాగునీటి అవసరాలు తీరాలని, రైతులు పండించిన పంటలకు మంచి దిగుబడులు రావాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రైతులు ఆనందంగా ఉండాలని, ప్రతి గ్రామం పచ్చదనంతో కళకళలాడాలని భగవంతుడిని వేడుకున్నారు.

# అంతర్రాష్ట్ర పోలీస్ అధికారుల సమన్వయ సమావేశం...!

**● ఖమ్మం సిపి సునీల్ దత్ ఆదేశాల మేరకు జరిగిన సమావేశం...?**



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖమ్మం సిపి సునీల్ దత్ ఆదేశాల మేరకు ఈ రోజు మధిర పట్టణ పోలీస్ స్టేషన్ లో తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల పోలీస్ అధికారుల సమావేశం జరిగింది ఇందులో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ఇసుక అక్రమ రవాణా మరియు జూదం/గేమింగ్ కార్యకలాపాల అరికట్టేందుకు ఇరు రాష్ట్రాల పోలీస్ అధికారుల సమన్వయం గురించి చర్చలు జరిపారు.

ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా పోలీసు అధికారులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లా పోలీసు అధికారులు పాల్గొని, ఇరు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో ఎదురవుతున్న వివిధ సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా ఇసుక అక్రమ రవాణా, దొంగతనాలు, జూదం మరియు అక్రమ గేమింగ్ కార్యకలాపాలు, నేరస్తుల కదలికలు, అంతర్రాష్ట్ర నేరాలకు సంబంధించిన కేసులు తదితర అంశాలపై ఇరు రాష్ట్రాల పోలీసులు పరస్పరం సమాచారాన్ని పంచుకోవాలని నిర్ణయించారు. సరిహద్దు ప్రాంతాల్లో నేరాలకు పాల్పడే వ్యక్తులు, గతంలో నేరాలకు సంబంధించిన వ్యక్తులు, దొంగతనాలకు పాల్పడే నేరస్తులు, ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వ్యక్తులు మరియు జూదం/గేమింగ్ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారాన్ని పరస్పరం షేర్ చేసుకుంటూ, సమన్వయంతో నిఘా మరియు తనిఖీలు నిర్వహించాలని నిర్ణయించారు. అలాగే సరిహద్దు ప్రాంతాలను ఆసరాగా చేసుకొని నేరస్తులు ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రానికి వెళ్లి నేరాలకు పాల్పడకుండా ఇరు రాష్ట్రాల పోలీసులు పరస్పర సహకారంతో చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై నిఘా పెంచడంతో పాటు, అక్రమ రవాణా మరియు జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. సరిహద్దు ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, నేరాలను నియంత్రిస్తూ ప్రజలకు ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించేందుకు ఇరు రాష్ట్రాల పోలీసులు నిరంతరం పరస్పర సమాచార మార్పిడి చేసుకుంటూ సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు. ఈ సమావేశంలో వైరా ఏసిపి సారంగపాణి మైలవరం ఏసిపి రామచంద్ర రావు మధిర రూరల్ సీఐ డి.మధు, తిరువూరు సీఐ కె గిరి బాబు, మధిర టౌన్ ఇన్స్పెక్టర్ దోమల రమేష్, వైరా సీఐ వైవీ ప్రసాద్, వైరా సబ్‌డివిజన్ పరిధిలోని ఎస్ఐలు మైలవరం సబ్‌డివిజన్ పరిధిలోని ఎస్ఐలు పాల్గొన్నారు. ఇరు రాష్ట్రాల పోలీసుల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసుకొని, సరిహద్దు ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ మరియు ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.

# మాజీ సర్పంచ్ కూస కుమారస్వామిని పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి



**ఆత్మకూరు, ఆగస్టు 10:** రోడ్డు ప్రమాదంలో గాయపడి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ కూస కుమారస్వామిని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుమారస్వామి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న చల్లా ధర్మారెడ్డి, రోడ్డు ప్రమాదానికి గల కారణాలను వివరంగా తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజా జీవితంలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం...

**● వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండ మడుగు నర్సింహ్మా పిలుపు.**





**ఆగస్టు 10 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు:** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని , విబిజి గ్రామ్ జి చట్టాన్ని రద్దుచేసి ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని , విద్యుత్ సవరణ బిల్లు, విత్తన సవరణ చట్టాన్ని రద్దు చేయాలని , ఆహార భద్రత చట్ట సవరణను విరమించుకోవాలని , కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండ మడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజు కేంద్ర ప్రభుత్వం విధానాల పైన జైల్ బరో కార్యక్రమం సందర్భంగా సిఐటియు , తెలంగాణ రైతు సంఘం , తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో "భువనగిరి చౌరస్తాలో రాస్తారోకో " కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను కార్మికులకు ఉద్యోగ భద్రత ఉండదని , యూనియన్ పెట్టుకోవడానికి అవకాశం లేకుండా పోతుందన్నారు. ఉద్యోగులను తొలగించడం , సమ్మె హక్కుపై ఆంక్షలు విధించడం , 8 గంటల పనిని 12 గంటల వరకు పెంచుకునేందుకు కంపెనీలకు ఈ కోడ్‌లు వెసులుబాటు కల్పిస్తున్నాయని తక్షణం రద్దు చేయాలన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కొత్తగా తీసుకువచ్చిన విబిజి గ్రామ్ జి చట్టం వల్ల గ్రామీణ వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని తెలిపారు. గత పథకంలో అన్-స్కిల్డ్ కూలీల వేతనాల ఖర్చును 100 శాతం కేంద్ర ప్రభుత్వమే భరించేది. కానీ కొత్త చట్టంలో నిధుల కేటాయింపును 60 శాతం , రాష్ట్రాలు 40 శాతం నిష్పత్తికి మార్చారని దీనివల్ల రాష్ట్రాల మీద అప్పుల భారం పడి ఉపాధిని బంద్ చేయాలని పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. ఈ కొత్త చట్టం ఉపాధి కల్పనలో భారీ తగ్గుదల ఉంటుందని అమలు చేసిన మొదటి నెలలోనే గ్రామీణ ఉపాధి కల్పన దేశవ్యాప్తంగా దాదాపు 50 శాతం తగ్గిందని విమర్శించారు. ఏడాదికి 60 రోజుల పాటు ఉపాధి పనులను నిలిపి వేసే సొంత భూమి లేని నిరుపేద కూలీలు , మహిళా కార్మికులకు వ్యవసాయ పనులు దొరకని రోజుల్లో తీవ్ర జీవనోపాధి సంక్షోభం ఎదురవుతోందని ఇప్పటి కైనా విబిజి గ్రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని , రైతు ఇంటికి పూర్తి వ్యవసాయ రుణాల మాఫీ ప్రకటించాలని , విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే ప్రయత్నాలను (ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును) ఆపాలని , కార్పొరేట్ సంస్థలకు మేలు చేసే ప్రతిపాదిత నూతన విత్తన చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే అమెరికా తదితర దేశాలతో జరుగుతున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని కోరారు. జాతీయ ఆహార భద్రత చట్ట సవరణను క్షణం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. మోడీ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు , రైతులు , వ్యవసాయ కూలీలు తిరగ బడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ భీమేశ్వరుడిని దర్శించుకున్న జానపద గాయని మంగ్లీ...!

**● ప్రత్యేక పూజలు, ఆలయ అర్చకుల ఆశీర్వచనం.**





**//వేములవాడ// ఆగస్టు - 10 (ప్రజావాణి) ఆర్. సి. ఇంచార్జ్. తాటిపల్లి నరసింహస్వామి.** రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారి ఆలయంలో ఆదివారం భక్తి శోభ వెల్లివిరిసింది. ప్రముఖ జానపద గాయని, "ఆడవాళ్లు మీకు జోహార్లు" పాటతో యావత్ తెలంగాణను ఉర్రూతలూగించిన సత్యవతి రాథోడ్, అలియాస్ మంగ్లీ, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకున్న మంగ్లీ, శ్రీ భీమేశ్వర స్వామివారికి అభిషేకం, అర్చనలు చేయించారు. స్వామివారి దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు ఆమెకు శాంతి పాఠం చదివి, ఆశీర్వచనం అందజేశారు. ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు తీర్థప్రసాదాలు ఇచ్చి మంగ్లీ కుటుంబానికి శుభం కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ స్వామి, గాయనికి శ్రీ భీమేశ్వర స్వామి, అమ్మవార్ల శేష వస్త్రంతో పాటు లడ్డూ ప్రసాదాన్ని సన్మాన పూర్వకంగా అందజేశారు. స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ తనపై ఉండాలని, మరిన్ని మంచి పాటలతో ప్రజలను అలరించాలని స్వామిని ప్రార్థించినట్లు మంగ్లీ తెలిపారు. దర్శనం అనంతరం మంగ్లీ మీడియాతో మాట్లాడుతూ, "వేములవాడ రాజన్న దర్శనం ప్రతిసారీ ఎంతో ప్రశాంతతనిస్తుంది. భీమన్న ఆలయంలో ప్రత్యేక పూజలు చేసుకోవడం నా అదృష్టం. స్వామి దయతో నా కెరీర్ ఇంకా ముందుకు సాగాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ పర్యవేక్షకులు పేరక శ్రీనివాస్, ఆలయ ఉద్యోగులు, వేద పండితులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో కొంతసేపు భక్తులు ఫోటోలు దిగేందుకు ఆసక్తి చూపారు. ఉదయం నుంచే భక్తులతో కిక్కిరిసిన భీమేశ్వరాలయంలో మంగ్లీ దర్శనం మరింత భక్తి వాతావరణాన్ని పెంచింది.

# నాగార్జునసాగర్‌లో ఘనంగా వరుణ యాగం...

**● సీఎంకి పూల బొకేతో స్వాగతం పలికిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య.**





**ఆగస్టు 10 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు:** రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి , రైతులు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ నాగార్జున సాగర్‌లో వరుణ యాగాన్ని ఘనంగా నిర్వహించారు. వరుణ యాగంలో పాల్గొనేందుకు నాగార్జునసాగర్‌కు విచ్చేసిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య పూల బొకే అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో బయలు దేరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాగార్జున సాగర్‌లోని విజయ్ విహార్ టూరిజం గెస్ట్‌హౌస్ ప్రాంగణానికి చేరు కున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ముఖ్య మంత్రిని సాదరంగా ఆహ్వానించారు. విజయ్ విహార్ టూరిజం గెస్ట్‌హౌస్ ప్రాంగణంలో యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అర్చకులు , వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించిన వరుణ యాగంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వరుణ యాగంలో 108 మంది రుత్వికులు , 11 హోమ గుండాలతో వేద మంత్రోచ్ఛారణల మధ్య యాగ కార్యక్రమాలను నిర్వహించారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి , కృష్ణా , గోదావరి పరీ వాహక ప్రాంతాల్లో నీటి వనరులు పుష్కలంగా ఉండాలని , పంటలు సమృద్ధిగా పండాలని , రైతులు ఆనందంగా , సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షిస్తూ ఈ యాగాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం , రైతుల అభివృద్ధి , పంటలకు అనుకూలమైన వర్షాలు కురవాలని కోరుకుంటూ నిర్వహించిన వరుణ యాగం అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని , రైతులకు సాగునీరు సమృద్ధిగా లభించి పంటలు పండాలని ఆకాంక్షించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఆయనకు స్వాగతం పలికి , వరుణ యాగ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం లభించడం సంతోషంగా ఉందని బీర్ల అయిలయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

# సీనియర్ జర్నలిస్ట్ కుటుంబానికి పూర్వ విద్యార్థుల పరామర్శ



**ఆత్మకూర్.10, ఆగస్టు (ప్రజావాణి) ఆత్మకూరు :** సీనియర్ జర్నలిస్ట్ సముద్రాల విజేందర్,తండ్రి మొగిలి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా 1986 ఎస్ ఎస్ సి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు సోమవారం విజేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించి మొగిలి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. అలాగే నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర జిల్లా నాయకులు సందర్శించి విజేందర్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. విజేందర్ కుటుంబానికి అండగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వెల్దెండ్ల లక్ష్మణ్, కొండ బత్తుల వేణుగోపాల్,జి దామోదర్,బీరం రాజిరెడ్డి,కొత్త కర్నాకర్ రెడ్డి,తోట చంద్రశేఖర్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు సింగారం శ్యామ్, యాదగిరి గురుమూర్తి, శ్రీరాముల సుదర్శన్, జంపాల ప్రభాకర్,శ్రీరాముల వీరస్వామి, మొగిలిచర్ల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సుండిపెంటను విస్మరిస్తున్న ఏపీఎస్ఆర్టీసీ బస్సుల అడ్డగింపు

**● ప్రయాణికులను అడవిలో వదిలేయడం దారుణం:**



**నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు ఆగస్టు 10( ప్రజావాణి న్యూస్** )ఏఐటీయూసీ, సీపీఐ ఆగ్రహం పద్ధతి మార్చుకోకపోతే ప్రజలతో కలిసి భారీ ఆందోళన: కె. నాగిరెడ్డి హెచ్చరిక సుండిపెంట,వివిధ ప్రాంతాల నుండి శ్రీశైలం వెళ్లే ఏపీఎస్ఆర్టీసీ బస్సులు మండల కేంద్రమైన సుండిపెంటలోకి రాకుండా నేరుగా వెళ్లిపోవడాన్ని నిరసిస్తూ ఏఐటీయూసీ, సీపీఐ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడ, కర్నూలు, ఒంగోలు, మార్కాపురం తదితర ప్రాంతాల నుండి వచ్చే బస్సులు సుండిపెంటకు వచ్చే ప్రయాణికులను వృద్ధులు, మహిళలు అని కూడా చూడకుండా నిర్దాక్షిణ్యంగా అటవీ ప్రాంతమైన ముఖద్వారం వద్ద దించివేసి శ్రీశైలం వెళ్లిపోతున్నాయి.దీనిని తీవ్రంగా పరిగణించిన ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కె. నాగిరెడ్డి, సీపీఐ కార్యదర్శి పి. పులిరాజు ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 6:30 గంటలకే సుమారు 25 మంది నాయకులు, కార్యకర్తలు ముఖద్వారం వద్దకు చేరుకున్నారు. నేరుగా శ్రీశైలం వెళ్తున్న పలు డిపోలకు చెందిన ఆర్టీసీ బస్సులను అడ్డగించి, వాటిని సుండిపెంట మీదుగా వెళ్లేలా చేశారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కె. నాగిరెడ్డి మాట్లాడుతూ.. సుమారు 30,000 జనాభా నివసిస్తున్న సుండిపెంట గ్రామ ప్రజలకు ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి ఏపీఎస్ఆర్టీసీ బస్సులు మాత్రమే ఏకైక మార్గమన్నారు. అయితే, అటు శ్రీశైలం వెళ్లే బస్సులు కానీ, ఇటు శ్రీశైలం నుండి తిరుగు ప్రయాణంలో వచ్చే బస్సులు కానీ సుండిపెంటలోకి రాకుండా ముఖద్వారం మీదుగా నేరుగా వెళ్లిపోవడం పట్ల ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బస్సులు గ్రామంలోకి రాకపోవడం వల్ల ముఖ్యమైన పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు, అనారోగ్య సమస్యలతో బయటి ప్రాంతాల ఆసుపత్రులకు వెళ్లే రోగులు, వివిధ పనుల నిమిత్తం ప్రయాణించే సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన మండిపడ్డారు. డిమాండ్లు & హెచ్చరిక:ఏపీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులు మరియు అన్ని డిపోల మేనేజర్లు వెంటనే స్పందించి, బస్సులన్నీ తప్పనిసరిగా సుండిపెంట మీదుగానే వెళ్లేలా తమ డ్రైవర్లు, కండక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రయాణికులను ముఖద్వారం వద్ద వదిలేసే ఈ సమస్య ఇలాగే కొనసాగితే, సుండిపెంట గ్రామ ప్రజలందరినీ ఏకం చేసి ముఖద్వారం వద్ద భారీ స్థాయి నిరసన కార్యక్రమం చేపడతామని ఉన్నతాధికారులను హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఏఐటీయూసీ, సీపీఐ నాయకులు, కార్యకర్తలు సుమారు 25 మంది పాల్గొన్నారు

# తీజ్ వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 10 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** చర్లపల్లి డివిజన్ పరిధిలోని మారుతి కాలని చక్రిపురం ప్రాంతంలో నిర్వహించిన తీజ్ వేడుకల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు, యువత నిర్వహించిన తీజ్ వేడుకల్లో ఎమ్మెల్యే ఉత్సాహంగా పాల్గొని వారితో కలిసి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. సంప్రదాయాలు, సంస్కృతిని ప్రతిబింబించే ఇలాంటి పండుగలను ప్రతి ఒక్కరూ ఐక్యత, సోదరభావంతో నిర్వహించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. తీజ్ పండుగ సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నేమూరి మహేష్ గౌడ్ ,మహేందర్, శ్రీశైలం, ప్రసాద్ రెడ్డి, సుధాకర్, శ్రీను, వెంకటేష్, శ్రీకాంత్, రవి. పార్టీ నాయకులు కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# బోరు బావి తవ్వకానికి భూమి పూజ



ప్రజావాణి/ఎల్లారెడ్డిపేట : మండల కేంద్రంలోని నాలుగో వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఎద్దడి నివారణ కోసం సర్పంచ్ ఎలగందుల నరసింహులు సోమవారం భూమి పూజ చేశారు ప్రజలకు తాగునీటి ఇబ్బంది ఎక్కడ ఉన్నా తమకు తెలియజేయాలని తక్షణమే తాగునీటి అవసరాలు తీరుస్తామని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బంధారపు బాల్రెడ్డి వార్డు సభ్యులు లింగాపురం ఆంజనేయులు మేగి మంజుల రామచంద్రం చెన్నయ్య, అంతర్పుల గోపాల్ రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి నరసయ్య గంటా అంజయ్య , శ్రీరామ్ లక్ష్మి పాలకుర్తి లక్ష్మి దుబ్బ అంజవ్వ తో పాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధిష్ఠానం నాయకుల ఆశీర్వాదం పొందిన కొందుర్గ్ నాయకులు



షాద్ నగర్ ప్రజావాణిఆగస్టు 10: నూతనంగా బాధ్యతలు చేపట్టిన కొందుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోగిరి పురుషోత్తం రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్ తుమ్మలపల్లి జితేందర్ రెడ్డిలు సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లా వంశీచంద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చల్లా వంశీచంద్ రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. గతంలో తనతో కలిసి ఎన్ఎస్‌యూఐ, యువజన కాంగ్రెస్‌లో పనిచేసిన ఇద్దరికీ పార్టీతో పాటు ప్రభుత్వంలో సముచిత స్థానం లభించడం సంతోషకరమైన విషయమని ఆయన అన్నారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిర్ణయానికి అనుగుణంగా పనిచేస్తామని పురుషోత్తం రెడ్డి, జితేందర్ రెడ్డిలు తెలిపారు. తమకు అప్పగించిన పదవులకు పూర్తి స్థాయిలో న్యాయం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

# కార్మిక వర్గం పట్ల కేంద్ర మొండి వైఖరి విడనాడాలి

- వామపక్ష కార్మిక సంఘాల నేతలు




ప్రజావాణి,నెల్లికుదురు: కార్మిక,కర్షక, ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వం తన మొండి వైఖరి వెంటనే విడనాడాలని వామపక్ష కార్మిక సంఘాల నేతలు అన్నారు. జైలు బరో పురస్కరించుకుని రైతు సంఘం,సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నెల్లికుదురు మండల కేంద్రంలో బారి ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సేంటరులో రాస్తారోకో నిర్వహించారు అనంతరం, రైతు సంఘం,సిఐటియు నేతలు గునిగంటి రాజన్న, ఇసంపల్లి సైదులు, పెరుమాండ్ల బాబు గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కొడ్స్ ను రద్దు చేయాలని,మూడు రైతు నల్ల చట్టాలను రద్దు చేయాలన్నారు. వ్యవసాయ కూలీలు పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని మార్చి వి బి జి రామ్ జి పథకాన్ని తీసుకువచ్చారని, వెంటనే దీనిని రద్దు చేసి ఉపాధి హామీని కొనసాగించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగంలో ఉచితాలను తీసేవేసే జీవోలు వెంటనే రద్దు చేయాలన్నారు. బిజెపి తీసుకొచ్చిన కార్మిక కర్షక రైతు ప్రజా వ్యతిరేక చట్టాలని తక్షణమే రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి,ఆశ,జి పి కార్మికులు,పాఠశాలల శానిటేషన్ వర్కర్స్,ఐకెపివివో ఏలు,వ్యవసాయ కార్మికులు,రైతులు,వివిధ రంగాల కార్మికులు ఆదిలక్ష్మి, వీరలక్ష్మి,తొట్ల వెంకటలక్ష్మి, వెంకటమ్మ,విజయ, వెంకన్న,,కౌసల్య, హనుమంతు,ఐలమ్మ,ముత్తయ్య,బాణాల యాకయ్య,తోట నరసయ్య,సత్యనారాయణ,బిక్షపతి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం జన్మదినవేడుకలు

- వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్ ప్రజావాణి ఆగస్టు 10: రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం జన్మదిన వేడుకలు సోమవారం ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై అగ్గనూరు విశ్వంను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. అగ్గనూరు విశ్వంపై భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, 24వ వార్డు కౌన్సిలర్ అగ్గనూరు విశాల విశ్వం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, సీనియర్ నాయకుడు చెంది తిరుపతి రెడ్డి, గిరిజన ఆదివాసీ రాష్ట్ర కోఆర్డినేటర్ రఘు నాయక్, బాలరాజు గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం, రఘుమారెడ్డి, గోపాల్, ముబారక్ అలీ ఖాన్, సయ్యద్ ఖదీర్, చందూలాల్, జాంగారి రవి, కత్తి చంద్రశేఖరప్ప,

# కేంద్ర వైఫల్యాలపై సీపీఐ జన సమరం

- చెన్నారావుపేటకు చేరనున్న జిల్లా పాదయాత్ర



చెన్నారావుపేట ఆగస్టు 10 ప్రజావాణి :కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక పాలనను నిరసిస్తూ సీపీఐ వరంగల్ జిల్లా కమిటీ తలపెట్టిన పాదయాత్ర ఈనెల 11నా నర్సంపేట మీదుగా చెన్నారావుపేటకు చేరుకోనుంది.?ఆగస్టు 9న ప్రారంభమైన ఈ పాదయాత్ర 14వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా సాగనుంది. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి పత్తి అనంతరెడ్డి మాట్లాడుతూ.. పెరిగిన ధరలను అరికట్టాలని, యువతకు ఉద్యోగాలు కల్పించాలని, పంటలకు మద్దతు ధరకు చట్టబద్ధత తెచ్చి, బ్యాలెట్ పేపర్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.?జిల్లా పాదయాత్ర అనంతరం సెప్టెంబర్ 1న నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. చెన్నారావుపేటకు చేరుకోనున్న పాదయాత్రకు ప్రజలు, కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘన స్వాగతం పలకాలని సీపీఐ సహాయ కార్యదర్శి నర్సింహ, రైతు సంఘం కార్యదర్శి రాంచంద్రు విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్రమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఘన స్వాగతం



ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆగస్టు 10 (ప్రజావాణి న్యూస్) నాగార్జునసాగర్‌లో నిర్వహిస్తున్న వరుణయాగానికి బయలుదేరిన తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి ఇబ్రహీంపట్నం చౌరస్తాలో పీసీసీ సభ్యుడు ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన పలు ముఖ్యమైన సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు ముఖ్యంగా ఇబ్రహీంపట్నం ఖానాపూర్ గేట్ నుండి గురునానక్ కాలేజీ మీదుగా మాల్ వరకు సెంట్రల్ లైటింగ్ డి వైడర్‌తో కూడిన ఫోర్‌లైన్ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని మర్రి నిరంజన్ రెడ్డి, ఏసీపీ కెపివి రాజు మంత్రి ని కోరారు. ఈ రహదారి ద్వారా ప్రతిరోజూ వ్యాపారస్తులు, ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు, కూలీలు, తదితర వేలాది మంది హైదరాబాద్ వైపు ప్ర యాణిస్తుండటంతో రహదారిపై ట్రాఫిక్ రద్దీ రోజు రోజుకూ పెరుగుతోందని అదే సమయంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నిన్న తక్కలపల్లి వార్డు మెంబర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం అత్యంత బాధాకరమని ప్రజల భద్రతను దృష్టి లో ఉంచుకుని ఫోర్‌లైన్ రోడ్డు పనులను సెంట్రల్ లైటింగ్‌తో కలిపి తక్షణమే ప్రారంభించాల్సిన అవసరం ఉందని మర్రి నిరంజన్ రెడ్డి మంత్రి ని కోరారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకం కార్మికులు వంట సిబ్బందికి గ్యాస్ సిలిండర్లు అందించాలని కోరారు. దీనిపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెంటనే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి గ్యాస్ సిలిండర్లు అందించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని రోడ్ల అభివృద్ధి కోసం హెచ్ ఏ ఎం పథకం ద్వారా నిధులు కేటాయించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజల తరఫున మర్రి నిరంజన్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారుల గుర్తింపును వేగవంతం చేయండి...!

- మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొస్తాం
- పిడమర్తి రవి డాక్టర్ కె.వి కృష్ణారావు



ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి రెండు తరాల తెలంగాణ ఉద్యమాకారులను సుమారుగా లక్ష మందిని గుర్తించండి కాంగ్రెస్ మళ్ళీ గెలుస్తుందని , అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారుల గుర్తింపును వేగవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారులు డాక్టర్ పిడమర్తి రవి , డాక్టర్ కె.వి కృష్ణారావు అన్నారు . చిన్నారి హాస్పిటల్ డైరెక్టర్ ఆఫీస్ లో రెండు తరాల తెలంగాణ ఉద్యమకారుల అపూర్వ సమ్మేళనం కరపత్రాన్ని జమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి , తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ కె.వి కృష్ణారావు మరియు మిగతా నాయకులతో కలిసి ఆవిష్కరించారు . తెలంగాణ రాష్ట్రంలో అమరవీరుల కుటుంబాలు ఉద్యమంలో గాయపడిన వారు ఆగిపోయింది జైలుకుపోయిన వారు ఉద్యమం నడిపిన వారు సంఘాలు ఏర్పాటు చేసిన వాళ్లు అందరిని కలిపి లక్ష మందిని గుర్తించాలని వారికి 250 చదరపు గజాల స్థలం మరియు పెన్షన్ , గుర్తింపు కార్డులు ఇవ్వాలని పిడమర్తి రవి కోరారు . సెప్టెంబర్ 16న హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగే అపూర్వ సమ్మేళనానికి 1969 - 2009 ఉద్యమకారులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు దేవి రెడ్డి విజయ్ మట్టి గురుమూర్తి , జిల్లా విజయ్ రాకేష్ , భూక్య హరినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు కార్మికులు తిరగబడితే ప్రభుత్వానికి పతనం తప్పదు

- సిపిఎం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జాతీయ రహదారి దిగ్బంధనం..
- సిఐటియు జిల్లా సహాయ కా ర్యదర్శి సోమ మల్లారెడ్డి.



ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజావాణి):-రైతులు కార్మికుల తిరగబడితే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి పతనం తప్పదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సోమ మల్లారెడ్డి హెచ్చరించారు. సోమవారం గోవిందరావుపేట కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అన్సరిస్తున్న కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అఖిలభారత సంయుక్త సంఘాల జైల్ బరో పిలుపులో భాగంగా సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం ఆధ్వర్యంలో గోవిందరావుపేట మండల కేంద్రం లోని జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రాకపోకలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. అనంతరం మల్లారెడ్డి రైతు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని ఆరోపించారు . కార్మిక హక్కులను కాలరాస్తూ ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలకు పోడగించిందని అన్నారు. కనీస వేతన చట్టాన్ని తుంగలో తొక్కారని విమర్శించారు ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. .దీని ద్వారా కార్మికులకి సంఘం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు లేకుండా చేస్తున్నారని విమర్శించారు. అంబానీ ఆదానీలకు లక్షల కోట్ల దోచిపెట్టె జేబు సంస్థలు బిజెపి ప్రభుత్వం మారిందని విమర్శించారు. జీరో టారిఫ్ తో అమెరికాతో చేసుకున్న వ్యవసాయ దిగుమతి ఒప్పందాలు వలన భారత రైతాంగానికి తీరని నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే కేంద్ర ప్రభుత్వ విధానం వలన రైతాంగం తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని అన్నారు. గ్రామీణ పేదలకు ఎంతో ఉపయో గంగా ఉండే ఉపాధి పథకాన్ని రద్దుచేసి విబిజీ రామ్ బిల్లును తీసుకురావడం వలన పేద ప్రజలు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. వెంటనే విబిజి రాంజీ చట్టాన్ని రద్దుచేసి దాన్ని స్థానంలో పాత ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పొదిల్లా చిట్టిబాబు, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తీగల ఆగిరెడ్డి ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి గొంది రాజేష్ కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల మురళి, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల నాయకులు ధనలక్ష్మి ,భాగ్య లక్ష్మి పి సరిత అరుంధతి పద్మావతి గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి గరుగు ఐలయ్య, గిరిజన సంఘం మండల అధ్యక్షుడు కొట్టె కృష్ణారావు, కడారి నాగరాజు పల్లపు రాజు గుండు రామస్వామి గుండు లెనిన్ కాప కోటేశ్వరరావు, కన్నోజు సదానందం, మోటెం సాంబయ్య, జంపాల అనిల్, పురుషోత్తం రెడ్డి,అశోక్, బ్రహ్మచారి, సువర్ణ ,సులోచన,శ్రీనివాస్ రెడ్డి,కొమ్ము రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య ప్రజలపై పన్నుల భారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వం...

- బి.విజయ సారథి సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి...






లమహబూబాబాద్ జిల్లా బ్యూరో, ఆగష్టు 10(ప్రజా వాణి) కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజలపై అధిక పన్నుల భారం మోపుతూ ఇబ్బందులకు గురి చేస్తూ, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా వ్యవహరిస్తుందని సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి అన్నారు. సోమవారం గార్ల మండల పరిధిలోని ముత్తితండా,మర్రిగూడెం గ్రామాలలో సిపిఐ నూతన శాఖ సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై ఆగష్టు 6 నుండి 14 వరకు దేశవ్యాప్తంగా పాదయాత్రలు,ప్రచార యాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా అభివృద్ధి, ఉపాధి,సంక్షేమం, సుపరిపాలన,మెరుగైన భవిష్యత్తును అందిస్తామని వాగ్దానం చేసింది కానీ దానికి బదులుగా దేశంలో నేడు పెరుగుతున్న నిరుద్యోగం భరించలేని ద్రవ్యోల్బణం,ధరల పెరుగుదల విస్తరిస్తున్న అసమానతలు బలహీనపడుతున్న గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుషించుకుపోతున్న ప్రజాస్వామ్యం, పెరుగుతున్న సామాజిక ఉద్రిక్తలను ఎదుర్కొంటుందని అన్నారు. యువత పోటీ పరీక్షల కోసం ఏళ్ల తరబడి సన్నద్ధమవుతుంటే నియామకాలు ఆలస్యం కావడం,రద్దు కావడం లేదా వరుస పేపర్ లీకేజీల వల్ల పక్క దారి పట్టడం వంటివి జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలు భర్తీ కాకుండా అలాగే ఉండిపోతుంటే శాశ్వత సురక్షితమైన ఉద్యోగాల స్థానంలో ఒప్పంద కాంట్రాక్టు ఉద్యోగాలు వచ్చి చేరుతున్నాయన్నారు. చదువుకున్న యువత చేతిలో డిగ్రీలు ఉన్నప్పటికీ వారి ఆకాంక్షలను తగ్గ అవకాశాలు లభించకపోవడంతో ఒక పరీక్ష నుండి మరో పరీక్షకు తిరుగుతూనే ఉన్నారన్నారు. చదువు తమ పిల్లల భవిష్యత్తును సురక్షితం చేస్తుందని ఆశతో కుటుంబాలు తమ పొదుపు మొత్తాన్ని పెట్టుబడిగా పెడుతున్నాయి కానీ దానికి బదులుగా లెక్క లేనంత మంది భారతీయ యువత తీవ్ర నిరాశకు గురవుతూ నిరుద్యోగులుగా మారుతూ తమ రేపటి భవిష్యత్తు గురించి దినస్థితితో మిగిలిపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్,మండల కార్యదర్శి జంపాల వెంకన్న, నాయకులు భూక్య హరినాయక్,రాగం రమేష్, మెదరమెట్ల గిరిప్రసాద్, కృష్ణమూర్తి, మాగంలోకేష్, భూక్య పుల్ సింగ్, మంగీలాల్, లక్ష్మి,సొమ్లు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారం గ్రామపంచాయతీలో పారిశుద్ధ్యం, సిబ్బంది సమయపాలనపై గ్రామస్తుల ఆవేదన

**ప్రజావాణి -- ఖానాపూర్ నియోజకవర్గం**జన్నారం మండలం ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలో గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామ సర్పంచ్ ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం గ్రామ సర్పంచ్‌కు లేదా గ్రామపంచాయతీ సిబ్బందికి ఫోన్ చేసినప్పుడు ఫోన్‌ను తక్షణమే లిఫ్ట్ చేసి ప్రజలతో మాట్లాడి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. సర్పంచ్ గారు గ్రామపంచాయతీ కార్యాలయంలో లేని సమయంలో కూడా ప్రజలు ఫోన్ ద్వారా సంప్రదించినప్పుడు స్పందించి వారి సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.అదేవిధంగా గ్రామపంచాయతీలో పనిచేసే సిబ్బంది సమయపాలన పాటించడం లేదని, గ్రామపంచాయతీ కార్యాలయంలో సిబ్బంది హాజరు మరియు సమయపాలనకు సంబంధించిన సరైన విధానం కనిపించడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.గ్రామపంచాయతీ పరిధిలో రోడ్లపై పేరుకుపోయిన చెత్తాచెదారం, ఇతర పారిశుద్ధ్య సమస్యలను ఎప్పటికప్పుడు తొలగించాల్సి ఉన్నప్పటికీ, వాటిని సమయానికి తొలగించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించే పనుల రికార్డులు, గ్రామపంచాయతీ రిజిస్టర్లు, సిబ్బంది హాజరు రికార్డులు మరియు ఇతర సంబంధిత రికార్డులను అధికారులు పరిశీలించి, గ్రామపంచాయతీ పరిపాలన సక్రమంగా జరుగుతున్నదా లేదా అనే విషయంపై సమగ్రంగా తనిఖీ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.అదేవిధంగా గ్రామపంచాయతీ పరిధిలో ఉదయం మరియు సాయంత్రం సమయానికి మంచినీటి నల్లాల ద్వారా నీరు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. తాగునీటి సరఫరాలో సమయపాలన పాటించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామపంచాయతీ పరిధిలో విద్యుత్ వీధి దీపాలు (స్ట్రీట్ లైట్లు) సక్రమంగా పనిచేసేలా, పనిచేయని విద్యుత్ దీపాలను వెంటనే మరమ్మతు చేసి, రాత్రి వేళల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.ప్రజల సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యలను వెంటనే పరిష్కరించి చెత్తాచెదారాన్ని తక్షణమే తొలగించేలా ఆదేశాలు ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు.గ్రామపంచాయతీ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై ఉన్నతాధికారులు విచారణ జరిపి, బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించని వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్ గారు మరియు సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ధర్మారం గ్రామపంచాయతీపై ప్రత్యేకంగా దృష్టి సారించి, ప్రజలకు మెరుగైన గ్రామపంచాయతీ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.
ఈ సమస్యలపై సంబంధిత ఏవో గారు కూడా తక్షణమే స్పందించి, ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ వీధి దీపాలు మరియు గ్రామపంచాయతీ సేవలు సక్రమంగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మండల స్థాయిలో ప్రజావాణీ కీ శ్రీకారం

- **ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదిక: కాంగ్రెస్ పార్టీ 66వ డివిజన్ అధ్యక్షుడు గొర్రె కిరణ్ కుమార్**



**హసన్ పర్తి ఆగస్టు 10:** ప్రజల సమస్యలను మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపడుతున్న 'ప్రజావాణి' కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ 66వ డివిజన్ అధ్యక్షుడు గొర్రె కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఆయన తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) కార్యాలయంలో ప్రజావాణీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు మండల పరిధిలోని 23 ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు ఒకే చోట అందుబాటులో ఉండి, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతారని తెలిపారు. ప్రజలు సమర్పించే ప్రతి అర్జీని అధికారిక ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేసి, వెంటనే కంప్లైంట్ రసీదు అందజేస్తారని వివరించారు.దీంతో చిన్నచిన్న సమస్యల కోసం జిల్లా కేంద్రాలు లేదా హైదరాబాద్ వరకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని, గ్రామాలు, మండలాల స్థాయిలోనే ప్రజలకు సత్వర పరిష్కారం లభిస్తుందని గొర్రె కిరణ్ కుమార్ తెలిపారు. ప్రజాపాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు.ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణీ కు ప్రజలు హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని 66వ డివిజన్ అధ్యక్షుడు గొర్రె కిరణ్ కుమార్ కోరారు.

# నేలకొండపల్లి మండలంలో ఎన్ఎస్పి అధికారులు ఉన్నారా...?

- పర్యవేక్షణ కరువు...! సమస్యల దరువు...?
- బీసీ కాలనీ వాసుల గోడు పట్టించుకోని యంత్రాంగాలు..?
- కలెక్టర్ కే ఫిర్యాదు చేస్తారా...! అంటూ పండ్ల చెట్లు తొలగింపు..?
- కాల్వకట్లపై ఉన్న ఆక్రమణలు తొలగించని అధికారులు...?

**మన ప్రజావాణి వార్త కథనానికి స్పందన...!**







**నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి ఆగస్ట్ 10 సోమవారం** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మేజర్ పంచాయతీలోని బీసీ కాలనీలోని 14వ వార్డు చెరువు మాదారం మేజర్ కాలువ పక్కన ఉన్న కొంత మంది ఇటీవల జిల్లా కలెక్టర్కు ప్రజావాణి గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. అనంతరం మన ప్రజావాణి తెలుగు దినపత్రిక పలు కథనాలు అందించడంతో హడావుడి చేసిన ఎన్ఎస్పి పంచాయతీ అధికారులు కలెక్టర్కు ఫిర్యాదు చేసిన వారి పండ్ల చెట్లను ఇతర పూల మొక్కలను తొలగించారు. కానీ రోజులు గడుస్తున్నప్పటికీ కాల్వకట్లకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలు తొలగించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు విమర్శలు ఆరోపణలు జోరుగా ఉన్నాయి. బోదుల బండ రోడ్డు సమీపము నుండి బీసీ కాలనీ వైపు కాలువ కట్ట కొన్నిచోట్ల ఆక్రమణలకు గురై చెత్తాచెదారంతో పాటు దుర్వాసన వెదజల్లుతోందని పలువురు స్థానికులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఇటీవల నామమాత్రంగా స్పందించిన పంచాయతీ అధికారులు పెంట కుప్పలను తొలగించి చేతులు దులుపుకున్నట్లు ఆరోపణలు విమర్శలు ఉన్నాయి. ఈ విషయంపై ఎన్ఎస్పీ అధికారులు వివరాలు సేకరించారట ఆ తర్వాత నెమ్మదిగా ఆక్రమణలు తొలగిస్తామంటూ కలెక్టర్కు ఫిర్యాదు చేసిన కొంతమంది పండ్ల చెట్లను పూల మొక్కలను తొలగించడం విశేషం. కాగా ఇటీవల ఓ చింత చెట్టుపై పక్షులు చేరి పెంట వాసనతో ఇబ్బందులు పడుతున్నట్లు ఎన్ఎస్పి అధికారులకు కొందరు దరఖాస్తు చేసినట్లు సమాచారం.పత్రికలో వార్తా కథనాలు రాగానే హడావుడి చేసే అధికారులు ఆ తర్వాత యధావిధిగా పర్యవేక్షణ లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో బీసీ కాలనీవాసులు అసహనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు స్పందించి బీసీ కాలనీలో ప్రజలకు ఇబ్బందిగా ఉన్నటువంటి సమస్యలను తొలగించాలని పలువురు స్థానికులు బాధితులు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఇనుగుర్తి నూతన ఎస్సై'నరేష్'బాధ్యతలు స్వీకరణ



**ప్రజావాణి,ఇనుగుర్తి:** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్సైగా పి.నరేష్ బదిలీపై వచ్చారు. స్థానిక పోలీస్ స్టేషన్లో సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్సై నరేష్ ఇనుగుర్తి మండలానికి బదిలీ అయ్యేంతవరకు కేసముద్రం మండల ఎస్సై-2 గా విధులు నిర్వర్తించారు. కొత్తగా ఏర్పడిన ఇనుగుర్తి మండలం లో పోలీస్ స్టేషన్ ఏర్పడిన నాటి నుంచి విధులు నిర్వర్తించిన గంగారపు కరుణాకర్ పక్క మండలం నెల్లికుదురు ఎస్సైగా బదిలీ అయ్యారు.పోలీస్ శాఖ సాధారణ బదిలీల్లో భాగంగా సంబంధిత ట్రాన్స్ఫర్లు జరిగాయి. ఈ సందర్భంగా నూతన ఎస్సై నరేష్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు. తమ సమస్యలపై ఎవరైనా నిర్భయంగా పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదులు చేసుకోవచ్చని,ఎవరి మధ్య వర్తిత్వం, పైరవీలు అవసరం లేకుండా నేరుగా రావచ్చని తెలిపారు.

# బిజెపిలో చేరిన చీకటి వెంకన్న



**చెన్నారావుపేట ఆగస్టు 10 ప్రజావాణి** మండల కేంద్రంలోని ?లింగగిరి గ్రామానికి చెందిన చీకటి వెంకన్న,బిజెపి జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మండల అధ్యక్షుడు దామెరప్పుల శేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వెంకన్నకు జిల్లా అధ్యక్షుడు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. నరేంద్ర మోదీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనేకమంది పార్టీ వైపు చూస్తున్నారని నాయకులు తెలిపారు. రాబోయే రోజుల్లో బిజెపి బలోపేతానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల బిజెపి నాయకులు, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాలతో హోరెత్తిన తిరంగా యాత్ర

- **మోటార్‌సైకిళ్లు, ట్రాక్టర్లతో భారీ ర్యాలీ**



**బెజ్జంకి,ఆగస్టు 10 (ప్రజావాణి):**దేశభక్తి ఉప్పొంగింది.. జాతీయ జెండాలు రెపరెపలాడాయి.. 'భారత్ మాతాకీ జై', 'వందే మాతరం' నినాదాలతో సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రం మార్మోగింది. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా సోమవారం బీజేపీ మండల అధ్యక్షుడు కొలిపాక రాజు ఆధ్వర్యంలో తిరంగా యాత్రను ఘనంగా నిర్వహించారు.ఈ యొక్క తిరంగా యాత్రలో యువకులు మోటార్‌సైకిళ్లపై, రైతులు ట్రాక్టర్లపై జాతీయ జెండాలను చేతబూని ఉత్సాహంగా పాల్గొన్నారు. భారీ ర్యాలీగా ముందుకు సాగుతూ దేశభక్తి నినాదాలు చేయడంతో మండల కేంద్రంలో దేశభక్తి వాతావరణం నెలకొంది. బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ దేశభక్తి ప్రతి భారతీయుడి జీవితంలో అంతర్భాగంగా ఉండాలని అన్నారు. జాతీయ జెండా దేశ గౌరవానికి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు ప్రతీక అని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.బీజేపీ మండల అధ్యక్షుడు కొలిపాక రాజు మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని అన్నారు. జాతీయ జెండా పట్ల గౌరవాన్ని, దేశం పట్ల బాధ్యతను ప్రజల్లో పెంపొందించడమే తిరంగా యాత్ర ముఖ్య ఉద్దేశమని తెలిపారు.యువత, రైతులు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొనడంతో తిరంగా యాత్ర విజయవంతంగా సాగింది. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లా జంగమ సమాజం ఆధ్వర్యంలో సదానిరంజన్ సిద్ధాంతికి ఘన సన్మానం.

- **హనుమకొండ జంగమ సమాజం అభినందనలు.**



**ఎల్కతుర్తి ప్రజావాణి న్యూస్:-**తెలంగాణ రాష్ట్ర వీరశైవ జంగమ ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీ సదానిరంజన్ సిద్ధాంతిని హనుమకొండ జంగమ సమాజం సభ్యులు ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా హనుమకొండ జంగమ సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సదానిరంజన్ సిద్ధాంతికి శాలువా కప్పి,పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఇది వీరశైవ జంగమ అర్చక పురోహితుల ఐక్యతకు, సంఘటిత శక్తికి నిదర్శనమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జంగమ సమాజం సభ్యులు మాట్లాడుతూ, సదానిరంజన్ సిద్ధాంతి అర్చక పురోహితుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ,వారి హక్కులు,సంక్షేమం,గౌరవం కోసం ముందుండాలని ఆకాంక్షించారు.రాష్ట్రంలోని వీరశైవ జంగమ ధూప దీప నైవేద్య అర్చకులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించాలని కోరారు.అర్చక పురోహితులకు దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా అందాల్సిన సంక్షేమ పథకాలు,సౌకర్యాలు, హక్కులు సమర్థవంతంగా అందేలా కృషి చేయాలని సూచించారు. జంగమ అర్చకుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు,అర్చక వృత్తి గౌరవాన్ని మరింత పెంపొందించే విధంగా సంఘాన్ని ముందుకు నడిపించాలని ఆకాంక్షించారు.సదానిరంజన్ సిద్ధాంతి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు, బాధ్యతలు చేపట్టి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జంగమ సమాజం సభ్యులు ఆకాంక్షించారు.ఆయనకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు.రాష్ట్రంలోని జంగమ అర్చక పురోహితుల సంక్షేమం కోసం చేపట్టే ప్రతి కార్యక్రమానికి హనుమకొండ జంగమ సమాజం అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జంగమ సమాజం అధ్యక్షులు గురుమూర్తి గురుదత్త, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ బాబు,మాజీ కౌన్సిలర్ శివకుమార్,మఠం రాజేష్ కుమార్,భద్ర దేవ్,చరణ్, శివప్రసాద్,మహిళా సభ్యులు ఉమాదేవి,గిరిజ తదితరులు పాల్గొని సదానిరంజన్ సిద్ధాంతిని అభినందించారు.ఈ సందర్భంగా సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘం నాయకులు,అర్చక పురోహితులు,జంగమ సమాజం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ రాష్ట్రంలోని వీరశైవ జంగమ ధూప దీప నైవేద్య అర్చకుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.అర్చక పురోహితుల ఐక్యతే సంఘం బలోపేతానికి ప్రధానమని,అందరి సహకారంతో సంఘాన్ని మరింత పటిష్టంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని సదానిరంజన్ సిద్ధాంతి పేర్కొన్నారు.

# నందీశ్వరస్వామివారికి విశేషపూజలు



**నంద్యాల జిల్లా శ్రీశైలం ఆగస్టు 10( ప్రజావాణి న్యూస్ )**త్రయోదశి సందర్భంగా దేవస్థానం నందీశ్వరస్వామి వారికి పరోక్షసేవగా విశేషార్చన జరిపించబడుతుంది.ప్రతీ మంగళవారం రోజున మరియు త్రయోదశిరోజులలో దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది.అయితే ప్రతి నెలలో కూడా త్రయోదశి రోజులలో అనగా శుద్ధ త్రయోదశి మరియు బహుళ త్రయోదశి రోజులలో భక్తులు నందీశ్వరస్వామివారి పూజను పరోక్షసేవగా జరిపించుకునే అవకాశం కూడా కల్పించబడింది. కాగా ఈ రోజు మొత్తం 32 మంది భక్తులు పరోక్షసేవగా ఈ నందీశ్వరస్వామి విశేషపూజను జరిపించుకుంటున్నారు.ఈ పరోక్షసేవలో తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి కూడా భక్తులు ఈ విశేషపూజను నిర్వహించుకుంటున్నారు. అలాగే యూ.కె నుంచి ఒక ప్రవాస భారతీయుడు కూడా ఈ విశేషపూజలను నిర్వహించుకుంటున్నారు ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతోంది.అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతోంది.ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది.వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది.కాగా త్రయోదశి రోజున జరిపించబడే నందీశ్వరస్వామివారి పరోక్షసేవకు భక్తులు ఆన్‌లైన్ ద్వారా రూ. 1,116/-లను సేవారుసుముగా చెల్లించాల్సి ఉంటుంది.
భక్తులు సేవారుసుమును www.srisailadevasthanam.org ýñ' aptemples.ap.gov.in ద్వారా చెల్లింపు చేయవచ్చు. నందీశ్వరస్వామివారి ఆరాధన వలన సంతానంలేనివారికి సంతానం కలుగుతుందని, సమస్యలు తొలగి సుఖసంతోషాలు కలుగుతాయని, ఋణబాధలు తీరుతాయని, అనారోగ్యం తొలగి ఆరోగ్యం చేకూరుతుందని, కష్టాలు నివారించబడతాయని, మానసిక ప్రశాంతత చేకూరుతుందని పండితులు పేర్కొంటున్నారు.అదేవిధంగా ఈ స్వామికి నానబెట్టినశనగలను సమర్పించడం వలన కోరిన కోరికలు నెరవేరుతాయని చెప్పబడుతోంది. అందుకే ఈ స్వామివారికి శనగలబసవన్న అనే పేరు కూడా ప్రసిద్ధంగా ఉంది.ఈ పరోక్షసేవ ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించేందుకు వీలుగా ప్రసార వివరాలు, ప్రసారాల సమయం మొదలైనవాటిని ఎప్పటికప్పుడు సేవాకర్తలకు తెలియజేయడం జరుగుతున్నది.సేవాకర్తలేకాకుండా భక్తులందరు కూడా వీటిని శ్రీశైలటి.వి / యూ ట్యూబ్ ద్వారా వీక్షించవచ్చును.
కావున భక్తులందరు కూడా ఈ పరోక్షసేవను సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నాము.ఇతర వివరములకు దేవస్థానం సమాచార కేంద్ర ఫోన్ నంబర్లు 83339 01351 / 52 / 53 లను సంప్రదించవచ్చును.

## జన హృదయాల్లో అమరుడు పెద్ది

● ఎల్లాయిగూడెంలో ఘనంగా శ్రద్ధాంజలి, మహా అన్నదానం



**చెన్నారావుపేట ఆగస్టు 10 ప్రజావాణి** తెలంగాణ నేల కోసం, నియోజకవర్గ ప్రగతి కోసం అహర్నిశలు శ్రమించిన మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమకారుడు పెద్ది సుదర్శన్ రెడ్డి జ్ఞాపకాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని బిఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఎల్లాయిగూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ది సుదర్శన్ రెడ్డి సంతాప సభ మరియు మహా అన్నదాన కార్యక్రమం ఉద్వేగభరిత వాతావరణంలో, అత్యంత ఘనంగా జరిగింది.?ముఖ్య అతిథులుగా హాజరైన మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న, ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్, నాయకులు కుండె మల్లయ్య, కొండవీటి ప్రదీప్‌లు పెద్ది చిత్రపటానికి పూలమాలలేసి భావోద్వేగంతో నివాళులర్పించారు.తెలంగాణ మలిదశ పోరాటంలో పెద్ది వహించిన పాత్ర అపూర్వమని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని నాయకులు కొనియాడారు.సభ అనంతరం నిర్వహించిన మహా అన్నదానంలో గ్రామానికి చెందిన ప్రజలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పెద్దికి అశ్రునయనాలతో శ్రద్ధాంజలి ఘటించారు.?ఈ కార్యక్రమంలో మండల యూత్ నాయకులు మంచోజు మనోజ్ కుమార్, పార్టీ అధ్యక్షుడు సాంబయ్య, నాయకులు కందికొండ విజయ్, మంద రవికుమార్, మంచోజు వెంకట్, మంద సంతోష్, వేముల రాఘవేంద్ర, ఎదురబోయిన స్వామి, సంజయ్, మహేందర్ తదితర బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ది సుదర్శన్ విగ్రహాన్ని కూల్చివేయడం సరైనది కాదు

● తక్షణమే ప్రభుత్వ ఖర్చులతో విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయాలి
● బిఆర్ఎస్ పార్టీ మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్



**చిన్నశంకరంపేట,ఆగస్టు10, మన ప్రజావాణి:** ఈరోజు వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం కేంద్రంలో దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి యొక్క విగ్రహాన్ని అక్కడి మున్సిపల్ అధికారులు అకారణంగా అక్రమంగా కూల్చివేతను తీవ్రంగా ఖండిస్తున్నాం అని చిన్న శంకరంపేట బిఆర్ఎస్ పార్టీ మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్ అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ దుర్ఘటన పూర్తిగా ప్రజాస్వామ్యానికి విరుద్ధం అని అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి యొక్క విగ్రహాన్ని ఆ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేస్తే వారి దినాలు అయిపోయిన మరుసటి రోజు నుంచే కూల్చివేతలలు సరైనవి దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని తక్షణమే ప్రభుత్వమే ముందుండి ప్రభుత్వ ఖర్చులతో వెంటనే ఆ యొక్క కూల్చి వేసిన విగ్రహాన్ని తిరిగి పునరుద్ధరించించ వలసిందిగా మరి ప్రభుత్వాన్ని అక్కడి మున్సిపల్ అధికారులను డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో ప్రజల యొక్క ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## దుబ్బ మల్లన్న ఆలయాన్ని సందర్శించిన దేవాదాయ శాఖ అధికారులు

● ఆలయ అభివృద్ధిపై పరిశీలన అధికారులకు ఘన సన్మానం
● దేవస్థానం చైర్మన్ ముద్దమల్ల రవి ఆధ్వర్యంలో



**జమ్మికుంటఆగస్టు 10 (ప్రజావాణి)** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ప్రసిద్ధ దుబ్బ మల్లన్న దేవస్థానాన్ని కరీంనగర్ దేవాదాయ శాఖ అధికారులు సందర్శించారుఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించి దేవస్థానానికి సంబంధించిన పలు అంశాలను పరిశీలించినట్లు తెలిపారు దేవాదాయ శాఖ అధికారులు దుబ్బ మల్లన్న ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా దేవస్థానం చైర్మన్ ముద్దమల్ల రవి ఆధ్వర్యంలో వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు ఆలయానికి వచ్చే భక్తులకు అవసరమైన సౌకర్యాలు దేవస్థాన అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై ఈ సందర్భంగా చర్చించినట్లు తెలిపారుఈ కార్యక్రమంలో ధర్మారం ఫస్ట్ వార్డు కౌన్సిలర్ దివ్య బిక్షపతిరెండో వార్డు కౌన్సిలర్ పోలేని శిల్ప వేణు, ఆలయ ఈఓ సుభద్ర, దేవస్థాన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారుదుబ్బ మల్లన్న దేవస్థానం అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలని స్థానికులు కోరారు

## మాజీ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి కనిపించడం లేదా?

● అవినీతి, అక్రమాలే బీజేపీ సిద్ధాంతం అని విజిత్ రావు విమర్శలు



**ప్రజావాణి న్యూస్.లక్షెట్టిపేట, ఆగస్టు 10:** మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు చేసిన అభివృద్ధి పనులు బీజేపీ నాయకులకు కనిపించడం లేదా? అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు విజిత్ రావు ప్రశ్నించారు. సోమవారం పట్టణంలోని ఐబీ విశ్రాంత భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోధ్య రామమందిరం నిర్మాణంలో జరిగిన అవినీతి బీజేపీ నాయకుల గొప్పతనాన్ని సూచిస్తుందన్నారు. వాట్సాప్ యూనివర్సిటీ, అంధ భక్తులు బీజేపీ నాయకులుగా చలామణి అవుతున్నారని ఏద్దేవా చేశారు. దేశంలో చదువు, భక్తి, ఐక్యత ఉన్నచోట బీజేపీ అధికారంలో లేదని వివరించారు.గత 30 ఏండ్లుగా నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి బీజేపీ నాయకులకు కనిపించడం లేదని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం ప్రజలను అజ్ఞానంలో ఉంచి రాజ్యమేలాలని చూస్తోందన్నారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో కోట్ల నిధులు వెచ్చించి రోడ్లు, మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేసిన ఘనత దివాకర్ రావుదేనని గుర్తు చేశారు. జిల్లా ఏర్పాటు,మెడికల్ కాలేజ్ లాంటి నిర్మాణాలు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి అని వివరించారు. అంతకుముందు మాజీ డీసీఎమ్మెస్ చైర్మన్లు మాట్లాడుతూ ఎరువులు ధరలు పెంచి రైతుల నడ్డి విరిచింది బీజేపీ ప్రభుత్వం కాదా? అని ప్రశ్నించారు. 25 ఏండ్ల కిందటి పరిస్థితిని మరచిపోయి మాట్లాడటం బీజేపీ నాయకునికే చెల్లుతుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎమ్మెస్ చైర్మన్లు తిప్పని లింగన్న, కేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య, మాజీ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ తిరుపతి, నాయకులు పురుషోత్తం, చాంద్, ప్రభాకర్, బాపు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి భావనను చాటాలని

■ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని
■ ఇల్లంతకుంట మండలకేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా హర్ ఘర్ తిరంగార్యాలీ
■ గుత్తికొండ రాంబాబు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి



**జమ్మికుంట ఆగస్టు 10 (ప్రజావాణి)**దేశభక్తిజాతీయ సమైక్యతను చాటుతూ భారతీయ జనతా పార్టీ బీజేపీ ఇల్లందకుంట మండల ప్రధాన కార్యదర్శి గుత్తికొండ రాంబాబు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో 'హర్ ఘర్ తిరంగాకార్యక్రమంలో భాగంగా ఘనంగా తిరంగా ర్యాలీనిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు కార్యకర్తలు చేతుల్లో జాతీయ జెండాలను పట్టుకుని భారత్ మాతాకీ జై వందే మాతరం అంటూ దేశభక్తి నినాదాలతో ర్యాలీ నిర్వహించారుమండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ కొనసాగింది.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు గుత్తికొండ రాంబాబు మట్ట పవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి భావనను చాటాలనిస్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారుదేశ ఐక్యత అఖండత సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని పేర్కొన్నారుహర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి తీసుకెళ్లేలా బీజేపీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారుఈకార్యక్రమంలోగుత్తికొండ రాంబాబు ఉప్పుల రమేష్, ఇంగ్లే ప్రభాకర్,మట్ట పవన్ రెడ్డి, ఏనుగు సురేందర్ రెడ్డి, తుపాకుల సతీష్, ఉప్పు దుర్గయ్య, సోమిడి సురేందర్, చింతల ఐలయ్య, సామల కర్ణాకర్ రెడ్డి, జిల్లెల శ్రీపాల్ రెడ్డి, మద్దూరి మల్లేష్,అసాలా సుధాకర్,చదువు సాయి రెడ్డి, చిట్ల శ్రీనివాస్, మురహరి గోపాల్, రావుల అశోక్,ఎలేవెని శ్రీధర్,పిట్టల రాజు బోయినిశివకృష్ణ,చిలుకరాజుతదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు

# కమలాపూర్ లో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో ఉద్రిక్తత

**ప్రజావాణి ఆగస్టు 10** కమలాపూర్ మండల్ డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మంత్రులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి పొన్నం ప్రభాకర్ మధ్య కొద్దిసేపు వాగ్దానం చోటు చేసుకోవడంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది సమావేశం ఏర్పాటు చేశారు సమావేశంలో మంత్రులు మాట్లాడుతున్న సమయంలో రాజకీయ విమర్శలు వాస్తవాలకు విరుద్ధమైన వ్యాఖ్యలు చేస్తున్నారంటూ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ అబద్దాలు చెప్పద్దు నిజాలు మాట్లాడాలని ఇది రాజకీయాలు చేయాల్సిన వేదిక కాదు ప్రజలకు వాస్తవాలు చెప్పండి అని పేర్కొన్నారు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను గత కేసీఆర్ ప్రభుత్వం హయాంలో నిర్మించాలని వాటి విషయంలో వాస్తవాలను ప్రజలకు విమర్శించాలని అన్నారు ఎమ్మెల్యే వ్యాఖ్యలతో మంత్రులు ఎమ్మెల్యే మధ్య కొద్దిసేపు వాగ్దానం జరిగింది . పరిస్థితి ఉధృతంగా మారడంతో ఈరు పార్టీల కార్యకర్తలు నినాదాలు చేస్తూ స్టేజి వైపు దూసుకు వచ్చాను పోలీసులు వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించారు టిఆర్ఎస్ కాంగ్రెస్ కార్యకర్తల నినాదాలతో కార్యక్రమ తొందర్లో కొద్దిసేపు ఉద్రత పరిస్థితి నెలకొంది పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారకుండా సమావేశాన్ని ఎక్కువసేపు కొనసాగించకుండా త్వరగా ముగించి మంత్రులు అక్కడి నుంచి వెళ్లిపోయారు





# భక్తి పారాయణంతో మార్మోగిన మహంకాళి అమ్మవారి ఆలయం...!

● బోనాల ఉత్సవాల్లో 150 మంది వైశ్య మహిళల ప్రత్యేక ఆరాధనలు.
● వేములవాడ మహంకాళి ఆలయంలో వైభవంగా బోనాల జాతర.



**//వేములవాడ// ఆగస్టు - 10 (ప్రజావాణి) ఆర్. సి. ఇంచార్జ్. తాటిపల్లి నరసింహస్వామి.**ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని వేములవాడ పట్టణంలోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న బోనాల జాతర మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.ఉత్సవాల్లో భాగంగా సోమవారం రెండో రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అమ్మవారికి విశేష అభిషేకాలు, పూజా కార్యక్రమాలు జరిపి ప్రత్యేక అలంకరణ చేశారు.అనంతరం వికాస తరంగిణి వైశ్య మహిళా బృందం ఆధ్వర్యంలో సుమారు 150 మంది మహిళలు భక్తి పారాయణం, ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు. భక్తి గీతాలు, పారాయణాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుందిబోనాల మహోత్సవాల సందర్భంగా వేములవాడతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేక పూజలు, ఆరాధనలతో భక్తుల్లో ఆధ్యాత్మిక భావం వెల్లివిరిసింది.ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మూడో రోజు అమ్మవారు శాకాంబరీ అవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని ఆలయ కమిటీ చైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు, పుర ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా మంథనిలో జైల్ భరో

**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 10, ప్రజావాణి:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం మంథని పట్టణంలో జైల్ భరో కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలో భారీ నిరసన ర్యాలీ చేపట్టి అంబేద్కర్ ప్రధాన చౌరస్తాలో అరగంట పాటు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రాస్తారోకో చేస్తున్న నాయకులు బూడిద గణేష్, ఆర్ల సందీప్, వనజారాణిలను మంథని పోలీసులు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, రైతులకు ఉచిత విద్యుత్‌కు ఇబ్బందులు కలిగించే స్మార్ట్ మీటర్లను నిలిపివేయాలని కోరారు. విత్తన చట్టం, ఆహార భద్రతలో మార్పులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.
కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను విరమించుకోకపోతే ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, ఎస్ఎఫ్ఐ, మున్సిపల్ కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## బోనమెత్తి భక్తితో కదిలిన మహిళలు

● ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల వేడుకలు

**పటాన్‌చెరు, ఆగస్టు 10 (ప్రజావాణి):** పటాన్‌చెరు నియోజకవర్గంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఎట్టయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు.డప్పుల మోతలు, భక్తిగీతాలతో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు బోనాలతో ఊరేగింపుగా తరలివెళ్లి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ వేడుకల్లో ముదిరాజ్ సంఘం నాయకులతో పాటు ఎం.డి.ఆర్. ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు, సభ్యులు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





మంగళవారం ,
ఆగస్టు 11, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ప్రారంభోత్సవ

- కేసీఆర్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందించే కార్యక్రమం
- అబద్ధాలు చెబితే ఊరుకునేది లేదునిజాలు మాట్లాడాలి రాజకీయాలు చేయొద్దుఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి
- డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రులకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విజ్ఞప్తి





**జమ్మికుంట ఆగస్టు 10 (ప్రజావాణి):**కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడు తున్న సమయంలో రాజకీయ విమర్శలువాస్తవాలకు విరుద్ధమైన వ్యాఖ్యలు చేయడంపై హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ అబద్ధాలు చెప్పొద్దునిజాలు మాట్లాడాలి ఇది రాజకీయాలు చేయాల్సిన వేదిక కాదు ప్రజలకు వాస్తవాలు చెప్పండి అని స్పష్టం చేశారుకేసీఆర్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందించే కార్యక్రమంలో రాజకీయ విమర్శలు చేయడం కంటే ప్రజలకు వాస్తవాలను వివరించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారుడబుల్ బెడ్‌రూమ్ కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలికేసీఆర్ నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ప్రారంభించడానికి వచ్చిన మంత్రులుకేవలం ప్రారంభోత్సవం చేసి వెళ్లకుండా అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా పరిష్కరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారుడబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ విద్యుత్ రోడ్ల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారుఇంకా కొన్ని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలు పూర్తికాకుండా మిగిలిపోయాయని వాటికి అవసరమైన నిధులు కేటాయించి నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని కోరారు. చిన్నచిన్న నిర్మాణ పనులు, మిగిలిపోయిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన ఆర్థిక సహాయం కూడా అందించాలనివిజ్ఞప్తిచేశారుప్రస్తుతం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందుకున్న లబ్ధిదారులకు ఇళ్లలో అవసరమైన చిన్నచిన్న పనులు చేసుకునేందుకు రూ.25 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని ఇదే వేదిక నుంచి మంత్రులను ఎమ్మెల్యే కోరారుకాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలనుఅమలుచేయాలి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కూడా వెంటనే అమలు చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారుమహిళలకు రూ.2,500 ఆర్థిక సహాయం ఆడపిల్లల వివాహాలకు కళ్యాణలక్ష్మి ద్వారా తులం బంగారంపెన్షన్ల పెంపు వంటి హామీలను ఏమయ్యాయని ప్రజలకు సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే ప్రశ్నించారుఉప్పల్ చల్లూరు మండలంగాఏర్పాటు చేయాలికమలాపూర్ మండలంలోని ఉప్పల్ ని వీణవంక మండలం లో చల్లూరు ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారుఉప్పల్ ప్రాంతంలో దాదాపు 8 వేల మంది జనాభా ఉందని మండలంగా ఏర్పాటు చేయడానికి అవసరమైన అన్ని అర్హతలు ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారుఅలాగే మంత్రి పొన్నం ప్రభాకర్ ని రవాణా శాఖ మంత్రిగా ఉన్నారుకమలాపూర్ బస్‌స్టాండ్‌కు రూ.2 కోట్లు కేటాయించాలికమలాపూర్ బస్‌స్టాండ్ నిర్మాణం కూడా పూర్తికాకుండా ఉందనిఎమ్మెల్యేతెలిపారుపొన్నం ప్రభాకర్ రవాణా శాఖ మంత్రిగా ఉన్నారు. కమలాపూర్ బస్‌స్టాండ్‌కు రూ.2 కోట్లు కేటాయించి నిర్మాణాన్ని పూర్తి చేయాలిఇది కమలాపూర్ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది ఇదే వేదిక నుంచి మిమ్మల్ని ప్రత్యేకంగా కోరుతున్నానుఅని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారుకేవలం ప్రారంభోత్సవాలు, రాజకీయ విమర్శలకే పరిమితం కాకుండా.. కమలాపూర్ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్.రెడ్డిడిమాండ్. చేశారు హుజురాబాద్ నియోజకవర్గంలో కమలాపూర్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం అవసరమైన ప్రతి సమస్యపై పోరాడుతామని, ప్రజల గొంతుకగా నిలుస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు

# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కాలనీ ఫేస్-I లో ఘనంగా బోనాల సంబరాలు:

**జవహర్‌నగర్, ఆగస్టు 10 (ప్రజావాణి ప్రతినిధి) :**చంద్రపురి కాలనీ డివిజన్-2 పరిధిలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కాలనీ ఫేస్-1 వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆషాఢ మాస బోనాల వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. కాలనీవాసులు అందరూ ఉత్సాహంగా పాలుపంచుకుని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. ఈ వేడుకల్లో భాగంగా కాలనీ మహిళలు సాంప్రదాయ వస్త్రధారణలో, తలపై బోనాలతో డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాల నడుమ ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ వేడుకల్లో కాలనీ వ్యవస్థాపకుడు మంద లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు బుడిద వెంకటేష్ ముఖ్య అతిథులుగా విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు.



ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.సి. శ్రీకాంత్ మాట్లాడుతూ...అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆషాఢ మాస బోనాలు మన తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే అత్యంత పవిత్రమైన పండుగని, ఇలాంటి వేడుకలు కాలనీవాసులందరిలో ఐక్యతను మరింత బలపరుస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు: ఎం. లక్ష్మీనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్స్: మూకర రవి, రంగుల హరికృష్ణ,ఉపాధ్యక్షులు: రంగుల శంకర్,ఆర్గనైజింగ్ సెక్రటరీలు: కోటగిరి.సంతోష్ కుమార్ కార్యదర్శులు: గరడ్ మహిపత్రావు దత్త, చిక్క రఘు, కెమ్మసరం నగేష్,సహాయ కార్యదర్శులు:కెమ్మసరం సుజాత, టి. సుజాత, సుమతి,గౌరవ సలహాదారులు: సిల్వేరి శ్రీకాంత్, కెమ్మసరం చంద్రయ్య, పండుగ సతీష్ యాదవ్,కార్యవర్గ సభ్యులు సి.హెచ్. బస్వరాజు, ఎర్ర వెంకటేష్, ఎం. వంశీ, వై. మహేందర్, చట్టు చిరంజీవి, తన్నీరు నాగరాజు, కుంచాల నవీన్ కుమార్, మిత్రా గౌతమ్, ఏ. నాగచారి, ఆర్. చిత్తారి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

- ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి శ్రీధర్ బాబు





**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 10, ప్రజావాణి:**కాటారం మండల పరిషత్ కార్యాలయంలో కాటారం, మహాదేవపూర్, మలహర్రావు, పలిమెల మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పంపిణీ చేశారు. మొత్తం 240 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఆడపిల్లల వివాహం తల్లిదండ్రులకు ఆర్థిక భారం కాకుండా కల్యాణలక్ష్మి పథకం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని పేదలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రజలకు ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని మంత్రి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరులో ఘనంగా ముదిరాజుల బోనాలు

- ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల వేడుకలు..
- భారీగా తరలివచ్చిన భక్తులు
- పాల్గొన్న బిఆర్ఎస్ నేత మాద్రి పృథ్వి రాజ్





**పటాన్‌చెరు, ఆగస్టు 10 (ప్రజావాణి):**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ వేడుకలు పటాన్‌చెరు నియోజకవర్గంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు ఎట్టయ్య నేతృత్వంలో నిర్వహించిన బోనాల వేడుకలకు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. ఉదయం నుంచే మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలను అలంకరించి, నెత్తిన బోనమెత్తుకుని ఆలయాల వైపు భక్తిశ్రద్ధలతో తరలివచ్చారు. డప్పుల మోతలు, భక్తిగీతాలు, అమ్మవారి నామస్మరణలతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. బోనాల వేడుకల్లో భాగంగా భక్తులు సంప్రదాయ పద్ధతుల్లో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొనడంతో పండుగ వాతావరణం నెలకొంది. యువకులు, చిన్నారులు సైతం ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎం.డి.ఆర్. ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. తరతరాలుగా వస్తున్న ఆచారాలను కొనసాగిస్తూ భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను నిర్వహించడం అభినందనీయమన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, ఇతర సౌకర్యాలను కల్పించారు. వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు, సభ్యులు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల వేడుకలను విజయవంతం చేశారు.

# పాపన్న జయంతి ఉత్సవాలకు.. తరలి వెళ్లిన ఐక్య గౌడ సంఘాలు.



**ప్రజావాణి,నెల్లికుదురు:** హైదరాబాదు లోని రవీంద్ర భారతిలో సోమవారం జరిగిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలకు ఐక్య గౌడ సంఘాల నాయకులు గౌడన్నలు తరలి వెళ్లారు. నెల్లికుదురు మండలం నుంచి జై గౌడ్ మండల గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, మండలాధ్యక్షులు తండ నరసయ్య గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా ఐక్య గౌడ సంఘాల నాయకులతో కలిసి మండలం నుంచి పలువురు గౌడలుసర్వాయి వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఐక్య గౌడ సంఘాల నాయకులు మాట్లాడుతూ జిల్లాలో ప్రతి గౌడ బిడ్డను ఆర్థికంగా రాజకీయంగా ఎదిగేలా కాపాడుకుంటామన్నారు. ఎమ్మెల్యే,ఎంపీపీ,జడ్పిటిసి స్థానాల్లో గౌడలకు స్థానం కల్పించాలని గౌడలు మొత్తం ఏకతాటిపై రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా నుంచి తరలి వెళ్లిన వారిలో ఐక్య సంఘాల నాయకులు గుదే వీరన్న గౌడ్,జేరిపోతుల వెంకన్నగౌడ్,పెద్ది వెంకన్నగౌడ్, కుర్ర శ్రీనివాస్ గౌడ్,గండి వీరేందర్ గౌడ్, రాజేందర్ గౌడ్, గంధసిరి వేణు గౌడ్,బూర పూర్ణచందర్ గౌడ్,బాలగని నవీన్ గౌడ్,నలమాస సాయి గౌడ్, గుదే యుగేందర్ గౌడ్,కాంచాని శంకర్ గౌడ్,బత్తిని వినోద్ గౌడ్, గండి సాయి గౌడ్,కారింగుల నగర్ గౌడ్, చలమల్ల ప్రకాష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# దళిత, గిరిజన జర్నలిస్టులందరూ సిరిసిల్లకు తరలిరావాలి

- తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న



**బీర్కూర్ /బాన్సువాడ :**తెలంగాణ రాష్ట్రంలోని దళిత, గిరిజన జర్నలిస్టులంతా ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని, నేడు రాజన్న సిరిసిల్లలోరేపు జరిగే జిల్లా మహాసభకు ప్రతీ ఒక్కరూ తరలిరావాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ దళిత, గిరిజన జర్నలిస్టుల ఆత్మగౌరవమే లక్ష్యంగా పనిచేస్తున్నదని అన్నారు. సమాజానికి నాలుగో స్తంభమైన పత్రిక, మీడియాలలో పని చేస్తున్న తమ జాతి బిడ్డలైన దళిత, గిరిజన జర్నలిస్టుల హక్కుల సాధనే తమ ప్రధాన పోరాటమని, ఆ హక్కుల సాధనలో భాగమే తమ చలో సిరిసిల్ల కార్యక్రమమని, ఈ జిల్లా మహాసభకు రాష్ట్రంలోని దళిత, గిరిజన జర్నలిస్టులంతా హాజరై విజయవంతం చేయాలని అయన కోరారు.

# పూల్లూరి మధునమ్మ కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయం

- వార్డు సభ్యులు బోయిని అనిల్ బండారి ప్రశాంత్



**జమ్మికుంట ఆగస్టు 10 (ప్రజావాణి)** కరీంనగర్.జిల్లా జమ్మికుంట మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పూల్లూరి మధునమ్మ మృతి చెందిన సందర్భంగావారి కుటుంబాన్ని పరామర్శించి అండగా నిలిచారుగ్రామ సర్పంచ్ పోల్సాని వినోద నారాయణరావు ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆపదలో ఉన్న కుటుంబాలకు గ్రామపంచాయతీ తరఫున అండగా నిలుస్తామని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బోయిని అనిల్ బండారి ప్రశాంత్ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజా గుండెల్లో పెద్ది సుదర్శన్ రెడ్డి శాశ్వత స్థానం

- భావోద్వేగాల నడుమ దశదిన నివాళి





**చెన్నారావుపేట ఆగస్టు 10 ప్రజావాణి** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దశదిన కార్యక్రమం సోమవారం మండల కేంద్రంలోని కోనాపురం గ్రామంలో అత్యంత భావోద్వేగ వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న, ఎన్నికల జక్కా అశోక్ యాదవ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, కొవ్వొత్తుల కాంతులతో ఘన నివాళులర్పించిన అనంతరం వేలాదిమందికి మహా అన్నదానం చేపట్టారు. తెలంగాణ ఉద్యమ సాధనలో పెద్ది ప్రదర్శించిన యోధానుయోధుడి పోరాట పటిమను, ప్రజా సమస్యల పరిష్కారంలో చూపిన చొరవను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు. "ఎమ్మెల్యే అన్న హోదాను పక్కనపెట్టి, సామాన్యుడిలా ప్రజల మధ్యే జీవించిన పెద్ది జ్ఞాపకాలు అమరం" అని నాయకులు కంటతడి పెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఇందూరి నర్సిరెడ్డి,మల్లన్న, కుమారస్వామి, సాంబయ్య, రాంబాబు,అనుముల జనయ్య, బానపురం రాజేందర్, బాపూరావు, పున్నం నరసయ్య, చిలువేరి చిరంజీవి, చిలువేరి నగేష్,చిలువేరు రంజిత్, డోలే రష్యా, జన్ను దేవేందర్, పసునూరి అనిల్, జ్యోతి, గంధం నాగరాజు, రాజేష్, బాబురావు, పసునూటి నవీన్,బుర్రి అనిల్, రఘు, అజయ్, లక్షణ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమంగా నిల్వ ఉంచిన టేకు కలపను స్వాధీనం చేసుకున్న ఫారెస్ట్ అధికారులు...





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగష్టు 10(ప్రజావాణి)** బయ్యారం మండలం కస్తూరి నగర్ బీట్ పరిధిలోని చుంచు బంధం తండా గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన టేకు కలపను అటవీ శాఖ అధికారులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా,అక్రమంగా నిల్వ ఉంచిన టేకు కలపను బయ్యారం ఫారెస్ట్ రేంజ్ అధికారి రవికిరణ్ ఆధ్వర్యంలో దాడులు చేసి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ ఉంచిన దుంగలను స్వాధీనం చేసుకొని సంబంధిత ఫారెస్ట్ ఇల్లందు ప్రభుత్వ డిపోకి తరలిస్తున్నట్లు తెలిపారు. అక్రమంగా నిల్వ చేసిన 1.227 క్యూబిక్ మీటర్ల టేకు కలప విలువ సుమారు రు.76,079 గా అంచనా వేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై పిఓఆర్ నెంబర్ 4931/99 కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

మంగళవారం,
ఆగస్టు 11, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు దైలీ



# కోహెడ మండలంలో అక్రమ రేషన్ బియ్యంపై పోలీసుల మెరుపు దాడులు

- గుడిసెల్లో నిల్వ చేసిన సుమారు 5 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం
- అక్రమ నిల్వలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు
- ఎస్సై పి. అభిలాష్



**కోహెడ, ఆగస్టు 10 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యంపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. నమ్మదగిన సమాచారం మేరకు కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోహెడ గ్రామ శివారులో ఉన్న చొక్కారావు ఓపెన్ ఫ్లాట్‌లోని గుడిసెల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ యొక్క తనిఖీల్లో సుమారు 5 క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యం నిల్వలు ఉన్నట్లు గుర్తించిన పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ చేసినట్లు గుర్తించిన నలుగురు వ్యక్తులపై పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కోహెడ ఎస్సై మాట్లాడుతూ.. ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేయడం, తరలించడం, విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారికి జైలు శిక్ష కూడా తప్పదని కోహెడ ఎస్సై అభిలాష్ హెచ్చరించారు.

# నారాయణపూర్ మైసమ్మ పోచమ్మల కు సంప్రదాయబద్ధంగా మొక్కులు తీర్చుకున్నారు.



- నారాయణపూర్ గ్రామ ప్రజలు
- గ్రామ పెద్దలు

**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా, ఆగస్టు10:** వికారాబాద్ మండలంలోని నారాయణపూర్ గ్రామం లో మైసమ్మ తల్లి ఆలయంలో హిందూ ఆచారాలు, సంప్రదాయాలకు అనుగుణంగా భక్తులు మొక్కులు నిర్వహించారు. నారాయణపూర్ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఆలయ సన్నిధిలో భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా యాటలు, కోళ్లను హిందూ సంప్రదాయ పద్ధతిలో కోయడం జరిగింది. తరతరాలుగా కొనసాగుతున్న ఆచారాలు, సంప్రదాయాలకు అనుగుణంగా భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకునేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తుల మనోభావాలను గౌరవిస్తూ, ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి తరలివచ్చిన భక్తులు శ్రీ మైసమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని సర్పంచ్ మరియు , ఉప సర్పంచ్ ధర్మా రెడ్డి, మరియు రాజు ప్రవీణ్ కుమార్ మరియు గ్రామ పెద్దలు, జంగయ్య, ఆకాంక్షించారు

# పేకాట స్థావరంపై జోగిపేట పోలీసుల దాడి.. ఐదుగురు అరెస్ట్



**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 10 (జోగిపేట్) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను జోగిపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. సోమవారం సాయంత్రం 5:30 గంటల సమయంలో అందిన సమాచారం మేరకు ఎస్సై గిరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది పీసీలు సంగమేశ్వర్, అరవింద్ రాథోడ్, హెచ్‌జీ సురేష్తో కలిసి మాసంపల్లి గ్రామ శివారులో ఆకస్మికంగా దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో మాసంపల్లి గ్రామానికి చెందిన నలుగురు, పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఒకరు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వారి వద్ద నుంచి రూ. 4,900 నగదు, ఐదు వాహనాలు, ఐదు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. పేకాటపై సమాచారం అందిన వెంటనే పోలీసులు దాడి చేసి నిందితులను పట్టుకోవడంతో స్థానికులు పోలీసులను అభినందించారు.

# రామంతాపూర్ లో పలు పలారం బండి కార్యక్రమం లో బండారి లక్ష్మా రెడ్డి

- ఉప్పల్ ఎమ్ ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 10 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** బోనాల పండుగ సందర్భంగా రామంత పూర్ లో నిర్వహించిన పలు పలారం బండి కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను పురస్కరించుకుని ఈసీఐఎల్ ప్రాంతంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఫలహారాల బండి

- పరమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ.. పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి





**రామచంద్రాపురం, ఆగస్టు 10 (ప్రజావాణి):** రామచంద్రాపురంలో ఫలహారాల బండి కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పటాన్‌చెరు సర్కిల్ అధ్యక్షుడు పరమేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫలహారాల బండిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రభుత్వ బడి బాగుందంటారు... మరి నాయకుల పిల్లల బడి ఏది..?

- ప్రభుత్వ విద్యపై నమ్మకం ఉంటే.. ముందుగా వారి పిల్లలే ప్రభుత్వ బడిలో చదవాలి..!
- విద్యా వ్యవస్థ మారాలంటే ప్రత్యేక చట్టం తీసుకురావాలన్న డిమాండ్.

**పెద్దపల్లి బ్యూరో, మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 10** ప్రభుత్వ పాఠశాలలు బాగుపడాలి... పేద, మధ్యతరగతి పిల్లలకు నాణ్యమైన విద్య అందాలి... ప్రభుత్వ బడుల్లో మౌలిక వసతులు మెరుగుపడాలి... విద్యార్థులకు అత్యుత్తమ భవిష్యత్తు కల్పించాలి... ఇవన్నీ ప్రభుత్వాలు, రాజకీయ నాయకులు, అధికారులు తరచూ చెప్పే మాటలు. కానీ ఒక ప్రశ్న మాత్రం సమాజాన్ని వెంటాడుతోంది. ప్రభుత్వ విద్యపై నిజంగా నమ్మకం ఉంటే... రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో ఎందుకు చదివించరు? ఇది ఏ ఒక్క పార్టీకి సంబంధించిన ప్రశ్న కాదు. ఏ ఒక్క ప్రభుత్వాన్ని ఉద్దేశించిన ప్రశ్న కూడా కాదు. యావత్ తెలుగు రాష్ట్రాల ప్రజల తరపున అడగాల్సిన ప్రశ్న.

మాటల్లో ప్రభుత్వ బడి... పిల్లల విషయంలో ప్రైవేటు బడా...?
ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నామని పాలకులు చెబుతారు. ఉపాధ్యాయులు బోధిస్తున్నారు... మౌలిక వసతులు కల్పిస్తున్నాం... డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తున్నాం... ఇంగ్లిష్ మీడియం, సాంకేతిక విద్యకు ప్రాధాన్యం ఇస్తున్నామని వివరిస్తారు. అయితే అదే వ్యవస్థను నడిపించే ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు తమ పిల్లల విషయంలో ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం చూపకపోతే, సాధారణ తల్లిదండ్రులు ఆ వ్యవస్థపై ఎలా విశ్వాసం పెంచుకుంటారు?

పిల్లలను చేర్పిస్తేనే సమస్యలు కనిపిస్తాయా...?
ఒక ఎమ్మెల్యే, మంత్రి, ఎంపీ, ప్రజాప్రతినిధి లేదా ఉన్నతాధికారి పిల్లవాడు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నాడనుకుందాం అప్పుడు ఆ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉంటే వెంటనే వారి దృష్టికి వస్తుంది. తాగునీటి సమస్య ఉంటే తెలుస్తుంది. మరుగుదొడ్లు సరిగా లేకపోతే తెలుస్తుంది.
తరగతి గదులు, ప్రయోగశాలలు, కంప్యూటర్లు, క్రీడా మైదానం వంటి సౌకర్యాల్లో లోపాలుంటే స్వయంగా అనుభవిస్తారు. అప్పుడు ఆ సమస్యలు ఫైళ్లలో ఉండవు... నిర్ణయాలు తీసుకునే వారి ఇంటి గడపకే చేరతాయి. అదే ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పెద్ద మార్పుకు కారణం కావచ్చు.




పేదల పిల్లల కోసం అనే భావన మారాలి.....
ప్రభుత్వ పాఠశాల అంటే పేదల పిల్లల బడి అనే భావన మారాల్సిన సమయం వచ్చింది. ప్రభుత్వ బడి అంటే ప్రతి పౌరుడి బడి. ప్రభుత్వ బడి అంటే నాణ్యమైన విద్యకు చిరునామా. ప్రభుత్వ బడి అంటే సామాన్యుడి హక్కు.
అమెరికా, యూరప్ వంటి దేశాల గురించి మాట్లాడేటప్పుడు అక్కడి ప్రభుత్వ విద్యా వ్యవస్థలను ఉదాహరణగా చూపించే మనం, మన రాష్ట్రాల్లో మాత్రం ప్రభుత్వ పాఠశాలలపై అదే స్థాయి నమ్మకాన్ని ఎందుకు కల్పించలేకపోతున్నామనే ప్రశ్నకు సమాధానం చెప్పాలి.

ప్రత్యేక చట్టం అవసరమా...?
విద్యా వ్యవస్థలో సమూల మార్పు తీసుకురావాలంటే ప్రభుత్వ పాఠశాలల నాణ్యత, జవాబుదారీతనం, సమాన విద్యా హక్కు చట్టం వంటి ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలనే డిమాండ్‌ను పరిశీలించాల్సిన అవసరం ఉంది.
అందులో భాగంగా....
. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులకు చట్టబద్ధ హామీ. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల నియామకం. ప్రతి పాఠశాలలో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, డిజిటల్ సౌకర్యాలు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యంపై నిరంతర మూల్యాంకనం. పాఠశాలల పనితీరుపై ప్రజలకు పారదర్శక సమాచారం. తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో పాఠశాల పర్యవేక్షణ. రాజకీయ జోక్యానికి దూరంగా విద్యా సంస్థల నిర్వహణ. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజాప్రతినిధులు, అధికారుల నుంచి ఆదర్శప్రాయమైన బాధ్యత. వంటి అంశాలను చట్టంలో పొందుపరచడంపై విస్తృత చర్చ జరగాలి. పిల్లల చదువుతో నాయకుల బాధ్యత ముడిపడాలి.
రాజకీయ నాయకులు, అధికారులు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలనే ఆలోచనను కేవలం విమర్శగా చూడకూడదు. అది జవాబుదారీతనానికి ప్రతీకగా చూడాలి. తాము ప్రజలకు అందిస్తున్న విద్యా వ్యవస్థను తమ పిల్లలకు కూడా అందించగలిగితేనే ఆ వ్యవస్థపై వారికి సంపూర్ణ విశ్వాసం ఉందని ప్రజలు భావిస్తారు. అయితే, పిల్లలను తప్పనిసరిగా ఒకే పాఠశాలలో చేర్పించడం వంటి నిబంధనలు వ్యక్తిగత హక్కులు, రాజ్యాంగపరమైన అంశాలకు లోబడి ఉండాల్సిన అవసరం ఉంది. అందుకే దీనిపై భావోద్వేగ నిర్ణయాలకంటే చట్టపరమైన, విధానపరమైన, ప్రజా చర్చ అవసరం. మార్పు పాఠశాల గేటు దగ్గరే మొదలవ్వాలి.
ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల భవిష్యత్తు కూడా రాజకీయ నాయకుల పిల్లల భవిష్యత్తుతో సమానంగా విలువైనదే. ఒక పేద తల్లి తన బిడ్డను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించినప్పుడు నా బిడ్డకు కూడా మంచి విద్యే అందుతుంది.. అనే నమ్మకం కలగాలి. ఆ నమ్మకం మాటలతో రాదు.
నాణ్యతతో వస్తుంది. జవాబుదారీతనంతో వస్తుంది. నాయకత్వం ఆదర్శంగా నిలబడితే వస్తుంది. ప్రభుత్వ పాఠశాలలను మార్చాలని నిజంగా సంకల్పిస్తే ముందుగా వాటిపై పాలకవర్గానికే విశ్వాసం కలగాలి. నాయకుల పిల్లలు ప్రభుత్వ బడిలో అడుగుపెడితే...
అక్కడి సమస్యలు పాలకుల కళ్లకు కనిపిస్తాయి.
సమస్యలు కనిపిస్తే పరిష్కారాలు వస్తాయి.
పరిష్కారాలు వస్తే పాఠశాలలు బాగుపడతాయి.
పాఠశాలలు బాగుపడితే సమాజం బాగుపడుతుంది.
అందుకే ఇది కేవలం నాయకుల పిల్లలు ఏ పాఠశాలలో చదవాలి...? అనే ప్రశ్న కాదు. మన రాష్ట్ర భవిష్యత్తు పిల్లలందరికీ ఒకే స్థాయి విద్యను అందించగలమా...? అనే ప్రశ్న. ఆ ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత పాలకులదే.
చివరగా... ప్రజల ప్రశ్న ఒక్కటే....
ప్రభుత్వ పాఠశాలలు బాగున్నాయని నాయకులు చెబితే...వారి పిల్లల బడి కూడా అదే ప్రభుత్వ బడి ఎందుకు కాకూడదు?
ప్రభుత్వ విద్యపై నమ్మకం ఉంటే ముందుగా ఆ నమ్మకాన్ని ఆచరణలో చూపించాలి. అదే నిజమైన విద్యా సంస్కరణకు తొలి అడుగు కావాలి. ఈ కథనాన్ని కావాలంటే ఇంకా "ఈనాడు మెయిన్ పేజీ ఎడిటోరియల్" స్థాయిలో మరింత పదునైన 3--4 శీర్షికలుబాక్స్ ఐటమ్స్, ప్రశ్నార్థక ముగింపుతో కూడా మలచవచ్చు.

# మద్యంలో విష పదార్థం కలిపి వెంకటేశం హత్య

- ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు నిందితుడి కుట్ర
- నిందితుడు కుసుమ గణేష్ అరెస్ట్.
- మీడియా సమావేశం లో వివరాలను వెల్లడించిన డి ఎస్పీ

**సిరిసిల్ల, ప్రజావాణి**
సిరిసిల్లలో వెంగల వెంకటేశం హత్య కేసును పోలీసులు ఛేదించారు. మృతుడిని హత్య చేసి, ఆత్మహత్య చేసుకున్నట్లు నమ్మించేలా కుట్ర పన్నినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కుసుమ గణేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.
పోలీసుల వివరాల ప్రకారం
తారకరామానగర్‌కు చెందిన వెంగల వెంకటేశం (50) ఆగస్టు 6న ఉదయం ఇంటి నుంచి కనిపించకుండా పోయాడు. దీంతో అతని భార్య వెంగల సులోచన సిరిసిల్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆగస్టు 8న రగుడు శివారు ప్రాంతంలో వెంకటేశం మృతదేహం అనుమానాస్పద స్థితిలో లభించింది. దర్యాప్తులో భాగంగా పోలీసులు సిరిసిల్ల పట్టణంలోని పలు ప్రాంతాల్లోని సీసీ కెమెరాలను పరిశీలించగా, వెంకటేశంతో




కలిసి తిరిగిన కుసుమ గణేష్‌ను గుర్తించారు. నమ్మదగిన సమాచారం మేరకు అదే రోజు మధ్యాహ్నం ఎల్లమ్మ చౌక్ వద్ద మోటార్‌సైకిల్‌పై వెళ్తున్న గణేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు.
పోలీసుల విచారణలో.. వెంకటేశం గతంలో గణేష్ వద్ద పనిచేసేవాడని, తరచూ పనికి గైర్హాజరు కావడంతో ఇద్దరి మధ్య విభేదాలు ఉన్నట్లు వెల్లడైంది. ఈ నేపథ్యంలో వెంకటేశాన్ని హత్య చేయాలని గణేష్ నిర్ణయించుకున్నట్లు పోలీసులు తెలిపారు.
వెంకటేశాన్ని హత్య చేసి, గతంలో నమోదైన ఓ కేసులోని ఆరోపణల కారణంగా అతడు ఆత్మహత్య చేసుకున్నట్లు నమ్మించేలా చేయాలని గణేష్ కుట్ర పన్నినట్లు పోలీసులు వెల్లడించారు. ఇందుకోసం మద్యంలో నైట్రాప్ అనే విషపదార్థాన్ని కలిపి వెంకటేశానికి తాగించినట్లు విచారణలో వెల్లడైనట్లు తెలిపారు. అనంతరం వెంకటేశం కిందపడిపోవడంతో అతడు చనిపోయాడని భావించిన గణేష్ అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో రాజకీయ కోణంలోనూ దర్యాప్తు కొనసాగుతోంది. లక్ష్మణ్, దార్ల సందీప్ మధ్య ఉన్న రాజకీయ విభేదాల నేపథ్యంలో, ప్రధాన నిందితుడు కుసుమ గణేష్‌తో పాటు మరికొందరికి ఉన్న సంబంధాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే లక్ష్మణ్, పోసు రమేష్, పసునూరి సూర్య ప్రకాష్‌తో పాటు మరో వ్యక్తిని అదుపులోకి తీసుకుని వారి పాత్రపై విచారణ కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.
స్వాధీనం చేసుకున్న వస్తువులు
నిందితుడి వద్ద నుంచి మోటార్‌సైకిల్, రెండు మొబైల్ ఫోన్లు, నైట్రాప్ విషపదార్థం, ఎంసీ విస్కీ క్వార్టర్ బాటిల్, నిందితుడి దుస్తులు, క్యాప్, మృతుడికి సంబంధించిన పేపర్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.
పోలీసులకు ఎస్పీ అభినందనలు
కేసు ఛేదనలో కీలకంగా వ్యవహరించిన ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐ నాగరాజు, క్రైమ్ పార్టీ హెడ్ కానిస్టేబుల్ పుల్కం శ్రీనివాస్, పీసీలు బి. రవికుమార్, ఎన్. శ్రీనివాస్‌తో పాటు ఇతర పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాలను కరువు ప్రాంతంగా ప్రకటించాలి..

- ఆగస్టు 15 లోగా ప్రభుత్వము చర్యలు తీసుకోక పోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాము
- పలాస ఆర్డీవోకు వినతి పత్రము ఇచ్చిన రైతు సంఘాలు

**పలాస ప్రజావాణి ప్రతినిధి** పలాస , ఇచ్ఛాపురం నియోజకవర్గాలను కరువు ప్రాంతంగా ప్రకటించాలని కోరుతూ పలాస ఆర్డీవో కు వినతి పత్రము ఇచ్చిన రైతు సంఘాలు. ఈమేరకు సంఘం నేతలు మాట్లాడుతూ పలాస రెవిన్యూ డివిజన్ పరిధిలోగల వంశధార సాగుజల సాధన కమిటీ, పలాస నియోజకవర్గ రైతాంగ సమస్యలు సాధన కమిటీ, మహేంద్రా రైతుసంఘం, చైతన్య రైతు సంఘం, రైతులు వ్రాసుకున్న వినతిపత్రం. పలాస డివిజన్ లో ఇప్పటివరకు అతి సాధారణ ముకన్నా తక్కువ వర్షపాతము ఉన్నందున కరువు ప్రాంతముగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని కోరారు. పలాస ,ఇచ్ఛాపురము నియోజకవర్గాల రైతులు వర్షాధారిత వ్యవసాయము చేస్తూ జీవనము గడుపుతున్నారు, కొన్ని సంవత్సరాలు కొలది కరువుతో సహజీవనము చేస్తూ రోజురోజుకి వలస కార్మికులుగా మారుతున్నారునీ అవేదన వ్యక్తము చేశారు. ఈ విషయము ప్రభుత్వ పెద్దలకు, అధికారులుకు తెలిసి నప్పటికీ రైతులను సమాజములో మనుషులుగా గుర్తించడము లేదు అందుకే మారైతుల స్థితిగతులు ఇలా దిగజారుతున్నాయి. ఈ లాంటి దుర్భిక్షము నుండి అదిగమించడానికే వంశధార జలాలు ఇచ్ఛాపురము వరకుపొడిగించమని కోరుతున్నా ప్రభుత్వము పెడచె విని పెట్టడము మా దౌర్భాగ్యముగా భావించకతప్పదు.
అదేవిదంగా ఈ ఏడాది ఎలినో ప్రభావము వల్ల అతి తక్కువలో



తక్కువ వానలు కురుస్తాయి పంటలు పండవు అని చెపుతున్నా మన సైన్సుపై మన ప్రభుత్వాలుకు నమ్మకము లేదేమో, ఇంతవరకు కరువు ప్రాంతముగా గుర్తించడములేదోమో అర్థము కావడములేదు. నారుపోసి, యదలు వేసి నేటికీ సుమారుగా రెండు మాసము అయ్యింది నిన్న మొన్న కురిసిన వానలుకు నారుమళ్ళు కుళ్ళిపోతు న్నాయిఈ వానలువలన రైతాంగానికి నష్టమే జరిగింది కనుక అధికారులు రైతాంగము పట్ల ఏమాత్రము అభిమానము, దయాదాక్షణ్యము వున్నా (డ్రాటు ) కరువు నియోజకవర్గములుగా ప్రకటించే విధముగా ప్రభుత్వానికి నివేదిక పంపగలరని మిక్కిలి వినయ పూర్వకముగా కోరుకుంటున్నాము. రైతులు పంటలభీమా చేసుకోండి అని రైతులుజేబులుకాలీ చేయిస్తున్నారుగదా డ్రాటుప్రకటించకపోతేభీమాఎలారైతులకువర్తిస్తుందోప్రభుత్వపెద్దలే సమాధానం చెప్పవలసిన పరిస్థితిఏర్పడుతుంది. వర్షపాత నమోదు పరికరాలు ప్రతీ మండలములో, పల్లపు ప్రాంతము, ఉద్దానప్రాంతము, గిరిప్రాంతము, మూడు ప్రాంతాల్లో పెట్టి ఏవరేజి వర్ష పాతమునిర్ణీయించాలి. అందుకుగాను ఆగస్టు15




తేదీలోగాడ్రాటు(కరువు నియోజకవర్గాలుగా ప్రకటించక పోతే దశలువారీగా రైతులు యొక్కన్యాయ పోరాటాలుకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుంది. సాగునీరు సాధన కమిటీ అధ్యక్షులు మార్పు మన్మధరావు, ధర్మార్పు వెంకట్రావు ఉపాధ్యక్షులు, నల్ల హడ్డి, కొర్ల రామారావు చౌదరి, కొవ్వూరు దశరధి, పలాస నియోజకవర్గం రైతాంగ సమస్యల సాధన కమిటీ, చైతన్య రైతు సంఘం అధ్యక్షులు మామిడి మాధవరావు, తామాడ తిటోచన్రావు, దాసరి శ్రీరాములు, మద్దెల ధర్మారావు, తామడ గంగయ్య, చింతాడ చలపతిరావు, వాయలపల్లి మాధవరావు, వెదుళ్ళ మాధవరావు, దేవాడ నారాయణరావు, బొడ్డు సింహాద్రి, గున్న నారాయణరావు, గున్న మురళి, గున్న మోహనరావు, డొక్కరి వీరస్వామి, రాపాక చిన్నయ్య, మజ్జి రమణారావు, బత్తిని వాసు, బెస్ట్ కామేశ్వరరావు, కోరాడ లింగమూర్తి, శశిధర వర్మ, సాలిల వీరాస్వామి, దుంపల వైకుంఠ రావు, బమ్మిడి భూపతిరావు, మద్దు జ్యోతి, మాచేపురు లత, నాగమణి,అగును సూర్యారావు, కర్రి గోపాలకృష్ణ, పుచ్చ దుర్యోధన, ఢిల్లీ జానకరావు, జన దుర్యోధన, తెలగవలస జోగారావు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెనుగంచిప్రోలు మండలప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- మండలంలో అంతర్రాష్ట్ర దొంగల సంచారం.. ఎస్సై అర్జున్ కీలక హెచ్చరిక



**పెనుగంచిప్రోలు ఆగష్టు 10 మన ప్రజావాణి** పెనుగంచిప్రోలు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై అర్జున్ ముఖ్య సూచనలు చేశారు. మండల పరిధిలో అంతర్రాష్ట్ర దొంగలు సంచరిస్తున్న నేపథ్యంలో ప్రజలు ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఇళ్లకు ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలను వెంటనే పరిశీలించుకోవాలని, అవి సక్రమంగా పనిచేస్తున్నాయా? రాత్రి సమయంలో స్పష్టంగా రికార్డింగ్ అవుతోందా? అనే విషయాలను చెక్ చేసుకోవాలని ఎస్సై అర్జున్ తెలిపారు.ముఖ్యంగా ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగతనాలకు అవకాశం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు గ్రామాల్లో కనిపిస్తే వారి కదలికలను గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు దూర ప్రాంతాలకు వెళ్లేవారు పోలీసులకు సమాచారం ఇవ్వాలి ఇళ్లకు తాళాలు వేసుకుని దూర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు ముందుగా పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్‌కు సమాచారం.అందించాలని ఎస్సై అర్జున్ సూచించారు. తద్వారా ఆయా ప్రాంతాల్లో పోలీసుల నిఘాను మరింత పెంచేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. "ప్రజలు అప్రమత్తంగా ఉంటే దొంగతనాలను అరికట్టవచ్చు. అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం" అని ఎస్సై అర్జున్ తెలిపారు.పోలీసుల సూచనలు సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయో పరిశీలించుకోవాలి రాత్రివేళల్లో అపరిచితుల కదలికలపై అప్రమత్తంగా ఉండాలి.అనుమానాస్పద వాహనాలు/ వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.దూర ప్రాంతాలకు వెళ్లేవారు పోలీస్ స్టేషన్‌కు ముందుగా సమాచారం ఇవ్వాలి. ఇంటి తలుపులు, గేట్లు, తాళాలు సక్రమంగా ఉన్నాయో చూసుకోవాలి. ఎస్సై అర్జున్ తెలిపారు

# "ఇది మెగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ"

- 2025 డీఎస్సీ అక్రమాలపై జగ్గయ్యపేటలో భగ్గుమన్న నిరుద్యోగలు, యువత, వైఎస్ఆర్సిపి నాయకులు
- డీఎస్సీ అక్రమాలపై న మగ్ర విచారణ జరపాలి.. నారా లోకేష్ రాజీనామా చేయాలి
- పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రజా ఉద్యమాలను అణచాలని చూస్తే కూటమి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారు: తన్నీరు నాగేశ్వరరావు





**జగ్గయ్యపేట: ఆగస్టు 10 మన ప్రజావాణి** 2025 డీఎస్సీ నియామకాల్లో జరుగుతున్నాయని నిరుద్యోగులు, విద్యార్థులు ఆరోపిస్తున్న అక్రమాలు, అవకతవకలపై జగ్గయ్యపేటలో జరిగిన భారీ నిరసన ర్యాలీ సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి డీఎస్సీ పై జరిగిన అవకతవకల గురించి విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు అనంతరం విగ్రహం ఎదురుగా మానవహారం నిర్వహించారు."కూటమి ప్రభుత్వానికి ఒకటే ప్రశ్న.. ఇది మెగా డీఎస్సీనా? లేక నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్న దగా డీఎస్సీనా?" అని ప్రశ్నించారు.డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయంటూ నిరుద్యోగులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారని, వాటిపై ప్రభుత్వం ఎందుకు సమగ్ర విచారణకు ఆదేశించడం లేదని నిలదీశారు."టీచర్ పోస్టులు రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు అమ్ముకున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. పోస్టులు అమ్ముకున్నారనే ఆరోపణలు వస్తుంటే ప్రభుత్వం ఎందుకు నోరు మెదపడం లేదు? నిజంగా తప్పు జరగకపోతే విచారణకు ఎందుకు భయపడుతున్నారు?" అని ప్రశ్నించారు.మెరిట్ లిస్టులో పేరు వచ్చినా ఉద్యోగం రాని పరిస్థితులు ఎందుకు వచ్చాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు."కృష్ణా జిల్లాలో నవీన్ అనే అభ్యర్థికి మెరిట్ లిస్టులో మొదటి పేరు వచ్చినప్పటికీ ఉద్యోగం రాని పరిస్థితి ఉందని చెబుతున్నారు. ఇది నిజమైతే దానికి బాధ్యులు ఎవరు? నిరుద్యోగి జీవితంతో ఆడుకున్న వాళ్లు ఎవరు? ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టాలి" అని అన్నారు.

వాట్సాప్ కాల్స్‌తో ఉద్యోగాల బేరాలు చేస్తున్నారనే ఆరోపణలపై సమాధానం చెప్పాలి డీఎస్సీ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ వాట్సాప్ కాల్స్ ద్వారా అభ్యర్థులతో బేరసారాలు చేస్తున్నారని, ప్రభుత్వ ముద్రలు ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని తన్నీరు నాగేశ్వరరావు అన్నారు."ఉద్యోగం కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేసి చదువుకున్న నిరుద్యోగ యువతను మోసం చేయడానికి ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకోం. ప్రభుత్వ ముద్రలు, అధికారిక పేర్లు ఉపయోగించి ఎవరైనా మోసాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలి" అని డిమాండ్ చేశారు.

లోకేష్ గారూ.. బాధ్యత మీదే కదా?

"డీఎస్సీ వ్యవహారంలో ఆరోపణలు వస్తుంటే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు ఎందుకు స్పందించడం లేదు? నిరుద్యోగుల ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. నైతిక బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలి" అని తన్నీరు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు."మీరు చెప్పింది మెగా డీఎస్సీ. కానీ నిరుద్యోగులు చెబుతున్నది దగా డీఎస్సీ. మీరు చెప్పింది ఉద్యోగాల జాతర. కానీ యువత అడుగుతున్నది మా ఉద్యోగాలు ఎక్కడ? మీరు ఇచ్చిన హామీలు ఎక్కడ?" అని ప్రశ్నించారు.

పర్మిషన్ కోసం చలానా కట్టించుకుని.. మళ్లీ పర్మిషన్ లేదంటారా?

జగ్గయ్యపేటలో నిరసన ర్యాలీని అడ్డుకునేందుకు పోలీసులు వ్యవహరించిన తీరుపై తన్నీరు నాగేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు."ర్యాలీకి పర్మిషన్ కోసం చలానా కట్టించుకున్నారు. ఆ తర్వాత పర్మిషన్ లేదని చెప్పడం ఏమిటి? మైక్, బైక్ తాళాలు తీసుకోవడం ఏమిటి? ఇది ప్రజాస్వామ్యమా? లేక కూటమి ప్రభుత్వానికి పోలీసుల రాజ్యమా?" అని ప్రశ్నించారు.

"పోలీసులు చట్టాన్ని అమలు చేయాలి.. కూటమి నాయకుల ఆదేశాలను కాదు. ప్రజల గొంతును అణచివేయడానికి పోలీసు వ్యవస్థను ఉపయోగించుకోవడం మానుకోవాలి" అని హెచ్చరించారు.ప్రశ్నించే గొంతును నొక్కాలని చూస్తే మరిన్ని గొంతులు ప్రశ్నిస్తాయని అన్నారు.ఒక గొంతును నొక్కితే వంద గొంతులు పుడతాయి. వంద గొంతులను నొక్కితే లక్ష గొంతులు పుడతాయి. యువత గొంతును అణచడం కూటమి ప్రభుత్వం వల్ల కాదు" అని తన్నీరు నాగేశ్వరరావు ఘాటుగా వ్యాఖ్యానించారు.

పోలీసుల ఆంక్షలకు వైఎస్సార్‌సీపీ భయపడదు

"అక్రమ కేసులు పెడతామని భయపెట్టినా, పోలీసులతో అడ్డుకున్నా, ఎన్ని ఆంక్షలు పెట్టినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వెనక్కి తగ్గదు. మేము ప్రజల కోసం పోరాడుతున్నాం. నిరుద్యోగుల కోసం పోరాడుతున్నాం. విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాడుతున్నాం" అని స్పష్టం చేశారు.

"పోలీసులను అడ్డుపెట్టుకుని ర్యాలీలు ఆపొచ్చు.. కానీ నిరుద్యోగుల ఆవేదనను ఆపలేరు. మైక్ లాక్కోవచ్చు.. కానీ ప్రజల గొంతును లాక్కోలేరు. కేసులు పెట్టొచ్చు.. కానీ మా పోరాటాన్ని ఆపలేరు" అని హెచ్చరించారు.

బాబు కొడుకును కాపాడేందుకు ప్రజలపై ఉక్కుపాదమా?

"తప్పులు బయటపడతాయనే భయంతోనే ప్రజా ఉద్యమాలను అడ్డుకుంటున్నారా? బాబు కొడుకును కాపాడేందుకు పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని నిరుద్యోగ యువతపై ఉక్కుపాదం మోపాలని చూస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరు" అని తన్నీరు నాగేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు.

"ప్రజలను భయపెట్టడానికి పోలీసులు కాదు.. ప్రజలకు రక్షణ కల్పించడానికి పోలీసులు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే కేసులు పెడతారా? ప్రజాస్వామ్యంలో ఇది ఎంతవరకు సమంజసం?" అని ప్రశ్నించారు.

ఈ పోరాటం ఇక్కడితో ఆగదు

నిరుద్యోగులు, విద్యార్థులు, యువతకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తన్నీరు నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

ఇది ఒక్కరోజు పోరాటం కాదు. ఇది నిరుద్యోగుల భవిష్యత్తు కోసం జరుగుతున్న పోరాటం. ఈ ఉద్యమం ఇక్కడితో ఆగదు. రాబోయే రోజుల్లో మరింత ఉధృతం చేస్తాం. కూటమి ప్రభుత్వం దిగివచ్చే వరకు, నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తాం" అని అన్నారు.

అదేవిధంగా ప్రభుత్వం వెంటనే నిరుద్యోగ భృతి అమలు చేయాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని, వసతి దీవెన అమలు చేయాలని డిమాండ్ చేశారు.

నిరుద్యోగులారా.. విద్యార్థులారా.. భయపడకండి. మీ వెనుక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉంది. మీ కోసం పోరాడటానికి మేము సిద్ధంగా ఉన్నాం. కూటమి ప్రభుత్వానికి చెబుతున్నాం ప్రజల సహనాన్ని పరీక్షించవద్దు. డీఎస్సీపై సమగ్ర విచారణ జరపండి. బాధ్యులను శిక్షించండి. లేదంటే ఈ ఉద్యమం మరింత ఉధృతమవుతుంది."

డీఎస్సీ అక్రమాలపై విచారణ చేయాలి!

నారా లోకేష్ రాజీనామా చేయాలి!

నిరుద్యోగులకు న్యాయం చేయాలి!

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి!

నిరుద్యోగ భృతి అమలు చేయాలి అని తన్నీరు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నిరుద్యోగులు యువత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వివిధ హోదాలో ఉన్న నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన గళం వినిపించారు.

# బాన్సువాడ డివిజన్ ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షులుగా రవీందర్ ఎన్నిక



రాష్ట్ర అధ్యక్షులు కేదాసి మోహన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ రూసేగం భూమయ్య ఆధ్వర్యంలో ఈరోజు కామారెడ్డి జిల్లా బాన్సువాడ ఆర్ అండ్ బి లో నూతన అధ్యక్షుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది సర్వగల్లా రవీందర్ మాదిగ జిల్లా అధ్యక్షులు వర్కింగ్ ప్రెసిడెంట్ బంగారు రవి మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు కల్నూర్ శంకర్ మాదిగ జిల్లా కార్యదర్శిగా రాములు మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శిగా వెండి యాదవరావు సలదారుడు కనుగోల్ల సాయిలు , జిల్లా యువసేన అధ్యక్షులు రాజు మాదిగ యువసేన వర్కింగ్ ప్రెసిడెంట్ వ సూర్యకాంత్ జాతీయ కార్యదర్శిగా కంతి పోచిరం మాదిగ రాష్ట్ర కార్యదర్శిగా పర్భయ్య మాదిగ ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు కేదాసి మోహన్ మాదిగ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చింత బాబు మాదిగ యువసేన అధ్యక్షులు మంచాల యాదగిరి మాదిగ రాష్ట్ర కార్యదర్శి సుదర్శన్ మాదిగ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జిలు జుక్కల్ యాదవ్ ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జిపురం రవి బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ రాచకొండ గంగన్న వీరు నియమితులయ్యారు ఎమ్మార్పీఎస్ జిల్లావ్యాప్తంగా మేడి పాపన్న ఆధ్వర్యంలో పనిచేయడానికి ముందుకు రావడం కామరెడ్డి జిల్లా వ్యాప్తంగా జాతికి బలోపేతానికి కృషి చేస్తామని వారు కొనియాడారు ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద ఎత్తున వివిధ నియోజకవర్గంలో నుండి భారీ ఎత్తున తరలివచ్చిన ఎమ్మార్పీఎస్ నాయకులు

# దుర్గా మెడికల్ షాపుపై దర్యాప్తు చేయాలని పోలీసులకు విచారణ పత్రం తాళ్లూరు దుర్గ.



**జగ్గయ్యపేట ఆగస్టు 10 మన ప్రజావాణి** జగ్గయ్యపేట పట్టణంలోని ముత్యాల రోడ్డులో ఉన్న దుర్గా మెడికల్ షాపు నిర్వహణకు సంబంధించి పలు అంశాలపై సమగ్రంగా దర్యాప్తు చేసి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరుతూ మెడికల్ షాపు యాజమాన్యం రమేష్‌కు సంబంధించిన అంశాలపై జగ్గయ్యపేట పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజు గారికి విచారణ పత్రం అందజేయడం జరిగింది మెడికల్ షాపులో మందుల విక్రయం, అవసరమైన అనుమతులు, సంబంధిత నిబంధనల అమలు తదితర అంశాలను సంబంధిత అధికారులు పరిశీలించి, ఏవైనా నిబంధనల ఉల్లంఘనలు ఉన్నాయా లేదా అనే విషయాలను విచారణ ద్వారా నిర్ధారించాలని కోరడం జరిగింది.ఈ అంశంపై సమగ్ర విచారణ నిర్వహించి వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని కోరుతున్నాము.

# కూనవరం మండలంలో తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం డోర్ టు డోర్ కార్యక్రమం గురించి



**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఆగస్టు. 10** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గ కూనవరం: మండలం రంపచోడవరం నియోజకవర్గ శాసనసభ్యురాలు మరియు రాష్ట్ర నా సంక్షేమ కమిటీ చైర్మన్ శ్రీమతి మిర్యాల శిరీష దేవి ఆధ్వర్యంలో కూనవరం మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం మరియు డోర్ టు డోర్ కార్యక్రమం ఈ నెల 13-08-2026న నిర్వహించనున్నట్లు టీడీపీ మండల కమిటీ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి కూనవరం మండల టీడీపీ కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, బూత్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, సీనియర్ నాయకులు, అనుబంధ కమిటీల అధ్యక్షులు, కార్యదర్శులు మరియు వారి కమిటీ సభ్యులు, నియోజకవర్గ అనుబంధ కమిటీల అధ్యక్షులు, కార్యదర్శులు, సొసైటీ చైర్మన్‌లు తదితర పార్టీ నాయకులు, బాధ్యులు అందరూ హాజరు కావాలని కోరారు. కార్యక్రమ వివరాలు తేదీ: 13-08-2026 సమయం: ఉదయం 9:00 గంటలకు వేదిక: కూనవరం టీడీపీ పార్టీ కార్యాలయంపార్టీకి చెందిన నాయకులు, బాధ్యులు, కార్యకర్తలు అందరూ ఉదయం 9:00 గంటలకు కూనవరం పార్టీ కార్యాలయానికి హాజరై సమావేశంలో పాల్గొనాలని మండల కమిటీ విజ్ఞప్తి చేసింది.ఈ విస్తృత స్థాయి సమావేశంలో పార్టీ సంస్థాగత బలోపేతం, గ్రామస్థాయిలో పార్టీ కార్యక్రమాల నిర్వహణ, ప్రజలతో మరింత మమేకం కావడం తదితర అంశాలపై చర్చించనున్నారు. అనంతరం డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించనున్నారు.కావున కూనవరం మండల పరిధిలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ బాధ్యులు అందరూ తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ మండల కమిటీ కోరింది. కార్యక్రమానికి హాజరయ్యే వారికి భోజన సదుపాయం కలదు. యాడవల్లి భాస్కర్ రావుటీడీపీ మండల అధ్యక్షులుపొడియం అప్పారావు టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి.మోసం రాము క్లస్టర్ ఇన్‌చార్జ్ టీడీపీ మండల కమిటీ కూనవరం మండలం

# త్యాగాల పునాదులపై యూటీఎఫ్ ప్రస్థానం -- ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణే లక్ష్యం

- 52వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కూనవరంలో ఘనంగా జెండా ఆవిష్కరణ:-



**ప్రజావాణి ప్రతినిధి కూనవరం , ఆగస్టు 10:**పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం కూనవరం 52వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా జెండా ఎగరేసి ఐక్య ఉపాధ్యాయ పేడరేషన్ యు టి ఎఫ్ మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కులు, విద్యారంగ పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం ఐక్యంగా పోరాడుతున్న ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (ఖుఖీ) 52వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కూనవరం మండల కేంద్రంలో యూటిఎఫ్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.మండల యూటిఎఫ్ అధ్యక్షులు ఎ. నాగేశ్వరావు అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి పి.కన్నారావు గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూటిఎఫ్. కూనవరం మండల గౌరవ అధ్యక్షులు పి. రాజారావు,ూ+. ఎవీ. రేపాక గారు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి పి. కన్నారావు మాట్లాడుతూ, యూటిఎఫ్ 52 సంవత్సరాల ప్రస్థానం కేవలం ఒక ఉపాధ్యాయ సంఘం చరిత్ర మాత్రమే కాదని, ఉపాధ్యాయుల ఆత్మగౌరవం, హక్కులు, విద్యార్థుల భవిష్యత్తు, ప్రభుత్వ విద్యా వ్యవస్థ పరిరక్షణ కోసం సాగిన నిరంతర పోరాట చరిత్ర అని అన్నారు.యూటిఎఫ్‌ను బలోపేతం చేయడానికి తమ జీవితాలను అంకితం చేసిన సీనియర్ ఉపాధ్యాయ నాయకులు, కార్యకర్తల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. ఎన్నో ప్రతికూల పరిస్థితులు, ఒత్తిళ్లు, ఇబ్బందులను ఎదుర్కొంటూ కూడా సంఘ జెండాను ముందుకు తీసుకెళ్లిన వారి పోరాట స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు.ఉపాధ్యాయుల హక్కుల కోసం నిలబడటం మాత్రమే కాదు... సమాజంలోని అణగారిన వర్గాల హక్కుల కోసం, ప్రభుత్వ విద్యను కాపాడటం కోసం, విద్యార్థులకు సమానమైన విద్యా అవకాశాలు కల్పించడం కోసం యూటిఎఫ్ తన పోరాటాన్ని కొనసాగిస్తుంది అని ఆయన స్పష్టం చేశారు.యూటిఎఫ్ ప్రస్థానంలో తమ ప్రాణాలను, జీవితాలను, కుటుంబ సౌకర్యాలను సైతం లెక్కచేయకుండా ఉద్యమానికి అంకితం చేసిన అమరులు మరియు త్యాగధనులు మరియూ యూటిఎఫ్ వ్యవస్థాపకులు అయిన అప్పారి వెంకట స్వామి, దాచూరి రామిరెడ్డి, వత్సవాయి సూర్యనారాయణ రాజులి లను ఈ సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. వారి త్యాగాల స్ఫూర్తితో రాబోయే తరాల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం మరింత ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆనంద్,రాంబాబు,ధనలక్ష్మి,సత్యవతి,వేటగాని.లక్ష్మి,కుమారి, బుజ్జి బాబు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ ను పరిశీలించిన బల్లా పల్లవి





**అనంతపురం : ఆగస్టు 10 ప్రజా వాణి** మార్కెట్‌యార్డ్‌లో శనివారం, ఆదివారం సంతలో మిగిలి ఉన్న పశు వులకు గడ్డి , తాగునీటి సౌకర్యం కల్పించారు. అనంతపురం నగర సమీపంలో ఉన్న మార్కెట్ యార్డ్ ను చైర్ పర్సన్ బల్లాపల్లవి పరిశీలించారు. ఆమె స్వయంగా పశువుల దగ్గరికి వెళ్లి గడ్డిని తీసుకొచ్చి పశు వులకు అందించారు.అలాగే షెడ్ సమీపంలోని పైపులకు కాంక్రీట్ వేయించే పనులు చేపట్టాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.

# పలాస ఉద్దానం లో కరవు ఛాయలు అలుముకున్నాయి.

- ప్రకృతి పగ పట్టడము వల్ల రైతు భూమి బీడుగా మారింది.
- వరి నారుమల్లు ఎండిపోయాయి.
- చెరువులు అడుగంటి పోయాయి.






**పలాస ప్రజావాణి ప్రతినిధి** పక్రృతి పగ పట్టడము వల్ల పలాస ఉద్దానము లోనీ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఖరీఫ్ సీజన్ లో ఇక్కడ కురవాల్సిన వానలు రాక పోవడము తో వేసినా నారు మల్లు ఎండిపోయాయి. దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.వర్షాభావ పరిస్థితులు మరియు ఎల్‌నినో ప్రభావం వల్లపలాస ఉద్దనము లోనీ.పలు ప్రాంతాలలో తీవ్ర కరువు ఛాయలు అలుముకున్నాయి. సరిపడా వర్షాలు పడక భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో సాగునీరు అందక రైతులు ఆందోళన చెందుతున్నారు. కారణాలు మరియు ప్రభావంతగినంత వర్షపాతం లేకపోవడం.ఎల్‌నినో కారణంగా మారుతున్న వాతావరణ పరిస్థితులు.పడిపోతున్న భూగర్భ జలమట్టాలు.ఎండిపోతున్న ఖరీఫ్ పంటలు.రైతుల ఇబ్బందులువేసిన పంటలు ఎండిపోవడంతో పెట్టుబడులు నష్టపోవడం.సాగునీరు, తాగునీటి ఎద్దడి తలెత్తడము జరుగుతుంది పలుకులు జోక్యం చేసుకొని రైతులకు న్యాయము చేయాలని ఇక్కడ రైతులు కోరుతున్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే దగ్గుపాటి జన్మదిన వేడుకలు

- 50డివిజన్లు, 4పంచాయతీల్లో భారీ స్థాయిలో వేడుకలు
- అన్నదానం, రక్తదానం, ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- కేక్ కటింగ్ లు, 3అన్న క్యాంటీన్లలో 3 పూటలా ఉచిత భోజనం
- జై దగ్గుపాటి నినాదాలతో మారు మ్రోగించిన కార్యకర్తలు, అభిమానులు





**అనంత పురం బ్యూరో ఆగస్టు10 మన ప్రజా వాణి** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ జన్మదిన వేడుకల్ని పార్టీ శ్రేణులు భారీ స్థాయిలో నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు శుభాకాంక్షలు చెబుతూ.. నగరమంతటా భారీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. రాంనగర్ 80ఫీట్ రోడ్డు నుంచి పాటు అర్బన్ టీడీపీ కార్యాలయం వరకు అంతటా సందడి వాతావరణం కనిపించింది. నగరంలోని 50డివిజన్లు, 4పంచాయతీల్లోను పార్టీ కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ముందుగా పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు భారీ కేక్ ను కట్ చేశారు. అనంతరం దగ్గుపాటి ఫౌండేషన్ తరుపున నగరంలోని మూడు అన్న క్యాంటీన్లలో మూడు పూటలా ఉచితంగా భోజనం అందించారు. టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్ లు అన్న క్యాంటీన్ లలో భోజనం వడ్డించారు. అలాగే నగరంలోని అన్ని ఆలయాల్లో దగ్గుపాటి ప్రసాద్ పేరు మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోర్ట్ రోడ్డు లోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో టీడీపీ నాయకుడు కేశవ నాయుడు 101 టెంకాయలు కొట్టారు. సరిపూటి రమణ ఆధ్వర్యంలో జీసస్ నగర్ లో కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి 101 టెంకాయలు కొట్టారు. కొవ్వూరు నగర్ లోని వెంకటేశ్వర దేవాలయంలో టిడిపి జిల్లా మీడియా కోఆర్డినేటర్ దబ్బర కుమారస్వామి, వాల్మీకి సాధికార సమితి రాష్ట్ర నాయకుడు మణిరవి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్లస్టర్ ఇన్ ఛార్జ్ కాయగూరుల శ్రీధర్ ఆధ్వర్యంలో పాత ఊర్లోని రెడ్ క్రాస్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. మాజీ ఆర్టీసీ గౌరవ అధ్యక్షుడు, టిడిపి నాయకుడు మున్నా నగర్ రమేష్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అరవింద్ నగర్ లోని వృద్ధాశ్రమం నందు దుప్పట్లు పంపిణీ చేశారు. మంగళ వారి కాలనీ నందు చీరలు పంపిణీ చేశారు. క్లస్టర్ ఇంచార్జ్ డిష్ నాగరాజు ఆధ్వర్యంలో నారాయణపురంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఓంకార్ రెడ్డి ఆధ్వర్యంలో గౌటుకూరు లోని బెరాకా ఆశ్రమం నందు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. క్లస్టర్ ఇంచార్జ్ వన్నూరప్ప ఆధ్వర్యంలో బ్లైండ్ హాస్టల్ నందు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యకర్తలు, అభిమానులు రక్తదానం చేశారు. మాజీ నగర అధ్యక్షుడు మారుతి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పాఠశాలలో చిన్న పిల్లలకు పుస్తకాలను అందించారు. రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వృద్ధాశ్రమాలలో, అనాధాశ్రమాలలో కేక్ కటింగ్ లు, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఎటు చూసినా జై దగ్గుపాటి అన్న నినాదాలతో మారు మ్రోగించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే దగ్గుపాటితో తమకు రెండున్నర సంవత్సరాల పరిచయమే అయినప్పటికీ ఎంతో ఆప్తుడిగా మారారన్నారు. ఎమ్మెల్యే అయినప్పటి నుంచి ఆయన చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల్లో ఒక ప్రత్యేక అభిమానం సంపాదించుకున్నారన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆయన ముందుగా స్పందిస్తుంటారన్నారు. ఆయన నాయకత్వంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో విజయం సాధిస్తామన్నారు. అలాగే పార్టీ కూడా మరింత బలోపేతం అవుతుందన్నారు.

# ఏపీ అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబే

- డీఎస్సీ పై ఫేక్ ప్రచారాలు మానుకోండి
- లోకేష్ బాబు విసిరిన సవాల్ ను జగన్ స్వీకరించి అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి.
- వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించండి.
- ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి





**అనంత పురం బ్యూరో ఆగస్టు 10 మన ప్రజా వాణి** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడే బ్రాండ్ అంబాసిడర్ అని, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పుట్టపర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు.నల్లమాడ మండలం చారుపల్లి పంచాయతీలో సోమవారం నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,నియోజవర్గ పరిశీలకులు పార్వతమ్మ హాజరై ఇంటింటికి వెళ్లి ప్రజలకు కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు.ఈ సందర్భంగా గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలను కలుసుకుని కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ.. పుట్టపర్తి నియోజకవర్గానికి భారీ పరిశ్రమలు, పెట్టుబడులు రావడం ఈ ప్రాంత ప్రజలకు గొప్ప వరమన్నారు. సుమారు రూ.1 లక్ష కోట్లతో యుద్ధ విమానాల తయారీకి సంబంధించిన భారీ ప్రాజెక్టు ఏర్పాటు కానుండటం పుట్టపర్తి ప్రాంత అభివృద్ధిలో చారిత్రాత్మక ముందడుగు అని పేర్కొన్నారు. అలాగే ఆమడగూరు ప్రాంతంలో సుమారు రూ.51 వేల కోట్లతో రిలయన్స్‌కు చెందిన భారీ సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు కానుండటం ద్వారా వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకువచ్చి పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం అందిస్తోందన్నారు. పరిశ్రమలు, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలతో పుట్టపర్తి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని తెలిపారు.

డీఎస్సీపై వైసీపీవి ఫేక్ ప్రచారాలు సరికాదులి

డీఎస్సీ విషయంలో వైసీపీ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఫేక్ ప్రచారం చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నిస్తున్నారని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విమర్శించారు. యువత, నిరుద్యోగులను అయోమయానికి గురిచేయకుండా వాస్తవాలను ప్రజలకు వివరించాలని సూచించారు.మంత్రి నారా లోకేష్ విసిరిన సవాల్‌ను వైసీపీ అధినేత జగన్ స్వీకరించి అసెంబ్లీకి వచ్చి చర్చించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు, అభివృద్ధి, ఉద్యోగాలు, సంక్షేమంపై అసెంబ్లీలో చర్చించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన విధ్వంసానికి భిన్నంగా కూటమి ప్రభుత్వం అభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి కల్పనకు పెద్దపీట వేస్తోందన్నారు.పుట్టపర్తి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల సహకారం అవసరమని, అందరి భాగస్వామ్యంతో పుట్టపర్తిని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్పష్టం చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా శంకరంబాడి సుందరాచారి 113వ జయంతి.



**చిత్తూరు ఆగస్టు 10 ప్రజావాణి:** చిత్తూరు జిల్లా కేంద్రంలోని రచయితల సంఘం ఆధ్వర్యంలో కొంగారెడ్డిపల్లి సంజయ్ గాంధీనగర్ నందు ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల ఉన్నత పాఠశాల నందు సోమవారం 3 గంటలకు ప్రిన్సిపాల్ త్రిష్య ప్రసాద్, అధ్యక్షతన శ్రీ శంకరం బాడీ సుందరాచారి 113 వ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి సహదేవనాయుడు మాట్లాడుతూ శం కరంబాడి సుందరాచారి చిన్నతనం నుండే స్వతంత్ర అభ్యుదయ భావాలతో జీవించారని, ఆంధ్ర పత్రికలో ఉద్యోగి గా చేరి ఉప సంపాదకులుగా ఎదిగి “కళావని” శీర్షికతో తెలుగు వ్యాసాలతో తన సాహిత్యాన్ని ప్రపంచానికి పరిచయం చేశారని తెలిపారు. నాస్వామి గీతాంజలి కావ్యాలు, గాలిమేడలు,అరాచకం నాటికలు, బుద్ధగీత ఏకలవ్యుడు,ప్రబోధనలు మరియు జానపదా రచనలు రచించి బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరు గడించిన ఆదర్శమూర్తి శ్రీ శంకరంబాడి సుందరా చారి అని కొనియాడారు. శంకరంబాడి రచించిన మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీతం అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 1975 వ సంవత్సరంలో రాష్ట్ర గీతంగా గుర్తింపు నిచ్చి వీరికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిందని తెలిపారు. నాటినుండి విశ్వవిద్యాలయాల్లో పాఠశాలల్లో, మరియు భాషా సాహిత్య సమావేశాల్లో ప్రార్థన గీతంగా ఆలపించడం జరుగుతున్నదని తెలియజేస్తూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్న స్థితి నుండి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆదర్శ మూర్తుల బాటలో నడిచి విలువలతో జీవించి సమాజ సేవలో భాగస్వాములు కావాలని ఆయన తెలియజేశారు. అనంతరం సంఘ ఉపాధ్యక్షులు ఎడ్ల బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ శంకరంబాడి ఉపాధ్యాయులుగా, పాఠశాల పర్యవేక్షకులుగా, పనిచేశారని వీరు తెలుగు భాషకు చేసిన విశిష్ట సేవలకు గాను శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రసన్న కవిగా” గుర్తింపునిచ్చిందని తెలిపారు. మరియు కార్యవర్గ సభ్యులు పాడి రమేష్ బాబు మాట్లాడుతూ దేశభాషలందు తెలుగు లెస్స, అంటూ ప్రపంచంలో ఏ భాషకు లేని విశిష్టత ఔన్నత్యం గొప్పతనం మన భాషకు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# మాదకద్రవ్యాలు లేని సమాజాన్ని నిర్మిద్దాం

- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్







**అనంతపురం బ్యూరో ఆగస్టు 10:** నేటి శుభోదయప్రతి ఒక్కరూమాదకద్రవ్యాలు లేని సమాజాన్ని నిర్మించడంలో సామాజిక కర్తవ్యంగా భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ పిలుపు నిచ్చారు. సోమవారం ఉదయం అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో” నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ (వికసిద్భారత్ కోసం వ్యసన రహిత యువత) కార్యక్రమంలో భాగంగా బ్రహ్మకుమారిస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో అనంతపురం ఆర్ట్స్ కళాశాల లో నిర్వహించిన అవగాహన చైతన్య కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని అవగాహన ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థుల ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు బ్రహ్మకుమారిస్ నిర్వహించిన 10 కోట్ల వ్యసన రహిత సామూహిక ప్రతిజ్ఞ ఉద్యమంలో పాల్గొనడం తనకేంతో సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా నేటి యువత వ్యసనాలకు బానిసలై తన విలువైన సమయాన్ని వృధా చేస్తూ ప్రాణాంతక అనారోగ్య కారణాలవల్ల నష్టపోతున్నారని జిల్లా కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యావంతులైన యువత చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే ప్రజాహిత ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మశ్రీ, బ్రహ్మకుమారీస్ ఈశ్వరి సంస్థ ప్రతినిధి సిస్టర్ శారద ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీరాములు, నాగభూషణం సూగప్ప తదితరులు పాల్గొన్నారు.

## నిద్రలేమి సమస్య ఉన్నవారు పాటించాల్సిన చిట్కాలు ఇవే.. హాయిగా నిద్రించవచ్చు..



ఆరోగ్యంగా ఉండడానికి తగినంత నిద్ర ఎంతో అవసరం. అయితే వృత్తిపరమైన ఒత్తిడి, వ్యక్తిగత సమస్యలు, శారీరక శ్రమ తక్కువగా ఉండే జీవనశైలి, సరైన ఆహారపు అలవాట్లు లేకపోవడం వంటి కారణాలతో చాలామందిలో నిద్ర విధానం దెబ్బతింటోంది. సాధారణంగా రోజుకు 8 గంటల నిద్ర ఆరోగ్యానికి మంచిదిగా వైద్యులు చెబుతుంటారు. కానీ ప్రస్తుత జీవనశైలిలో ప్రతిరోజూ 8 గంటలు నిద్రపోవడం చాలామందికి సాధ్యం కావడం లేదు. తగినంత నిద్ర లేకపోవడం లేదా నిద్ర సమయాల్లో తరచూ మార్పులు రావడం వల్ల స్వల్పకాలికంగానే కాకుండా దీర్ఘకాలంలోనూ ఆరోగ్యంపై ప్రభావం పడుతోంది. చిరాకు, ఏకాగ్రత తగ్గడం, మెదడు పనితీరుపై ప్రభావం, బరువు పెరగడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. కొన్ని సందర్భాల్లో డిప్రెషన్‌కు కూడా దారితీస్తోంది. రాత్రి పడుకునే ముందు ఎక్కువగా తినడం లేదా పడుకునే సమయానికి చాలా దగ్గరగా భోజనం చేయడం వల్ల గుండెల్లో మంట, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. దీంతో నిద్రపోవడం కష్టంగా మారుతుంది. అందువల్ల రాత్రివేళ పడుకునే ముందు అతిగా తినడం, మధ్యలో అనవసరంగా స్నాక్స్ తీసుకోవడం వంటివి తగ్గించుకోవాలి.క్రమబద్ధమైన అలవాటు ముఖ్యం..ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్రపోవడం, మేల్కొనడం వంటి క్రమబద్ధమైన నిద్ర అలవాటును పాటించడం కూడా ముఖ్యమే. వారాంతాల్లో కూడా నిద్ర సమయాన్ని ఎక్కువగా మార్చకుండా చూసుకోవడం వల్ల శరీరంలోని జీవ గడియారం క్రమబద్ధంగా పనిచేయడానికి సహాయపడుతుంది. శరీరానికి ఒక సహజమైన జీవ గడియారం ఉంటుంది. అది సక్రమంగా పనిచేస్తే రాత్రి నిద్రపోవడం, నిద్రను కొనసాగించడం సులభమవుతుంది. శారీరక శ్రమ లేకుండా ఎక్కువసేపు కూర్చునే జీవనశైలి కూడా నిద్రపై ప్రభావం చూపిస్తుంది. ప్రతిరోజూ కొంత సమయం వ్యాయామం చేయడం వల్ల రాత్రివేళ మెరుగైన నిద్ర పొందేందుకు సహాయపడుతుంది. వ్యాయామం తీవ్రంగా ఉండాల్సిన అవసరం లేదు, తేలికపాటి శారీరక కార్యకలాపాలు కూడా నిద్రకు ఉపయోగపడతాయి. రాత్రివేళ మద్యం, సిగరెట్లు, కెఫీన్ వంటి వాటిని తీసుకోవడం నిద్రకు అంతరాయం కలిగిస్తాయి. అలాగే పడుకునే సమయానికి దగ్గరగా ఎక్కువగా లేదా మసాలాలు ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోవడం కూడా నిద్రపై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. కాబట్టి రాత్రి భోజనాన్ని తేలికగా, పడుకునే సమయానికి కొంత ముందుగానే ముగించడం మంచిది.పాలలో ఇవి కలిపి తాగితే..పడకపై నిద్రపోవడం తప్ప ఇతర పనులు చేయడం కూడా నిద్రకు ఆటంకం కలిగిస్తాయి. పుస్తకం చదవడం, మొబైల్ స్క్రీన్ చూడటం లేదా ఇతర పనులు చేయడం వంటి అలవాట్లు పడకను నిద్ర కోసం ఉపయోగించే ప్రదేశంగా మెదడు గుర్తించకుండా చేస్తుంది. అందువల్ల ఇలాంటి పనులు చేయాల్సి వస్తే మరో గదిలో పూర్తి చేసి, నిద్రపోయే సమయంలో మాత్రమే పడకపైకి వెళ్లడం మంచిది. నిద్ర సమస్యలు లేదా స్వల్ప స్థాయి నిద్రలేమి ఉన్నవారు ఆయుర్వేదంలో సూచించే కొన్ని ఆహార పద్ధతులను కూడా ప్రయత్నించవచ్చు. పడుకునే ముందు గోరువెచ్చని పాలలో చిటికెడు జాజికాయ, కొద్దిగా యాలకులు, మెత్తగా చేసిన బాదం కలిపి తీసుకోవడం మేలు చేస్తుంది. అలాగే పాలు, నీరు, తాజా వెల్లుల్లి కలిపి మరిగించి తయారు చేసిన వెల్లుల్లి పాలను తీసుకోవచ్చు. ఒక కప్పు పాలకు పావు కప్పు నీరు, ఒక వెల్లుల్లి రెబ్బను కలిపి మరిగించి, ద్రవం ఒక కప్పు పరిమాణంలో మిగిలిన తర్వాత తీసుకోవాలి.చెర్రీలు..చెర్రీలను క్రమం తప్పకుండా తీసుకోవడం కూడా మంచి నిద్రకు సహాయపడుతుంది. అలాగే ఒక కప్పు తాజా టమాటా రసంలో రెండు టీస్పూన్ల చక్కెర, చిటికెడు జాజికాయ కలిపి సాయంత్రం 4 నుంచి 5 గంటల సమయంలో తీసుకుని, రాత్రి భోజనాన్ని ముందుగానే ముగించాలి. నిద్రను మెరుగుపరచుకోవడానికి బ్రాహ్మి, అశ్వగంధ, శంఖపుష్పి, జటమాంసి వంటి కొన్ని మూలికలను కూడా ఉపయోగించవచ్చు. అయితే నిద్ర సమస్యలు తరచూ కొనసాగుతున్నప్పుడు లేదా ఎక్కువకాలంగా నిద్రలేమితో బాధపడుతున్నప్పుడు స్వయంగా మూలికలు లేదా ఇతర చికిత్సలు ప్రారంభించకుండా నిపుణులను సంప్రదించడం మంచిది.

## చర్మానికి, శిరోజాలకు ఎంతో మేలు చేసే రైస్ బ్రాన్ ఆయిల్.. ఎలా ఉపయోగించాలంటే..



చర్మం, జుట్టు సంరక్షణ కోసం సహజ నూనెలను ఉపయోగించడం ఇటీవలి కాలంలో బాగా ప్రాచుర్యం పొందింది. చర్మాన్ని మృదువుగా, కాంతివంతంగా, తేమగా ఉంచడంలో కొన్ని సహజ నూనెలు ఉపయోగపడతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. వంటల్లో, సలాడ్ డ్రెస్సింగ్‌గా ఉపయోగించే రైస్ బ్రాన్ ఆయిల్ కూడా చర్మం, జుట్టు సంరక్షణలో ఉపయోగపడే నూనెల్లో ఒకటిగా పేర్కొంటున్నారు. ఇందులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. బియ్యం గింజపై ఉండే బయటి పొరను రైస్ బ్రాన్ అంటారు. ఈ పొర నుంచి తీసే నూనెనే రైస్ బ్రాన్ ఆయిల్‌గా పిలుస్తారు. ఇందులో పాలీ అన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్లు, ఫ్లేవనాయిడ్లు వంటి పదార్థాలు ఉంటాయి. ఇవి చర్మం, జుట్టు ఆరోగ్యానికి ఉపయోగపడతాయి.తలకు మృదువుగా మసాజ్ చేస్తే..రైస్ బ్రాన్ ఆయిల్‌లో ఒమెగా 3, ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్లు ఉండటంతో జుట్టుకు పోషణ అందించడంలో సహాయపడతాయి. ముఖ్యంగా చిట్లిపోయే లేదా గజిబిజిగా ఉండే జుట్టుకు ఈ నూనె ఉపయోగపడుతుంది. జుట్టు కడగడానికి ముందు రైస్ బ్రాన్ ఆయిల్‌తో తలకు మృదువుగా మసాజ్ చేయడం వల్ల హెయిర్ ఫోలికల్స్ ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడతాయి. ఎండలోని అల్ట్రావయొలెట్ కిరణాల వల్ల చర్మం దెబ్బతినే అవకాశం ఉంటుంది. రైస్ బ్రాన్ ఆయిల్‌ను చర్మంపై మృదువుగా మసాజ్ చేయడం వల్ల సూర్యకిరణాలు, కాలుష్యం వల్ల కలిగే ప్రభావాలను కొంతవరకు తగ్గించడంలో సహాయపడుతుంది. అయితే దీన్ని సహజమైన సన్‌స్క్రీన్‌గా ఉపయోగించవచ్చు. సూర్యరశ్మి నుంచి రక్షణ కోసం ప్రత్యేక సన్‌స్క్రీన్‌కు ఇది ప్రత్యామ్నాయం అని మాత్రం భావించకూడదు.మేకప్‌ను తీసేందుకు..రైస్ బ్రాన్ ఆయిల్‌లో ఉండే సహజ యాంటీ ఆక్సిడెంట్లు మేకప్‌ను తొలగించడంలో కూడా సహాయపడతాయి. ఇందులో ఉండే విటమిన్ ఇ చర్మంలోని పొరల్లోకి చొచ్చుకుపోయే లక్షణాన్ని కలిగి ఉండటంతో, మేకప్ తొలగించిన తర్వాత చర్మం మృదువుగా, తేమగా ఉండేందుకు ఉపయోగపడుతుంది. ఈ నూనెలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి పోషణను అందించడంతోపాటు చర్మాన్ని యవ్వనంగా ఉంచడంలో సహాయపడతాయి. అలాగే జుట్టు త్వరగా తెల్లబడే ప్రక్రియను ఆలస్యం చేయడంలోనూ రైస్ బ్రాన్ ఆయిల్ ఉపయోగపడుతుంది. గోరువెచ్చని రైస్ బ్రాన్ ఆయిల్‌తో వారానికి రెండుసార్లు జుట్టుకు మసాజ్ చేయడం, షాంపూలో రెండు మూడు చుక్కల నూనె కలపడం వల్ల ప్రయోజనం పొందవచ్చు.

కళ్ల సమస్యలకు..కళ్ల కింద నల్లని వలయాలు, ఉబ్బినట్లు కనిపించే కళ్ల సమస్యతో బాధపడేవారికి కూడా రైస్ బ్రాన్ ఆయిల్ ఉపయోగపడుతుంది. కళ్ల చుట్టూ రక్త ప్రసరణను మెరుగుపరచడంలో ఇది సహాయపడుతుంది. నూనెలో అధికంగా ఉండే స్టెరాల్స్ కళ్ల కింద చర్మాన్ని కాంతివంతంగా మార్చడంలో, డార్క్ సర్కిల్స్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. అయితే చర్మం లేదా జుట్టుపై ఏదైనా సహజ నూనెను ఉపయోగించే ముందు, ముఖ్యంగా సున్నితమైన చర్మం ఉన్నవారు, చిన్న ప్రాంతంలో పరీక్షించి చూడటం మంచిది. ఏదైనా అలర్జీ లేదా చర్మ సమస్య కనిపిస్తే ఉపయోగించడం ఆపి నిపుణులను సంప్రదించడం అవసరం.

# పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి.

● గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనే లు గోపాల్



**పలాస ప్రజావాణి ప్రతినిధి** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో గల శ్రీ చైతన్య స్కూల్ నందు గ్రీన్ ఆర్మీ వారి ఆధ్వర్యంలో బాదం చెర్రీ పండ్లను నిచ్చే మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీఋషి కేస్ దాస్ మాట్లాడుతూ ఒక మనిషి ఒక మొక్క అనే ఆలోచనను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని కోరారు.. సోమవారము నాటిన ఒక మొక్క రేపటి తరాలకు స్వచ్ఛమైన గాలి నీడ, వర్షాలు, జీవనాధారాన్ని ఇస్తాయని తెలియజేశారు.ఏపీ ఎన్జీవోస్ మరియు గ్రీన్ ఆర్మీపలాస అధ్యక్షులు బోనెల గోపాల్ మాట్లాడుతూ.. పిల్లలు చిన్నతనం నుంచి పర్యావరణం పట్ల అవగాహన కలిగి.. జన్మదిన సందర్భంగా ఒక మొక్కని నాటాలని పిల్లల్ని కోరారు. ప్లాస్టిక్ వినియోగాలు తగ్గించాలని... అలాగే నీటిని సంరక్షించి.. నీటిని వృధా చేయరాదని కోరారు. ఈ కార్యక్రమంలో డీన్ ఎస్ జోగారావు ,ఐకాన్ ఇన్చార్జ్ కొండల షణ్ముఖరావు ప్రైమరీ ఇన్చార్జి నీలవేణి ఉపాధ్యాయులు మూల మనోజ్ ,ఏవో జై బాబు తదితరులు పాల్గొన్నారు.

## కాశీబుగ్గ లోనీ ఎస్ బి ఎస్ హైస్కూల్లో నాసా ముక్త భారత్ అభియాన్ .కార్యక్రమాన్ని ప్రారంబించారు.








**పలాస ప్రజావాణి ప్రతినిధి :** శ్రీకాకుళం జిల్లాలోనీ పలాస మున్సిపాలిటీ పరిధిలో నీ కాశీబుగ్గ నీ ఎస్ బీఎస్ హైస్కూల్లో వ్యవస్థాపక ముక్త భారత్ ప్రచార యాత్ర లో భాగంగా కాశీబుగ్గ ఎస్ బి ఎస్ హై స్కూల్లో సోమవారము ప్రారంభించారు . ఈ సందర్భంగా నిర్వాహకులు విద్యార్థులను ఉద్దేశించి కుమారి కిరణ్మయి వివరించారు భారతదేశంలో మొత్తం మీద సుమారు పది కోట్ల మంది వ్యసనముక్తులుగా చేయుటకు లక్ష్యంగా ఓం శాంతి మౌంట్ అబూ ఆదేశానుసారము ఇండియన్ గవర్నమెంట్ సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ మరియు నార్కో కంట్రోల్ బ్యూరో వ్యవహార మంత్రిత్వ శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా పాలుపంచుకుంటున్నాయి. దీనిలో భాగంగా కాశీబుగ్గ ఓం శాంతి ఆశ్రమం ఇచ్ఛాపురం నుండి టెక్కలి వరకు మరియు అన్ని కాలేజీలకు ప్రచారంలో భాగంగా వ్యసనాల వల్ల కలుగు నష్టాలను వివరిస్తున్నారు నేడు కాశీబుగ్గ ఎస్ బి ఎస్ స్కూల్ నందు మొబైల్ వల్ల కలిగే నష్టాలు ఆరోగ్యకరమైన అలవాట్లు మంచి వాళ్లతో స్నేహం మొదలగు విషయాలను అవగాహన కలిగించారు. అనంతరం ఎస్బిఐ స్కూల్ చిన్నారులతో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో కైలాస్ బాయి శ్రీను బాయి కిరణ్మయి మరియు పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట్రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అధ్యక్షులుగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపిన దొనస్వామి



**అనంత పురం ఆగస్టు 10 మన ప్రజా వాణి** కురుబ సంఘం జిల్లా అధ్యక్షునిగా నాకు సహకరించిన కురుబ సంఘం రాష్ట్ర ఎస్.కె మల్లికార్జున కి అలాగే అనంతపురం జిల్లా ప్రతి ఒక్క కుల బాంధవులకు యువతకు ప్రతి ఒక్కరికి నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు దొనస్వామి కృతజ్ఞతలు తెలియజేశారు. కురుబ కులస్తుల కు అండగా ఉంటానని వారి సంక్షేమమే తన లక్ష్యమని ఆయన తెలిపారు.

# శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి సూర్య గ్లోబల్ స్కూల్ తరఫున ఆషాడ మాసం సారె సమర్పణ.



**పెనుగంచిప్రోలు ఆగస్టు 10 మన ప్రజావాణి** పెనుగంచిప్రోలు గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి ఈరోజు సూర్య గ్లోబల్ స్కూల్ యాజమాన్యం మరియు సిబ్బంది ఆషాఢ మాసం సందర్భంగా భక్తిశ్రద్ధలతో సారె సమర్పించారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి సారెను అమ్మవారికి అందజేశారు, అనంతరం సారె తీసుకువచ్చిన వారికి వేద పండితుల ఆశీర్వచనం, అన్నప్రసాదం అందజేశారు,ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో జంగం శ్రీనివాసరావు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బద్ధుల కృష్ణమోహన్, నవీన్, దేవస్థానం చైర్మన్ చుంచు రమేష్, స్కూల్ డైరెక్టర్ కవిత తదితరులు పాల్గొన్నారు.

# మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి...



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** చేగుంట మండల కేంద్రంలో శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం డిష్ రాజు గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు పాల్గొని భక్తులతో కలిసి బోనాల ఉత్సవాల్లో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు, ప్రజలు ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.బోనాల మహోత్సవాలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులు, భక్తులు, ప్రజలకు ఎమ్మెల్యే గారు శుభాకాంక్షలు తెలిపారు.

# వైసీపీ ప్రభుత్వంలో ఒక డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వలేదు

- డీఎస్సీ ద్వారా లక్షల మంది కి ఉద్యోగ అవకాశాలు కల్పించాం
- 16, 347 పోస్టులతో డీఎస్సీ ముందుకు తీసుకొస్తే, జగన్ కోర్టుకు వెళ్లి కేసులు వేశారు
- మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి



**అనంత పురం బ్యూరో ఆగస్టు 10 మన ప్రజా వాణి** రాష్ట్రంలో ఎక్కడ చూసినా చేతకాని వైసీపీ నాయకులు రోడ్లపైకి వచ్చి సభలు పెట్టి కూటమి ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లాపల్లవి పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని మార్కెట్ యార్డు కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ఒక్కసారి మీరు గతంలో మీ నాయకుడు ఏం చెప్పారో వాటిని వెనక్కి వెళ్లి చూసుకుంటే, మీకే సమాధానం దొరుకుతుంది. అని మీ అందరికీ తెలియజేయడం జరుగుతోంది. ఎందుకంటే గతంలో మీ నాయకుడు ప్రభుత్వం ఏర్పాటు చేయడం కోసం మాయమాటలు చెప్పి, ఆ రోజు ఏ విధంగా అయితే గద్దెనెక్కారో, ఆ తర్వాత మాట తప్పారో మీ అందరికీ కూడా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. 2014లో చంద్రబాబు నాయుడు 9,061, 2018లో 7,729 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశారు. మీ నాయకుడు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డీఎస్సీ ఇస్తామని మాయమాటలు చెప్పి గద్దెనెక్కారు. కానీ ఐదేళ్ల పాలనలో ఒక్కరోజు కూడా డీఎస్సీ గురించి పట్టించుకోకుండా, ఒక్క పోస్టు కూడా ఇచ్చిన పాపాన పోలేదు. అదేవిధంగా 2024లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి సంతకం డీఎస్సీపైనే చేస్తామని చెప్పినట్టుగానే చేసి, 16,347 పోస్టులతో డీఎస్సీని ముందుకు తీసుకొస్తే వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి కోర్టుకు వెళ్లి కేసులు వేశారన్నారు. వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఎన్ని ఇబ్బందులు పెట్టినప్పటికీ, టిడిపి అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చివరకు 16,347 పోస్టులతో డీఎస్సీని ముందుకు తీసుకొచ్చారు. ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన మా నాయకుడు ఎక్కడ? ఐదేళ్ల పాటు డీఎస్సీ గురించి పట్టించుకోకుండా ఉన్న మీ నాయకుడు ఎక్కడ? ఈరోజు మీరు దగా డీఎస్సీ పేరుతో రోడ్డెక్కితే అన్నీ నిజాలు అయిపోతాయని అనుకుంటున్నారా? అతి త్వరలో మరో డీఎస్సీని కూడా విడుదల చేసి, మరింత మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చైర్ పర్సన్ బల్లా పల్లవి స్పష్టం చేశారు.డీఎస్సీ అంటే టీడీపీ.. టీడీపీ అంటే డీఎస్సీ అని, 1995 నుంచి 2004 వరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 9 ఏళ్లలో ప్రతి ఏడాది డీఎస్సీ నోటిఫికేషన్లు విడుదల చేసి లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారని అన్నారు. 2014 నుంచి 2019 వరకు వేలాది మందికి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఉద్యోగాలు భర్తీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ బల్లా పల్లవి హెచ్చరించారు.

# దగా డీఎస్సీకి వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ భారీ పాదయాత్ర

● వైఎస్సార్ విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ.. భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు






**మన ప్రజావాణి పుంగనూరు: ఆగష్టు 10**దగా డీఎస్సీకి వ్యతిరేకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పుంగనూరులో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సూచనలు, ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి మార్గదర్శకత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాదయాత్ర చేపట్టారు.పట్టణంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైన ర్యాలీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. తొలుత భారీగా బైక్ ర్యాలీ నిర్వహించిన పార్టీ శ్రేణులు అనంతరం పాదయాత్రగా ముందుకు సాగుతూ డీఎస్సీలో జరిగిన అవకతవకలపై నిరసన వ్యక్తం చేశారు. నిరుద్యోగ యువతకు అన్యాయం జరిగితే సహించేది లేదంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమానికి పుంగనూరు రూరల్, పుంగనూరు పట్టణం, చౌడేపల్లి, సోమల, సదుం, పులిచెర్ల, రొంపిచర్ల మండలాల నుంచి రాష్ట్ర, జిల్లా ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, పంచాయతీ నాయకులు, యువత, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు డీఎస్సీ ద్వారా ఉద్యోగాల కోసం ఆశగా ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. డీఎస్సీ ప్రక్రియలో చోటుచేసుకున్న అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధిత నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొనడంతో పుంగనూరులో నిరసన కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.

# జిల్లా అధ్యక్షునిగా మరో సారి రాజహంసకే పట్టం కట్టిన కురుబ కులస్తులు

- 78% శాతంతో విజయ డంకా మోగించిన వైనం
- 3097 ఓట్లు సాధించిన రాజహంస
- సామాజిక సేవలో పునీతుడైన రాజహంస



**అనంత పురం బ్యూరో ఆగస్టు 10 మన ప్రజా వాణి** అనంతపురం జిల్లా కురుబ సంఘం అధ్యక్షులుగా రాజహంస శ్రీనివాసుల కె మరొకసారి కురుబ కులస్తులు ఓటింగ్ ద్వారా ఎన్నుకున్నారు. ముగ్గురు అభ్యర్థులు పోటీలో నిలవగా రాజహంస శ్రీనివాసులకు మొత్తం 4 వేల ఓట్లు పోలు కాగా 3097 ఓట్లు రాజహంస శ్రీనివాసులకు మద్దతు తెలిపారు. రెండోసారి రాజ హంస శ్రీనివాస్ విజయ ఢంకా మోగించారు.శనివారం ఉదయం 11 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఓటింగు జరిగింది. 4 వేల మంది ఓటర్లు ఎన్నికల్లో పాల్గొన్నారు. కురుబ సంఘం జిల్లా అధ్యక్షులకు రాజహంస శ్రీనివాసులు, ఎస్కే మల్లికార్జున, బోరంపల్లి ఆంజనేయులు పోటీలో ఉన్నారు. 4 వేల మంది అనంతపురం జిల్లా కురుబ కులస్తులు ఓటింగ్లో పాల్గొనగా 3097 ఓట్లు రాజా హంస శ్రీనివాసులకు వేసినట్లు తెలుస్తోంది. ఎస్కే మల్లికార్జున కు 750 ఓట్లు, బోరంపల్లి ఆంజనేయులకు 110 ఓట్లు దక్కినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా రాజహంస శ్రీనివాసులు మాట్లాడుతూ అనంతపురం జిల్లా ఏడు నియోజకవర్గాల వారు శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు ఓట్లు వేశారని తనకు 3097 ఓట్లు దక్కాయని రెండవ స్థానంలో ఎస్కే మల్లికార్జున, మూడో స్థానంలో బోరంపల్లి ఆంజనేయులు ఉన్నారని ఆయన తెలిపారు. ఎస్కే మల్లికార్జున కు 750 ఓట్లు వచ్చాయని బోరంపల్లి ఆంజనేయులుకు 110 ఓట్లు వేశారని ఆయన స్పష్టం చేశారు. తనను 3097 ఓట్లు 78%తో అతి భారీ మెజార్టీతో గెలిపించినందుకు కురుబ కులస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కురుబ కులస్తులకు అత్యధికంగా జడ్పిటిసి, ఎంపీటీసీ, మున్సిపాలిటీ, నగర పాలక ఎన్నికల్లో రాజకీయ పార్టీలు అత్యధికంగా స్థానాలు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లాలో 2029లో జరగబోవు ఎన్నికలకు రాజకీయ పార్టీలు ఒక ఎంపీ ,ఒక ఎమ్మెల్యే సీట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. కురుబలకు అత్యధిక స్థానాలు కేటాయించిన పార్టీకి తమ మద్దతు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం నాయకులు కేసి నాగన్న, పిడుగు కృష్ణమూర్తి, కొనకొండ్ల ఈశ్వరయ్య, ఎల్ఐసి వెంకటేశు, రామకృష్ణ లను ఉపాధ్యక్షులుగా, కార్యదర్శులుగా కోశాధికారిగా ఎన్నుకున్నట్లు రాజహంస శ్రీనివాసులు తెలిపారు.

సామాజిక సేవా కార్యక్రమాల్లో పునీతుడైన రాజహంస

రాజహంస శ్రీనివాస్ అంటే ఉమ్మడి జిల్లా వారికి సుపరిచితుడే . జిల్లాలో శ్రీనివాస్ అంటే చాలామందికి తెలియదు. అయితే రాజహంస అని మొదటి పేరు పిలిస్తే ప్రతి ఒక్కరూ గుర్తుపడతారు. రాజహంస పేరుతో జిల్లాలో ఎన్నో కన్స్ట్రక్షన్స్ చేసి నాణ్యత మైన క్వాలిటీతో అపార్ట్మెంట్లు నిర్మించారు. అందువల్ల రాజహంస శ్రీనివాస్ కు రాజహంస అనే పేరుతో పిలిస్తే చాలు జిల్లా ప్రజలంతా గుర్తిస్తారు. ఈ నేపథ్యంలో రెండో మారు ఎన్నికైన రాజ హంస శ్రీనివాసులు సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉన్నారు. అనంతపురం జిల్లా నుంచి వచ్చే కురుబ కులస్తులకు ప్రత్యేకంగా తన అపార్ట్మెంట్లో ఉన్న గెస్ట్ హౌస్ ను ఇవ్వడం జరిగింది. అనంతపురం నగరంలోని ఏర్నాల కొట్టాలలో కురుబ విద్యార్థినిలకు ప్రత్యేకంగా హాస్టల్ ను ఏర్పాటు చేశారు. ప్రతిసారి గెలుపొందిన ప్రజా ప్రతినిధులకు సన్మాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రతి ఏడాది డిగ్రీ పూర్తిచేసిన వారికి ప్రత్యేకంగా కోచింగ్ సెంటర్లు ఏర్పాటుచేసి కోచింగ్ ఇప్పించి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలుస్తోంది. 2013 సంవత్సరం నుంచి ఇప్పటివరకు కురుబ విద్యార్థినిలకు ప్రత్యేకంగా కోచింగ్ సెంటర్ ఏర్పాటుచేసి ట్రైనింగ్ ఇస్తూ వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. కులమంతా ఐక్యంగా ఉండాలనే ఉద్దేశంతో 2023లో గుడికట్ల సంబరాలు భారీ ఎత్తున నిర్వహించారు. 250 గుడికట్లను తీసుకొచ్చి అనంతపురం లో సంబరాలు నిర్వహించి కురుబల చరిత్ర గురించి ప్రజలందరికీ వివరించారు. తమ సొంత నిధులతో రెండు కనకదాసు విగ్రహాలను తెప్పించి కనకధాశ విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఇటీవల ఎంబిబిఎస్ విద్యార్థినికి లక్ష రూపాయలు ఇవ్వడంతో పాటు ఎంబిబిఎస్ పూర్తయ్య వరకు తాను ఆ విద్యార్థిని చదివిస్తానని హామీ ఇచ్చారు.

# శాంతియుతంగా నిరసన ర్యాలీ చేపట్టిన విశాఖ జిల్లా అధ్యక్షులు కె. కె రాజు ను. జంక్షన్ వద్ద అక్రమంగా అరెస్టు చేసిన పోలీసులు

- డీఎస్సీలో జరిగిన అక్రమాలపై విశాఖ ఉత్తర నియోజకవర్గంలో భారీ నిరసన..
- ర్యాలీ లో పాల్గొన్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం మహిళా విభాగం అధ్యక్షురాలు మరియు విశాఖపట్నం తూర్పు నియోజకవర్గం పరిశీలకులు పేడాడ రమణికుమారి





**పలాస ప్రజావాణి ప్రతినిధి :**డీఎస్సీలో జరిగిన అక్రమాలపై సీబీఐ ఎంక్వైరీ వేయాలని.. కారకుడైన విద్యాశాఖ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని.. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని.. నిరుద్యోగ భృతి 3000 వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ". విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త , కె.కె రాజు , ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ జరిగింది.ఈ కార్యక్రమంలో నిరుద్యోగులు, విద్యార్థులు,మేధావులు మరియు మాజీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ప్రచార విభాగం జోన్ -1 ప్రెసిడెంట్ రవిరాజు,మాజీ కార్పొరేటర్లు అల్లు శంకర్ రావు, అనిల్ కుమార్ రాజు, పద్మరెడ్డి,వావిల్లపల్లి ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, భర్కట్ ఆలీ, సేనాపతి అప్పారావు, పామెటీ బాబ్జి,దల్లి రామకృష్ణ రెడ్డి,వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి,పైడి రమణ,బల్ల శ్రీను, అశోక్ రెడ్డి, బొడేటి కిరణ్,బి శెట్టి ప్రసాద్, జకంపూడి సత్యనారాయణ, హబీబ్, సుకుమార్, డోప్ప శ్రీను, ఐ రవికుమార్, వేణు, ధమావంతి, చిరంజీవి, ఎరం శెట్టి శ్రీను, రాష్ట్ర, జోనల్, జిల్లా, నియోజకవర్గ నాయకులు కిరణ్ రాజు,తాడి జగన్నాధరెడ్డి,దివ్య కళ, దుప్పలపూడి శ్రీనివాస్ అంబటి శైలేష్ యం.సునీల్, భోగవల్లి గోవింద్, తిరుమలరావు,పద్మ శేఖర్,కె వి బాబా, నీలిరవి, మెరువ గణేష్, కరి రామారెడ్డి, పి.ఈశ్వరి, దేవివిశాలాక్షి, రాయుడుశ్రీను, గుజ్జుధీరజ్ కుమార్, సబ్బవరపు శ్రీను,నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు, మువ్వల సంతోష్, పి. హరి,నితీష్, పి.సునీత,షేక్ బాబ్జి,సతీష్, లక్ష్మణరావు బాధ శ్రీను, భద్రి,తాటిపూడి రత్నం,కె. సూర్య,అనిల్ శర్మ,వార్డు పరిశీలకులు,వార్డు అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు,వార్డు వైస్ ప్రెసిడెంట్, మహిళలు, సచివాలయం అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు,మహిళలు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మంగళవారం, ఆగస్టు 11, 2026

మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# రాజ్యాంగ విలువలే మా ప్రాధాన్యం

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక నేషనల్ అకాడమీ ఆఫ్ లీగల్ స్టడీస్ అండ్ రీసెర్చ్ (నల్సార్) విశ్వవిద్యాలయంలో విద్యార్థులు, వర్సిటీ అధికారుల మధ్య వివాదం చెలరేగింది. రానున్న స్నాతకోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా భారత ప్రధానన్యా యమూర్తి సూర్యకాంత్‌ను ఆహ్వానించాలన్న వర్సిటీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పలువురు విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఈ మేరకు వివిధ బ్యాచ్‌లకు చెందిన సుమారు 350 నుంచి 450 మంది విద్యార్థులు వర్సిటీ పరిపాలనా విభాగానికి ఆరు వేర్వేరు వినతిపత్రాలను సమర్పించారు. రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉండేలా ఈ ఆహ్వానాన్ని పునఃపరిశీలించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఇటీవల కాక్రోజ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో యువత చలో సంసద్ ఆందోళన చేపట్టగా.. నిరసనకారులపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. పోలీసుల దౌర్జన్యం, అణచివేతకు సంబంధించిన ఆరోపణల విచారణ సందర్భంగా సీజేఐ సూర్యకాంత్ చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని విద్యార్థులు తమ లేఖల్లో పేర్కొన్నారు. 'మాకు వీడియోల పట్ల ఆసక్తి లేదు.. చూసేందుకు మాకు సమయం లేదు.. మా సమయాన్ని వృథా చేయవద్దుట అంటూ న్యాయస్థానంలో ఆయన చేసిన వ్యాఖ్యలు బాధ్యతాయుతంగా లేవని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. పౌరుల ప్రాథమిక హక్కులను కాపాడాల్సిన అత్యున్నత న్యాయస్థానం నుంచి ఇలాంటి స్పందన రావడం తీవ్ర నిరాశను కలిగించిందని వారు అభిప్రాయపడ్డారు. సాధారణంగా ప్రతి ఏటా నల్సార్ స్నాతకోత్సవానికి భారత ప్రధానన్యాయమూర్తిని ముఖ్య అతిథిగా ఆహ్వానించడం ఆనవాయితీగా వస్తోంది. అయితే, విశ్వవిద్యాలయం తమకు నేర్పిన రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణ వంటి అంశాలకు ఈ ఆహ్వానం విరుద్ధంగా ఉందని విద్యార్థులు వాదిస్తున్నారు. 'ఒక విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం అనేది కేవలం డిగ్రీలను ప్రదానం చేసే వేడుక మాత్రమే కాదు. అది సంస్థ నమ్మే విలువలకు అద్దం పట్టాలి. పోలీసుల దౌర్జన్యాలను తేలికగా తీసుకునే ప్రముఖుల చేతుల మీదుగా పట్టాలు అందుకోవడం మా విద్యార్థి లోకానికి ఇబ్బందికరంగా ఉంది' అని విద్యార్థులు తమ లేఖల్లో స్పష్టం చేశారు. జెన్- జీ నిరసనలపై =ూ చీఫ్ సంచలన వ్యాఖ్యలుఈ విషయమై జూలై 23న తొలి వినతిపత్రాన్ని వైస్-ఛాన్సలర్, రిజిస్ట్రార్, ప్రొఫెసర్లకు సమర్పించగా.. దానికి మద్దతుగా మరో ఐదు బ్యాచ్‌ల విద్యార్థులు వరుస లేఖలను అందించారు. అయితే, విద్యార్థుల నుంచి ఇంత పెద్ద ఎత్తున వినతిపత్రాలు వెల్లువెత్తినప్పటికీ వర్సిటీ యంత్రాంగం నుంచి ఇంతవరకు ఎటువంటి అధికారిక స్పందన రాలేదు. వైస్-ఛాన్సలర్ శ్రీకృష్ణ దేవ రావును సంప్రదించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. మరోవైపు.. రిజిస్ట్రార్ మాత్రం తనకు ఈ వినతిపత్రాల గమనార్హం. తాము సీజేఐ పదవిని ఎంతో గౌరవిస్తామని, కానీ నల్సార్‌లో తాము నేర్చుకున్న రాజ్యాంగ స్ఫూర్తికి భంగం కలిగించే అంశాలను మాత్రం సమర్థించలేమని స్టూడెంట్ బార్ కౌన్సిల్ ప్రతినిధులు తేల్చిచెప్పారు. ఈ అంశంపై వర్సిటీ అధికారులు సానుకూలంగా స్పందించి, విద్యార్థి ప్రతినిధులతో చర్చలు జరిపి తగిన నిర్ణయం తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఇలా విద్యార్థులు, యాజమాన్యం మధ్య నెలకొన్న ఈ ఘర్షణ వాతావరణం ప్రస్తుతం సర్వత్రా చర్చనీయాంశమైంది.




# ప్రియాంక కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుంది



**హైదరాబాద్, ఆగస్టు 10 :** వైద్య విద్యార్థిని ప్రియాంక మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరి హెచ్చరించారు. గాంధీ ఆస్పత్రిలోని మార్చురీలో ప్రియాంక భౌతికకాయాన్ని మంత్రి వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమా ర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమెకు నివాళులు అర్పించారు. ప్రియాంక తండ్రిని వారు ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ప్రియాంక ఘటన అత్యంత దని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించి తమకు, అధికారులకు ప్రియాంక కుటుంబాన్ని పరామర్శించాలని ఆదేశాలు ఇచ్చారని మంత్రి అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా కఠిన నిర్ణయాలు తీసుకోవడం అవసరమని చెప్పుకొచ్చారు. ప్రియాంక కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. చట్టాల్లో ఉన్న లొసుగులను ఆసరా చేసుకొని నిందితులు తప్పించుకోకుండా కఠినతరం చేయాలని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ సర్కార్‌పై పొంగులేటి అబద్దాలు



**హైదరాబాద్, ఆగస్టు 10** కాంగ్రెస్ సర్కార్ అలవికాని హామీలిచ్చి అమలు చేయలేక గత ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూ కాలమెల్లదీస్తుందని ప్రత్యేకించి చెప్పనసరం లేదు. కాంగ్రెస్ సర్కార్ పనితీరు ఎలా ఉందో తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన కామెంట్స్ మరోసారి చెప్పకనే చెబుతున్నాయి. కమలాపూర్ మండలంలో కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వం తరపున ఇంకా కొన్ని కార్యక్రమాలు చేయాల్సి ఉంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఆనాటి ప్రభుత్వం కొల్లగొట్టిన కారణంగా అనుకున్నన్నీ ఇంకా పూర్తిగా ఇవ్వలేదు. తప్పకుండా ఇచ్చి తీరుతామని అన్నారు. దీంతో పక్కన ఉన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కలగజేసుకొని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల గురించి అబద్ధాలు చెప్తున్నారంటూ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై కౌశిక్ రెడ్డి ఫైర్ అయ్యారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వర్సెస్ కౌశిక్ రెడ్డి అప్పుల పేరుతో కాంగ్రెస్ తప్పించుకునే డ్రామాలు ఆపాలని పొంగులేటితో సభా వేదికపైనే కౌశిక్ రెడ్డి వాగ్వాదానికి దిగారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

# హర్ ఘర్ తిరంగా' అభియాన్‌లో ప్రతి భారతీయుడు భాగస్వామి కావాలి

**హైదరాబాద్, ఆగస్టు 10 :** ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సూచించారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా' అభియాన్ కార్యక్రమాన్ని రాష్ట్రమంతా విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసేలా బీజేపీ శ్రేణులు కృషి చేయాలని కోరారు. 'హర్ ఘర్ తిరంగా అభియాన్' కార్యక్రమాన్ని పురస్కరించుకుని బండి సంజయ్ హైదరాబాద్‌లోని తన నివాసం వద్ద జాతీయ జెండాను ఈరోజు (సోమవారం) ఎగురవేశారు. అనంతరం పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొనేందుకు ఆయన ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మీడియాకు బండి సంజయ్ ఒక ప్రకటన విడుదల చేశారు. 'తిరంగా యాత్ర'లను విజయవంతంగా నిర్వహించాలి..దేశవ్యాప్తంగా



'హర్ ఘర్ తిరంగా' అభియాన్ కార్యక్రమాలను చేపడుతున్నట్లు బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

నుంచి 'హర్ ఘర్ తిరంగా అభియాన్' కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో 'తిరంగా యాత్ర'లను విజయవంతంగా నిర్వహించాలని బీజేపీ శ్రేణులను బండి సంజయ్ కోరారు. కుల, మత, వర్గాలకు అతీతంగా ప్రతి భారతీయుడు, విద్యార్థులు పెద్దఎత్తున భాగస్వామ్యమై స్వచ్ఛందంగా తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశంపై తమకున్న భక్తిభావాన్ని చాటుకోవడానికి ఇది సువర్ణావకాశమని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలను శుద్ధి చేయాలి..స్వాతంత్ర్య దినోత్సవానికి ముందుగా, ఆగస్టు 12వ తేదీ నుంచి 14వ తేదీ వరకు మహాపురుషులు, స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలను శుద్ధి చేసి, స్మారక చిహ్నాల చుట్టూ ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని బీజేపీ శ్రేణులను బండి సంజయ్ కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో, ప్రతి కూడలిలో తిరంగా ర్యాలీలు, దేశభక్తి ప్రదర్శనలు, ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ప్రతి పౌరుడిని మానసికంగా దేశంతో అనుసంధానించే ఒక గొప్ప సామాజిక ఉద్యమంగా ఈ కార్యక్రమం రూపాంతరం చెందిందని తెలిపారు. ప్రతి ఏడాది ఇది ఘనంగా జరుగుతోందని గుర్తుచేశారు. 'మన జాతీయ త్రివర్ణ పతాకం దేశ ప్రజలందరి ఐక్యతకు, సమైక్యతకు, అఖండతకు ప్రతీక అని వెల్లడించారు. ప్రతి ఇంటా దేశభక్తి వాతావరణం పరిమళించేలా ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసేలా చూసి 'హర్ ఘర్ తిరంగా' అభియాన్‌ను విజయవంతం చేయాలని బండి సంజయ్ కోరారు.

# గాంధీలో ఆధునిక హార్ట్ లంగ్ మిషన్ అందుబాటులోకి - రూ. లక్షల్లో ఖర్చయ్యే చికిత్స ఇకపై ఉచితం

**హైదరాబాద్, ఆగస్టు 10** పేదలకు ప్రభుత్వ ఆసుపత్రులే దేవాలయల్లాం టివి. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి చూపించ్ుకునే స్థోమత లేక సర్కారు దవాఖాన్లనే నము ్మకుని బతుకుతుంటారు. నొప్పి, రోగం ఏం వచ్చినా అక్కడికే వెళ్తారు. ఈ క్రమంలో వారికేదైన పెద్దరోగం వచ్చిందంటే చాలు ఇక ఆశలు వదులుకుంటారు. ఎందుకంటే రూ. లక్షలు ఖర్చు చేసేంత డబ్బు వారి దగ్గర ఉండదు. కొన్ని జబ్బులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా నయం చేసేందుకు వీలుండదు. ఆ జబ్బుకు అందించే చికిత్స ఆధునికతతో కూడుకున్నదై ఉంటుంది. అలాంటి ఆధునిక చికిత్సలు కేవలం ప్రైవేట్? ఆసుపత్రుల్లోనే జరుగుతుంటాయి. అయితే గుండె, ఊపిరితిత్తుల వంటి క్లిష్టమైన శస్త్ర చికిత్సల సమయంలో ఆధునిక హార్ట్ లంగ్ మిషన్ అనేది ఎంతో ముఖ్యమైంది. అయితే ఇందుకు ప్రైవేటు ఆసుపత్రుల్లో రూ. లక్షలు




ఖర్చు అవుతాయి. దానిని దృష్టిలో పెట్టుకుని పేదలకు ఉచితంగా గాంధీ ఆసుపత్రిలో రూ. 3 కోట్ల విలువైన ఆధునిక హార్ట్ లంగ్ మిషన్ అందుబాటులోకి వచ్చింది. దీంతో రోగులకు సులభంగా వైద్యులు చికిత్సలు షురూ చేశారు. ఈ యంత్రం పేషెంట్లకు సంజీవనిలా పనిచేస్తుంది. రోగుల తాకిడి ఎక్కువే : గాంధీ ఆసుపత్రిలో ప్రతి రోజూ కార్డియాలజీ, కార్డియో థోరాసిక్? ఓపీలకు రోగుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. కొందరు చిన్న పిల్లలకు పుట్టుకతోనే గుండెకు రంధ్రాలు ఉంటడంతో ఆసుపత్రిలో చేరుతారు. అత్యవసరం విభాగం కింద ఎంతో మంది వస్తుంటారు. ఆ సమయంలో రూ. లక్షలు ఖర్చయ్యే ఈ ఆధునిక చికిత్సలు లేకపోవడంతో కొందరు అక్కడే కన్నుమూస్తుంటారు. ఇక నుంచి అలాంటి క్లిష్టమైన పరిస్థితి ఉండదని వైద్యులు అంటున్నారు. ఎంత పెద్ద చికిత్సనైనా ఈ యంత్రం సాయంతో సులభంగా చేయవచ్చని వివరించారు. సర్జరీ సమయంలో మెదడు, మూత్రపిండాలు, కాలేయం వంటి ప్రధాన అవయవాలకు ఆక్సిజన్?ను ఈ యంత్రం ద్వారా అందించవచ్చని అంటున్నారు . ఈ సమస్య ఉన్న రోగులకు ఉపయోగం : సాధారణంగా గుండెకు సంబంధించిన సర్జరీలు ఏవైనా చేసినప్పుడు గుండె కొట్టుకోవడాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తారు. ఆ సమయంలో పేషెంట్?కు రక్తాన్ని సరఫరా చేసేందుకు ఈ యంత్రాన్ని ఉపయోగిస్తారు. ఇది శరీరంలోని చెడు రక్తాన్ని బయటకు తీసి ఆక్సిజనేషన్? చేస్తుంది. ఈ యంత్రంలో ఉండే కృత్రిమ ఊపిరితిత్తులు రక్తంలో నుంచి కార్బన్ డయాక్సైడ్‌ను తొలగిస్తాయి. పంప్ ద్వారా శుద్ధి చేసిన ఆక్సిజన్ ఉన్న రక్తాన్ని శరీరంలోకి పంపి రోగి ప్రాణాలను కాపాడుతుంది. ఊపిరితిత్తులు దెబ్బతిన్నప్పుడు వెంటిలేటర్ కూడా పనిచేయని పరిస్థితిలో రోగికి శ్వాస అందించి సంజీవనిలా పనిచేస్తుంది. గుండె మార్పిడి, ఊపిరితిత్తులు మార్పిడి సమయంలో కూడా ఇదే యంత్రాన్ని ఉపయోగిస్తారు. కొందరు చిన్న పిల్లలు, పెద్దల్లో గుండె రంధ్రాలు (ఏఎస్‌డీ, వీఎస్‌డీ)ను సరిచేసే శస్త్రచికిత్సల్లో దీన్ని వాడతారు.

# కోటి మందికిపైగా స్మార్ట్ రేషన్‌కార్డులు ఇవ్వబోతున్నాం

**సంగారెడ్డి, ఆగస్టు 10:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 15న జిల్లాలో పర్యటించనున్నారు. సంగారెడ్డిలో నూతన స్మార్ట్ రేషన్ కార్డులను సీఎం పంపిణీ చేయనున్నారు. ఈ సందర్భంగా ఈరోజు (సోమవారం) తారా డిగ్రీ కాలేజీలో హెలిప్యాడ్, అంబేద్కర్ స్టేడియంలో సభా స్థలిని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్ పరిశీలించారు. అనంతరం జగ్గారెడ్డి మాట్లాడుతూ... పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అరకొరగా రేషన్ కార్డులు ఇచ్చారని విమర్శించారు. కోటి 5 లక్షల మందికి కాంగ్రెస్ ప్రభుత్వంలో స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కమిట్‌మెంట్‌తో పని చేస్తోందని జగ్గారెడ్డి తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షించదగిన విషయమన్నారు. ఇది ప్రభుత్వ కార్యక్రమమైనా కాంగ్రెస్ పార్టీ తరఫున సీఎం రేవంత్‌కు ఘనంగా స్వాగతం పలుకుతామని చెప్పారు. సభని 50 వేల మందితో నిర్వహించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని జగ్గారెడ్డి పేర్కొన్నారు.



# నర్సంపేట మెడికల్ కాలేజీకి పెద్ది సుదర్శన్ రెడ్డి పేరు పెడతాం

**వరంగల్ జిల్లా :** ఎంతకాలం బతికినం అనేది కాదు.. ఎట్లా బతికినం అనేది ముఖ్యం : అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేటలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంస్మరణ సభకు హరీశ్ రావుతో కలిసి హాజరయ్యారు. పెద్ది చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పెద్ది సుదర్శన్ రెడ్డి అంతిమయాత్రకు వేలాది మంది తరలివచ్చారు. లక్షకు పైగా మంది 12 గంటల పాటు వర్షం పడుతున్నా ఎక్కడికి వెళ్లకుండా అంతిమయాత్రలో పాల్గొన్నారుఆయన ఎలాంటి వ్యక్తో తెలుపడానికి ఇదే నిదర్శమన్నారు. పెద్ది కోరుకున్నట్లు వచ్చే రెండేండ్లలో అధికారంలోకి వస్తామన్నారు. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత నర్సంపేటలోని మెడికల్ కాలేజీకి పెద్ది సుదర్శన్ రెడ్డి పేరు పెడతామన్నారు. భవిష్యత్ తరాలు గుర్తు చేసుకునే విధంగా ఘన నివాళులు అర్పిద్దామన్నారు.



# సాగునీటి కోసం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాసిన హరీశ్ రావు

**హైదరాబాద్, ఆగస్టు 10** తక్షణమే కాళేశ్వరం మోటర్లు ఆన్ చేసి రైతుల ఇబ్బందులు తొలగించాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి హరీశ్ రావు లేఖ రాశారు. రిజర్వాయర్లలో నీటిని సకాలంలో నింపకపోవడం వల్ల పంటలు సాగు కాక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఆందేళన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో వివిధ జిల్లాల్లో ఉన్న అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, బస్వాపూర్ రిజర్వాయర్లను నింపి, సుమారు 4 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందాలని,




దానికోసం కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మిడ్ మానేరు నుంచి మోటర్లను ఆన్ చేసి నీటి పంపింగ్ చేయాలని డిమాండ్ చేశారు. ఒకవైపు ఎల్‌నినో వల్ల తక్కువ వర్షపాతం, మరోవైపు ప్రాజెక్టుల్లో నీళ్లు లేక రైతులు ఆందోళనలో ఉన్నారు. వానాకాలం పంట సాగుకు సాగునీటి కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. అదేవిధంగా లోయర్ మానేరు డ్యామ్ (ావీణ) పూర్తి నీటి సామర్థ్యం 24 టీఎంసీలు కాగా, ప్రస్తుతం కేవలం 6.9 టీఎంసీల నీటి లభ్యత మాత్రమే ఉందన్నారు. మిడ్ మానేరు నుంచి లోయర్ మానేరుకు నీటిని నింపి ా=ూ్రా ాూూ+జు-2లోని ఆయకట్టుకు నీరు అందించి రైతులను ఆదుకోవాలని లేఖలో కోరారు. గత యాసంగి పంటలో కాళేశ్వరం ప్రాజెక్టులోని రిజర్వాయర్ల ఆయకట్టు పరిధిలో 4 లక్షల ఎకరాలు సాగైన విషయం గుర్తించి, ఈ వానాకాలం పంటకు, అదేవిధంగా వచ్చే యాసంగి పంటకు కూడా సాగునీరు అందేలా కాళేశ్వరం ప్రాజెక్టు అంతర్భాగంలోని అన్ని రిజర్వాయర్లను నింపాలని డిమాండ్ చేశారు.

# వైసీపీ రాజకీయ హత్యలకు పాల్పడుతోంది



**కర్నూలు, ఆగస్టు 10 (:** వైసీపీ నేతలపై ఏపీ మంత్రి టీజీ భరత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ రాజకీయ హత్యలకు పాల్పడుతోందని ధ్వజమెత్తారు. (సోమవారం) కర్నూలు జిల్లాలో మంత్రి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కర్నూలు వైసీపీ రౌడీ మూకలు హత్యలు, హత్యాయత్నాలతో అరాచకాలు సృష్టిస్తున్నారని ఆగ్రహించారు.ఇతియాజ్‌ను దారుణంగా హత్య చేశారు..పక్కా పథకం ప్రకారం టీడీపీ కార్యకర్త ఇంతియాజ్‌ను దారుణంగా హత్య చేశారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. హత్యకు గురైన ఆయన గడిచిన ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేశారని ప్రస్తావించారు. అప్పట్లో తన నామినేషన్ విత్ డ్రా చేసుకోవాలని వైసీపీ వర్గీయులు ఇంతియాజ్‌ను బెదిరించారని.. ఇంటికెళ్లి గొడవకు దిగారని తెలిపారు. ఆ తర్వాత ఆయన టీడీపీలో చేరారని వెల్లడించారు. హత్యకు గురైన ఇంతి యాజ్ హంద్రీనదిలో వైసీపీ కబ్జాలను బయట పెట్టారని చెప్పుకొచ్చారు. ఆది మనసులో పెట్టుకుని ఇంతియాజ్‌ను దారుణంగా హత్య చేశారని మంత్రి టీజీ భరత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మెడికో ప్రియాంక కుటుంబానికి రూ.20 లక్షల ఆర్థికసాయం - ప్రకటించిన సీఎం చంద్రబాబు

**రాజమహేంద్రవరం:** రాజమహేంద్రవరంలో యువకులు కారుతో ఢీ కొట్టిన ఘటనలో మృతిచెందిన వైద్య విద్యారి ్థని ప్రియాంక కుటుంబానికి రూ.20 లక్షల ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి చం ద్రబాబు అధికారులను ఆదేశించారు. ప్రియా ంక మృతి పట్ల సీఎం, డిప్యూటీ సీఎం సహా మంత్రులు విచారం వ్యక్తంచేశారు. నిర్లక్ష్యంగా కారు నడిపి ఆమె మృతికి కారణమైన నిందితులు ఇప్పటికే అరెస్టై జైల్లో ఉన్నారని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రియాంక మృతదేహానికి నేడు పోస్టుమార్టం నిర్వహించే అవకాశం ఉంది.మెడికో ప్రియాంక కుటుంబానికి రూ.20 లక్షల ఆర్థికసాయం - ప్రకటించిన సీఎం చంద్రబాబు (జుబు) రాజమహేంద్రవరంలో ఈ నెల 3వ తేదీన యువకులు కారుతో ఢీ కొట్టిన ఘటనలో వైద్య విద్యార్థిని ప్రియాంక ప్రాణాలు కోల్పోవడం బాధాకరం అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రియాంక మృతి చెందిందనే వార్త తనను తీవ్రంగా



కలిచివేసిందన్నారు. ఎంతో భవిష్యత్ ఉన్న వైద్య విద్యార్థిని ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై గతంలోనే ఓసారి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన సీఎం టెలీకాన్ఫరెన్స్‌లో మరోసారి మాట్లాడారు.బాధిత కుటుంబానికి అండగా : ప్రియాంక మృతికి కారణమైన నిందితులు ఇప్పటికే అరెస్టై జైల్లో ఉన్నారని ఎస్పీ వివరించగా నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి తీసుకున్న వారిపై కఠిన సెక్షన్లతో శిక్షలు పడేలా చూడాలని చంద్రబాబు ఆదేశించారు. ప్రియాంకకు ప్రమాదం జరిగిన తర్వాత రాజమహేంద్రవరంలో చికిత్స అందిం చడం, ఆ తర్వాత కుటుంబ సభ్యులు ఆమెను మె రుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలి ంచిన విషయాన్ని అధికారులు వివరించారు. బాధిత కుటుంబానికి రూ.20 లక్షల ఆర్థిక సాయం అందించాలని చంద్రబాబు అధికారు లను ఆదేశించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా మద్దతుగా ఉంటామని సీఎం భరోసా ఇచ్చారు.కఠిన శిక్షలు పడేలా చర్యలు : భవిష్యత్తులో వైద్యురాలిగా ఎంతోమందికి సేవలందించాల్సిన ప్రియాంక అర్ధాంతరంగా మృతి చెందడం బాధాకరమని ఉప ముఖ్యమ ంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. నిర్లక్ష్యంగా కారు నడిపి ఒక నిండు ప్రాణాన్ని బలిగొన్న నింది తులకు కఠిన శిక్షలు పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రియాంక ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రియాంక మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేసిన మంత్రి నిమ్మల రామానాయుడు ఆమె కుటుంబానికి ప్రభుత్వం అన్నిరకాలుగా అండగా ఉంటుందన్నారు.నేడు మృతదేహానికి పోస్టుమార్టం! : సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూసిన మెడికో ప్రియాంక మృతదేహానికి పోస్టుమార్టం ఇవాళ జరిగే అవకాశం ఉంది. రాజమహేంద్రవరం నుంచి ప్రియాంక తండ్రితోపాటు అక్కడి పోలీసులు హైదరాబాద్‌కు వెళ్లిన అనంతరం కుటుంబ సభ్యుల సమక్షంలో పంచనామా నిర్వహించనున్నారు. అనంతరం ప్రియాంక మృతదేహాన్ని కిమ్స్ ఆస్పత్రి నుంచి సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం పూర్తి చేయనున్నారు. ప్రస్తుతం ఆమె మృతదేహాన్ని కిమ్స్ ఆస్పత్రి మార్చురీలో ఉంచారు. అనంతరం ప్రియాంక మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించనున్నారు.

# ఏపీలో స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధం - పురపాలక, పంచాయతీరాజ్ శాఖలు గ్రీన్‌సిగ్నల్




రాష్ట్రంలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల కోలాహలం మొదలుకానుంది. 87 పుర, నగరపాలికలతో పాటు 13,341 గ్రామ పంచాయతీల్లో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర పురపాలక, పంచాయతీరాజ్ శాఖలు స్పష్టం చేశాయి. ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో ఈ మేరకు రెండు శాఖలు వేర్వేరుగా నివేదికలు సమర్పించాయి.రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది. డివిజన్లు, వార్డుల పునర్వి భజనపై కోర్టులో ఉన్న కేసులు పరిష్కారమైతే 87 పుర, నగరపాలక సంస్థలు, నగర పంచా యతీల్లో ఎన్నికల ప్రక్రియను వెంటనే ప్రారం భించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ స్పష్టం చేసింది. కోర్టు తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా వచ్చిన 20 రోజుల్లోనే వంద చోట్లా పునర్విభజన ప్రక్రియను పూర్తి చేస్తామని వెల్లడించింది.మార్చితోనే పాలకవర్గాల పదవీకాలం పూర్తి : 2021లో ఎన్నికలు జరిగిన 100 పుర, నగరపాలక సంస్థల్లో 87 చోట్ల ఈ ఏడాది మార్చితోనే పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. మరో 13 చోట్ల నవంబరు 22తో ముగియనుంది. సమీప గ్రామ పంచాయ తీలను విలీనం చేసే చట్టం-5పై దాఖలైన పిటిషన్లతో గతంలో 23 చోట్ల ఎన్నికలు నిలిచిపో యాయి. అయితే వీటిలో మంగళగిరి-తాడే పల్లి, శ్రీకాళహస్తి, కావలి, అల్లూరు కి సంబ ంధించిన కేసులు ఇటీవల ఉపసంహరిం చుకున్నట్లు సమాచారం. మిగిలిన కేసుల పరిష్కారం పైనా వేగంగా చర్యలు తీసుకుంటున్నట్లు పురపాలక శాఖ ఎస్ఈసీకి నివేదించిం ది.పం చాయతీరాజ్ శాఖ గ్రీన్ సిగ్నల్ : రాష్ట్రవ్యాప్తంగా 13,341 గ్రామ తీరాజ్ శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కోర్టు కేసులు, ఇతర కారణాలతో దాదాపు వంద పంచాయ తీల్లో మినహా, మిగిలిన చోట్ల ఎన్నికలు నిర్వహించవచ్చని ఎస్ఈసీకి స్పష్టం చేసింది. దీనికోసం ఇప్పటికే వార్డుల వారీగా ఓటర్ల తుది జాబితాలు ప్రచురించి, ఏర్పాట్లు ముమ్మరం చేసినట్లు నివేదికలో వివరించింది. 2021 ఎన్నికల సమయంలో విలీనం వివాదాలతో హైకోర్టులో కేసులు దాఖలు కావడంతో అప్పట్లో 354 పంచాయతీల్లో ఎన్నికలు ఆగిపోయాయి. వాటిలో కొన్ని కేసులు ఇప్పటికే పరిష్కారం కాగా, మరికొన్ని ఇంకా పెండింగ్‌లో ఉన్నట్లు పంచాయతీరాజ్ శాఖ తెలిపింది. ఏదిఏమైనా న్యాయపరమైన చిక్కులు తొలిగితే రాష్ట్రంలో అతి త్వరలోనే స్థానిక సమరం ఖాయంగా కనిపిస్తోంది.వెంటనే షెడ్యూల్ విడుదల : స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం చేసింది. ప్రభుత్వ శాఖల సన్నద్ధతపై నివేదికలు అందడంతో, కోర్టు కేసుల అడ్డంకులు తొలగిన వెంటనే షెడ్యూల్ విడుదల చేసే అవకాశం కనిపిస్తోంది.

# లండన్‌లో మంత్రి నారాయణ బృందం.



**లండన్/అమరావతి, ఆగస్టు 10:** లండన్‌లో మంత్రి నారాయణ బృందం పర్యటన కొనసాగుతోంది. అమరావతిలో నిర్మిస్తున్న ఐకానిక్ భవనాల తుది డిజైన్లపై చర్చించేం దుకు మంత్రి.. లండన్ వెళ్లారు. అధికారిక పర్యటన కోసం రాత్రి మంత్రి, అధికారులు లండన్ చేరుకు న్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్ టవర్ల వెలుపలి డిజైన్లపై) ఆర్కిటెక్ట్‌లు, కన్సల్టెన్సీ ప్రతినిధులతో చర్చించనున్నారు. ఐకానిక్ భవనాల డిజైన్లు అందించిన నార్మన్ అండ్ ఫోస్టర్స్, హఫీజ్ కాంట్రాక్టర్స్, బ్యూరో హాపోల్డ్ కన్సల్టెన్సీ, ఎల్ అండ్ టీ సంస్థల ప్రతినిధులతో జరిగే సమావేశంలో నారాయణ పాల్గొననున్నారు.అసెంబ్లీపై భాగంలో నిర్మించే ఎత్తైన టవర్ డిజైన్‌పై ప్రధానంగా చర్చించనున్నారు. అమరావతి రాజధానిని అసెంబ్లీ భవనం పైన నిర్మించే ) ద్వారా వీక్షించేలా టూరిస్ట్ ప్రాంతంగా ప్రభుత్వం రూపొందిస్తోంది. ఇప్పటికే నిర్మాణాలు జరుగుతున్న తీరుతో పాటు భవిష్యత్తులో ఐకానిక్ భవనాల నిర్మాణ ప్రక్రియపై ఆర్కిటెక్ట్‌లు, కన్సల్టెన్సీ ప్రతినిధులతో మంత్రి చర్చించనున్నారు. నారాయణ వెంట సీఆర్డీయే కమిషనర్ విజయరామరాజు, అడిషనల్ కమిషనర్ అభిషేక్ కుమార్, చీఫ్ ఇంజినీర్లు లండన్ వెళ్లారు.

# మిగిలిపోయిన అర్హులకూ 'నేతన్నల సేవలో' పథకం కింద ఆర్థిక సాయం



**అమరావతి, ఆగస్టు 10:** సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నేతన్నల సేవలో పథకానికి ఇటీవలే శ్రీకారం చుట్టామని మంత్రి సవిత తెలిపారు. ఈరోజు(సోమవారం) రాష్ట్ర సచివాలయంలో నేతన్నల సేవలో పథకంపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంకా మిగిలిపోయిన అర్హులను గుర్తించి అందరికీ రూ.25 వేల ఆర్థిక సాయం అందించాలని ఆదేశించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. 71,536 మంది నేతన్నలకు రూ.25 వేల చొప్పున్న ఆర్థిక సాయం అందించామన్నారు. ఇంకా మిగిలిన అర్హులైన నేతన్నలకు కూడా ఆర్థిక సాయం అందిస్తామని చెప్పారు. 13,678 మంది నేతన్నల సేవలో పథకానికి దరఖాస్తులు చేసుకున్నారని.. వారిలో అర్హులను గుర్తించి నేతన్నల నేస్తం పథకం వర్తింపజేస్తామని వెల్లడించారు.వారం రోజుల్లో మిగిలిపోయిన అర్హులకు కూడా రూ.25 వేల ఆర్థిక సాయం అందిస్తామని మంత్రి అన్నారు. నేతన్నలకు ఆర్థిక మేలు కలుగజేయాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. 50 ఏళ్లు నిండిన 85,678 మంది చేనేతలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇస్తున్నామన్నారు. 62,541 మందికి నేతన్నల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మంత్రి సవిత పేర్కొన్నారు. ఈ సమీక్షలో చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# డీఎస్సీలో అక్రమాలంటూ వైఎస్సార్సీపీ నిరసన ర్యాలీలు - అడ్డుకున్న పోలీసులు, ఉద్రిక్తత

**శ్రీకాకుళం :** మెగా డీఎస్సీ నియామక ప్రక్రియలో అక్రమా లు, ప్రశ్నపత్రాల లీకేజీ ఆరోపణలపై సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ ఆంధ్ర ప్రదేశ్ వ్యాప్తంగా వైఎస్సార్సీపీ నాయకులు నిరసన ర్యాలీలు నిర్వహించారు. శ్రీకాకుళం నుంచి పులివెందుల వరకు వివిధ నియో జక˘వర్గాల్లో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజీ నామా చేయాలని కోరుతూ నిరసనలు జరగగా, అనుమతి లేదన్న కారణంతో పోలీసు లు పలు ప్రాంతాల్లో నాయకులను అడ్డుకుని అరెస్టు చేశారు.విచారణ చేపట్టాలంటూ డిమాం డ్: డీఎస్సీలో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్సీపీ నేతలు చేపట్టిన నిరసన ర్యాలీలు పలుచోట్ల ఉద్రిక్తతల కు దారితీశాయి. నిరసనలకు అనుమతి లేదంటూ పోలీసులు ముందే నోటీసులు అందజేసినప్పటికీ, ఖాతరు చేయకుండా వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు రోడ్డెక్కారు. డీఎస్సీలో అవకతవకల ఆరోపణ లపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. పెద్దిరెడ్డి వాహనాన్ని అడ్డుకున్న పోలీసులు:



అనంతపురం జిల్లా తాడిపత్రిలో డీఎస్సీ అంశం పై వైఎస్సార్సీపీ నాయకులు ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా ఇంచార్జ్ అనంత వెంకట్రామిరెడ్డి, వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రెడ్డి పాల్గొన్నారు. అయితే ముచ్చుకోట వద్ద పెద్దిరెడ్డి వాహనాన్ని పోలీసులు అడ్డుకున్నారు. తాడిపత్రి వెళ్లేందుకు పోలీసులు అనుమతించకపోవడంతో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల తీరును నిరసిస్తూ పెద్దిరెడ్డి రోడ్డుపై బైఠాయించారు. దీంతో ముచ్చుకోట వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పెద్దిరెడ్డిని తాడిపత్రి వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడంతో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు దిగారు. దీంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.లోకేశ్ రాజీనామా చేయాలంటూ నినాదాలు: పశ్చిమగోదావరి జిల్లా తణుకులో డీఎస్సీ అక్రమాలకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు నిరసన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశా ల నుంచి నరేంద్ర సెంటర్ వరకు ర్యాలీ జరిపా రు. డీఎస్సీ అవకతవకలకు బాధ్యత వహించి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజీనా మా చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు మూడు వేల రూపాయల రీయింబ ర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. పోలీసులు బందోబ స్తు నిర్వహించారు.రోడ్డుపై సమగ్ర విచారణ చేయాలని వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లాలో నిరసనలు చేశారు. కర్నూలు, పాణ్యం నియోజకవర్గ పోలీసులు అడ్డుకోవడంతో వైఎస్సార్సీపీ పరిధిలో వేర్వేరుగా ఆందోళన చేశారు. ఎస్వీ మనోహరి ఆధ్వర్యంలో చేసిన ర్యాలీ రసాభాసగా సాగింది. ర్యాలీకి అనుమతి లేదని పోలీసులు వైఎస్సార్సీపీ వారిని అడ్డుకున్నారు. దీంతో నాయకులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. రైల్వే స్టేషన్ కూడలి నుంచి జిల్లా పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. పాణ్యం నియోజకవ ర్గంలో మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేశారు.

# రౌడీలను, గంజాయి బ్యాచ్‌లను అణిచివేస్తాం

**ఏలూరు జిల్లా, ఆగస్టు 10 :** ఏపీలో డబుల్ ఇంజన్ స్పీడుతో ముందుకెళ్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈరోజు(సోమవారం) ఏలూరు జిల్లాలోని కలిదిండిలో 'మీ భూమి- మీ హక్కు' కార్యక్రమంలో పట్టాదార్ పాస్ పుస్తకాలను సీఎం పంపిణీ చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ప్రజల ఉత్సాహం చూస్తుంటే, ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఎన్టీఏదే విజయమనిపిస్తోందని తెలిపారు. అటు కేంద్రం, ఇటు రాష్ట్రం డబుల్ ఇంజన్ స్పీడుతో ముందుకు పోతున్నామని చెప్పుకొచ్చారు. స్వాతంత్ర్యం రాకముందు రెండో ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న వారికి పట్టాలు ఇచ్చారని ప్రస్తావించారు.పట్టాదార్ పాస్ పుస్తకాల్లో ఎవరి ఫొటో వేసుకోడానికి వీల్లేదు.అప్పటి సమస్యలు ఇప్పుడు పరిష్కారించామని సీఎం వెల్లడించారు. ఇంతకన్నా రాజకీయ జీవితంలో కావాల్సినదేముందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన పట్టాదార్ పాస్ పుస్తకాల్లో ఎవరి ఫొటో వేసుకోడానికి వీల్లేదని స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో వారు భూములు అడిగితే, ప్రజలు ఇవ్వకపోతే, ఆ భూములను 22ఏ లో పెట్టి ఇబ్బందులు పెట్టారని ధ్వజమెత్తారు. ఆయా సమస్యలు పరిష్కరిస్తే, ప్రజలు



జేజేలు కొడతారని పేర్కొన్నారు.151 సీట్ల పార్టీ ఏమైందో ప్రజలు చూశారు.ప్రజల సమస్యలు పరిష్కరించకపోతే 151 సీట్ల పార్టీ ఏమైందో ప్రజలు చూశారని సీఎం చంద్రబాబు అన్నారు. తాను కూడా బటన్ నొక్కవచ్చని, పరదాల చాటున రావచ్చని, విమానంలో తిరిగి వెళ్లిపోవచ్చని కానీ జగన్ లాగా తాను చేయనని తెలిపారు. ఇలా చేస్తే ప్రజల సమస్యలు పరిష్కారమ వుతాయా అని ప్రశ్నించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 7700 గ్రామాల్లో 32 లక్షల 32 వేల పాస్ పుస్తకాలు ఇచ్చామని ప్రస్తావించారు. బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ఉపయోగించి పాస్ పుస్త కాలు చేయించామని తెలిపారు. దానిలోని వివరాలు ఎవరు మార్చలేరని అన్నారు. 9365 గ్రామాల్లో 68 లక్షల 64వేల పాస్ పుస్తకాలు ఇవ్వాలని తెలిపారు. రాబోయే ఏడు నెలల్లో వాటిని పూర్తి అధికారులను ఆదేశించామని పేర్కొన్నారు. రౌడీ లను, గంజాయి బ్యాచ్‌లను అణిచివేస్తామని సీఎం వార్నింగ్ ఇచ్చారు.

# టీటీడీకి రూ.15.24 లక్షల విలువ గల ట్రక్ విరాళం



**తిరుమల :** తిరుపతికి చెందిన వేంకటేశ్వర మోటార్స్ సంస్థ మేనేజింగ్ పార్టనర్ లోకనాథ రెడ్డి సోమవారం రూ.15.24 లక్షలు విలువైన ఎస్.ఎం.ఎల్.మహీంద్ర (ట్రక్ ను విరాళంగా) అందించారు. ఈ మేరకు దాత శ్రీవారి ఆలయం ఎదుట వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనా థంకు వాహన తాళాలను అందజేశారు. కొనసా గుతున్న భక్తుల రద్దీతిరు మలలో భక్తుల రద్దీ కొన సాగుతుంది. ఆది వారం 87,179 మంది భక్తులు దర్శించుకోగా 34,256 మంది తలనీలాలు సమర్పించు కున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల హుం డీకి 4.59 కోట్ల రూపాయల ఆదాయం . 4.03 లక్షల లడ్డూలను విక్రయించామని, 3,11 లక్షల మందికి అన్నప్రసాదం అంద జేశామని టీటీడీ అధికారులు వివరించారు.

# ఐపీఎల్ ట్రేడింగ్‌లో హార్దిక్ పాండ్యా హవా..

ఐపీఎల్ ట్రేడింగ్ విండోలో ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా పేరు మళ్లీ హాట్ టాపిక్‌గా మారింది. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబై ఇండియన్స్ నుంచి పాండ్యాను తమ జట్టులోకి తీసుకునేందుకు చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే), కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. లక్నో సూపర్ జెయింట్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు కూడా ఆసక్తిగా ఉన్నప్పటికీ, ఇప్పటివరకు పెద్దగా చర్చలు జరగలేదట. గుజరాత్ టైటాన్స్ జట్టును మొదటి సీజన్లోనే విజేతగా, రెండో సీజన్లో రన్నరప్‌గా నిలబెట్టిన హార్దిక్ పాండ్యా, ముంబై ఇండియన్స్‌లో మాత్రం స్థిరమైన ప్రదర్శన ఇవ్వలేకపోయాడు. మూడు సీజన్లలో ఒకేసారి ప్లే ఆఫ్స్ చేరాడు. కానీ ఫాస్ట్ బౌలింగ్ చేయగల ఆల్‌రౌండర్‌గా, టీమ్‌కు మంచి బ్యాలెన్స్ తెచ్చే లీడర్‌గా ఐపీఎల్‌లో అతడికి మంచి డిమాండ్ ఉంది. అందుకే ఫ్రాంచైజీలు హార్దిక్ కోసం పోటీ పడుతున్నాయి. ముంబై ఒకవేళ ట్రేడింగ్ చేసే యోచనలో ఉంటే, ఢిల్లీ క్యాపిటల్స్‌కు చెందిన అక్షర్ పటేల్‌తో స్వ్యాప్ చేసుకోవచ్చనే చర్చ సాగుతోంది. అక్షర్ రాకతో ముంబై స్పిన్ విభాగం బలపడటమే కాకుండా విదేశీ ఆల్‌రౌండర్లపై ఆధారపడటం తగ్గుతుంది. అయితే, తమ స్టార్ ఆల్‌రౌండర్‌కు ప్రతిఫలంగా అగ్రశ్రేణి భారతీయ బ్యాటర్ లేదా బౌలర్‌ను మాత్రమే కోరాలని ముంబై భావిస్తోంది. కేకేఆర్ ఫ్రాంచైజీ కామెరూన్ గ్రీన్‌ను ఇచ్చేందుకు సిద్ధంగా ఉంది. కానీ రాబోయే యాషెస్ సిరీస్ దృష్ట్యా అతని లభ్యతపై అనుమానాలు ఉండటంతో ముంబై సుముఖంగా లేదు. అటు సీఎస్కే విషయానికొస్తే, నూతన ఓవర్సీస్ కోచ్ బాధ్యతలు స్వీకరించిన తర్వాతే హార్దిక్ పాండ్యా ట్రేడ్‌పై నిర్ణయం తీసుకుంటామని సీఎస్కే సీఈఓ కాశీ విశ్వనాథన్ స్పష్టం చేశారు.



ఐపీఎల్‌లో ఒక ఆనవాయితీ ఉంది, అదేంటంటే -- ట్రేడింగ్ ద్వారా ప్రత్యర్థి జట్లను బలంగా మార్చకూడదు. పాండ్యా ఫామ్ అంత గొప్పగా ఏమీ లేనప్పటికీ, అతడు వేరే జట్టులోకి వెళ్తే ఆ జట్టు అత్యంత ప్రమాదకరంగా మారుతుందని ముంబై ఇండియన్స్‌కు తెలుసు. అందుకే వేరే జట్టును బలోపేతం చేసే కంటే, తమ జట్టుకు గరిష్ట ప్రయోజనం చేకూరే ప్రతిపాదన వస్తేనే పాండ్యాను వదులుకోవాలని ముంబై భావిస్తోంది. ప్రస్తుతం బెంగళూరులోని సీఓఈలో ఫిట్‌నెస్ సాధిస్తున్న హార్దిక్, తన భవిష్యత్తుపై ముంబై నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నాడు!

# వామప్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం..



## భారత్ 6 వికెట్ల తేడాతో శ్రీలంకపై గెలుపు

శ్రీలంక పర్యటన భారత్ ఘనంగా ప్రారంభించింది. రెండు టెస్ట్‌ల సిరీస్‌కు సన్నాహకంగా శ్రీలంక ఎలెవన్‌తో జరిగిన మూడు రోజుల వామప్ మ్యాచ్‌లో భారత్ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఆఖరి ఓవర్ వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో టెయిలెండర్ మహమ్మద్ సిరాజ్(15 బంతుల్లో ఫోర్, 4 సిక్స్‌లతో 32 నాటౌట్) అద్వితీయమైన బ్యాటింగ్‌తో చిరస్మరణీయమైన విజయాన్ని అందుకుంది. 207 పరుగుల లక్ష్య ఛేదనలో రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన భారత్ నిర్ణీత 45 ఓవర్లలో 4 వికెట్లకు 214 పరుగులు చేసి గెలుపొందింది. యశస్వి జైస్వాల్(46 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 61 రిటైర్డ్ హర్ట్) హాఫ్ సెంచరీతో రాణించగా.. శుభ్‌మన్ గిల్(54 బంతుల్లో 7 ఫోర్లతో 44), మహమ్మద్ సిరాజ్(15 బంతుల్లో ఫోర్, 4 సిక్స్‌లతో 32 నాటౌట్) విలువైన పరుగులు చేశారు. శ్రీలంక బౌలర్లలో కేశర నువాంత(2/57) రెండు వికెట్లు తీయగా.. విశ్వ ఫెర్నాండో, రమేష్ మెండీస్ తలో వికెట్ తీసారు. భారత్ విజయానికి ఆఖరి 6 బంతుల్లో 16 పరుగులు అవసరమయ్యాయి. క్రీజులో టెయిలెండర్ మహమ్మద్ సిరాజ్‌తో పాటు సరాన్ష్ జైన్ ఉండటంతో విజయం కష్టమేనని అంతా అనుకున్నారు. కానీ సిరాజ్ అనూహ్యంగా హ్యాట్రిక్ సిక్స్‌లు బాది విజయాన్ని అందించాడు. శ్రీలంక ఎలెవన్ ప్రధాన బౌలర్ కేశర నువాంత్ వేసిన ఆఖరి ఓవర్‌లో వరుసగా మూడు బంతులను సిక్స్‌లు బాది భారత్ విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. ఈ విజయం భారత్ ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసింది. ఈ మూడు రోజుల వామప్ మ్యాచ్ ద్వారా భారత ఆటగాళ్లకు కావాల్సిన ప్రాక్టీస్ లభించింది.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక ఎలెవన్ తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్లకు 363 పరుగులు చేసింది. నిషాన్ ఫెర్నాండో(65 బంతుల్లో 11 ఫోర్లు, సిక్స్‌తో 66), రావిందు రసంతా(143 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 71), కెప్టెన్ సోనాల్ దినుషా(72 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 52) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా(2/64), కుల్దీప్ యాదవ్(2/76), మానవ్ సుతార్(2/33) రెండేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, యువ బౌలర్ సరాన్ష్ జైన్ ఒక్క వికెట్ తీయలేకపోయారు. అనంతర భారత్ తమ తొలి ఇన్నింగ్స్‌ను 90 ఓవర్లలో 6 వికెట్లకు 357 పరుగుల వద్ద డిక్లేర్డ్ చేసింది. దేవదత్ పడిక్కల్(164 బంతుల్లో 18 ఫోర్లతో 142 నాటౌట్) అజేయ సెంచరీతో చెలరేగగా.. రవీంద్ర జడేజా(117 బంతుల్లో 7 ఫోర్లతో 63) హాఫ్ సెంచరీతో రాణించాడు. మానవ్ సుతార్(90 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 41), సరాన్ష్ జైన్(22), గుర్నూర్ బ్రార్(17 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 36 నాటౌట్) విలువైన పరుగులు చేశారు.శ్రీలంక ఎలెవన్ బౌలర్లలో రమేష్ మెండీస్, అసంక మనోజ్ రెండేసి వికెట్లు తీయగా.. విశ్వ ఫెర్నాండో, కేశర నువాంత తలో వికెట్ తీసారు. శ్రీలంక ఎలెవన్ రెండో ఇన్నింగ్స్‌లో 45 ఓవర్లలో 6 వికెట్లకు 200 పరుగులు చేసి డిక్లేర్ చేసింది. నిషాన్ ఫెర్నాండో(73 బంతుల్లో 10 ఫోర్లతో 63), నిపున్ ధనంజయ(56 బంతుల్లో 5 ఫోర్లతో 46), అంజల బండార(48 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 35) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ తలో వికెట్ తీయగా.. గుర్నూర్ బ్రార్(2/37), రవీంద్ర జడేజా(2/33) రెండేసి వికెట్లు తీసారు. దాంతో తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం కలుపుకొని భారత్ ముందు 207 పరుగుల లక్ష్యం నమోదైంది.

# కింగ్ కోహ్లీ ఓ మిస్టరీ బౌలర్

**• స్టార్ క్రికెటర్ మార్కస్ స్టోయినీస్**



ఛేజ్ మాస్టర్, రన్ మెషీన్, టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆయన స్టార్ బ్యాటర్ అని అందరికీ తెలిసిన విషయమే. కానీ ఆస్ట్రేలియా ఆల్ రౌండర్, పంజాబ్ కింగ్స్ స్టార్ క్రికెటర్ మార్కస్ స్టోయినీస్ తన బ్యాక్‌యార్డ్ క్రికెట్ (పరదాల మధ్య సరదాగా ఆడే క్రికెట్) జట్టు కోసం టీమిండియా దిగ్గజం విరాట్ కోహ్లీని ఓ బౌలర్‌గా సెలెక్ట్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. విరాట్ కోహ్లీని ప్రపంచమంతా గొప్ప బ్యాటర్‌గా భావిస్తుంటే.. మార్కస్ స్టోయినీస్ మాత్రం అతడిని బౌలర్‌గా ఎంచుకోవడం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. స్టార్ స్పోర్ట్స్ యూట్యూబ్ ఛానెల్లో మార్కస్ స్టోయినీస్ ఈ ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నాడు. బ్యాక్‌యార్డ్ క్రికెట్లో విరాట్ కోహ్లీ వేసే పార్ట్-టైమ్ బౌలింగ్ అత్యంత విచిత్రంగా, బ్యాటర్లకు అర్థం కాని విధంగా ఉంటుందని స్టోయినీస్ పేర్కొన్నాడు. విరాట్ కోహ్లీ బౌలింగ్ స్టైల్ సాధారణంగా మిగతా బ్యాటర్లకు పెద్దగా పరిచయం ఉండదు కాబట్టి.. కోహ్లీ ఓ మిస్టరీ బౌలర్‌గా ప్రత్యర్థులను బోల్తా కొట్టించగలడని స్టోయినీస్ సరదాగా వివరించాడు. విరాట్ కోహ్లీ తన కెరీర్ ప్రారంభంలో భారత్ తరఫున, ఐపీఎల్ లో ఆర్సీబీ తరఫున అప్పుడప్పుడు బౌలింగ్ చేసేవాడు. విరాట్ కోహ్లీ అంతర్జాతీయంగా టీ20ల్లో 4 వికెట్లు, వన్డేల్లో 5 వికెట్లు పడగొట్టాడు. టెస్టుల్లో మాత్రం విరాట్ కోహ్లీకి వికెట్ దక్కలేదు. ఐపీఎల్‌లో ఆర్సీబీ తరఫున విరాట్ కోహ్లీ ఇప్పటివరకు 4 వికెట్లు తీశాడు. 2016లో గుజరాత్ లయన్స్ జట్టుపై 25 పరుగులిచ్చి 2 వికెట్లు తీయడం కోహ్లీ బెస్ట్ బౌలింగ్ గణాంకాలు కావడం గమనార్హం. చివరగా విరాట్ కోహ్లీ భారత్ తరఫున 2023 వన్డే ప్రపంచ కప్ లో నెదర్లాండ్స్ తో జరిగిన మ్యాచ్ లో బౌలింగ్ చేశాడు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఆ మ్యాచ్‌లో డచ్ కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ ను ఔట్ చేసి దాదాపు 9 ఏళ్ల తర్వాత వన్డేల్లో వికెట్ సాధించాడు. అంతేకాకుండా తన హోమ్ టీమ్ ఢిల్లీ తరఫున ఫస్ట్ క్లాస్ క్రికెట్లో 3 వికెట్లు, లిస్ట్-ఏ క్రికెట్లో 5 వికెట్లు పడగొట్టాడు. టెస్టులు, టీ20ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన విరాట్ కోహ్లీ.. ప్రస్తుతం వన్డేలు, ఐపీఎల్ లో మాత్రమే కొనసాగుతున్నాడు. రాబోయే వెస్టిండీస్ తో స్వదేశంలో జరగబోయే వన్డే సిరీస్ లో విరాట్ కోహ్లీ తిరిగి భారత జట్టు తరఫున మైదానంలోకి దిగే అవకాశాలు ఉన్నాయి.

# రిషభ్ పంత్ విలక్షణ ప్రవర్తన..



భారత స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ మైదానంలో ఉంటే ఎంటర్‌టైన్‌మెంట్‌కు కొదవ ఉండదు. తన బ్యాటింగ్‌తోనే కాకుండా చేష్టలతోనూ అతడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. తాజాగా శ్రీలంక లెవెన్‌తో జరిగిన వార్మప్ మ్యాచులోనూ అదే జరిగింది. కొలంబో వేదికగా జరిగిన మూడు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్‌లో పంత్ తన బ్యాటింగ్ శైలితోనే కాక, ఫుట్‌బాల్ నైపుణ్యాలతోనూ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో త్వరగానే పెవిలియన్ చేరిన పంత్, రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం పూర్తి భిన్నమైన వ్యూహంతో మైదానంలోకి అడుగుపెట్టాడు. రెండో ఇన్నింగ్స్ ప్రారంభంలో అత్యంత జాగ్రత్తగా ఆడాడు. ఎంతలా అంటే.. మొదటి 21 బంతుల వరకు పరుగుల ఖాతానే తెరవలేదు. ధాటిగా ఆడే పంత్ ఇలా సుదీర్ఘంగా డిఫెన్స్ ఆడటం చూసి డ్రెస్సింగ్ రూమ్‌లో ఉన్న హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సైతం ఆశ్చర్యపోయాడు. అయితే క్రీజులో కుదురుకున్నాక పంత్ తన అసలు రూపాన్ని బయటకు తీశాడు. శ్రీలంక బౌలర్లు కేశవ నువంత, దిలుమ్ సుదీరల బౌలింగ్‌లో విరుచుకుపడుతూ మూడు భారీ సిక్సర్లతో చెలరేగిపోయాడు. పంత్ సిక్సర్ల హోరును అడ్డుకోవడానికి స్పిన్నర్ సుదీర వైడ్ లెగ్ స్టంప్ దిశగా బంతులు వేయడం ప్రారంభించాడు. అయితే ఆ బంతులను వదిలేయకుండా, పంత్ తన కాళ్లతో ఫుట్‌బాల్ ప్లేయర్‌లా బంతిని వెనక్కి తన్నుతూ విన్యాసాలు చేశాడు. పంత్ చేసిన ఈ క్రేజీ పని చూసి మైదానంలోని ఆటగాళ్లతో పాటు ప్రేక్షకులు కూడా నవ్వేశారు. దీనికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ఈ వార్మప్ మ్యాచ్‌లో భారత జట్టు 6 వికెట్ల తేడాతో విజయం సాధించి గాలే టెస్టుకు ముందు మంచి ఆత్మవిశ్వాసాన్ని మూటగట్టుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో బౌలర్లు శ్రమించినప్పటికీ, రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటర్లు మెరుపులు మెరిపించారు. ఆగస్టు 15న గాలే వేదికగా భారత్, శ్రీలంక జట్ల మధ్య తొలి టెస్టు జరగనుంది. రెండో టెస్టు ఆగస్టు 23 నుంచి కొలంబోలోని ఎస్ఎస్‌సీ మైదానంలో జరగనుంది.

# టోబీ అల్బర్ట్ సిక్సర్ల విధ్వంసం



ఇంగ్లాండ్‌లో జరుగుతున్న మెట్రో బ్యాంక్ వన్డే కప్‌లో హాంప్‌షైర్ బ్యాటర్ టోబీ అల్బర్ట్ తన విధ్వంసకర బ్యాటింగ్‌తో సంచలనం సృష్టించాడు. మైదానంలో నాన్‌స్టాప్‌గా విరుచుకుపడిన అతను వరుసగా 6 బంతుల్లో 6 సిక్సర్లు బాది క్రికెట్ ప్రపంచం దృష్టిని తనవైపు తిప్పుకున్నాడు. 21 పరుగుల వద్ద క్యాచ్ డ్రాప్ అయి లభించిన అవకాశాన్ని చక్కగా ఉపయోగించుకుని కేవలం 37 బంతుల్లోనే 86 పరుగుల నాటౌట్ ఇన్నింగ్స్ ఆడి హాంప్‌షైర్ జట్టుకు భారీ స్కోరు అందించాడు.క్రికెట్ చరిత్రలో హర్షెల్ గిబ్స్ (2007 వన్డే వరల్డ్ కప్), యువరాజ్ సింగ్ (2007 టీ20 వరల్డ్ కప్) ఒకే ఓవర్లో 6 సిక్సర్లు కొట్టి రికార్డు సృష్టించారు. అయితే టోబీ అల్బర్ట్ రికార్డు కాస్త భిన్నమైనది. ఇతను ఒకే ఓవర్లో కాకుండా రెండు వేర్వేరు ఓవర్లలో కలిపి ఈ వరుస 6 సిక్సర్ల ఘనతను సాధించాడు. మొదట నాంటెస్ ఓస్టుయిజెన్ వేసిన ఓవర్ చివరి రెండు బంతులను సిక్సర్లుగా మలిచాడు. ఆ తర్వాత ఓలీ కిర్బీ వేసిన తదుపరి ఓవర్లోని చివరి 4 బంతులను వరుసగా సిక్సర్లుగా మలచి వరుసగా 6 బంతుల్లో 6 సిక్సర్ల మార్కును అందుకున్నాడు. టోబీ అల్బర్ట్ 21 పరుగుల వద్ద ఉన్నప్పుడు ససెక్స్ ఫీల్డర్లు అతనికి ఒక సులువైన క్యాచ్‌ను నేలపాలు చేసి లైఫ్ లైన్ ఇచ్చారు. అక్కడి నుంచి గేర్ మార్చిన టోబీ, మైదానం నలుమూలలా బౌండరీల వర్షం కురిపించాడు. కేవలం 37 బంతుల్లో 8 సిక్సర్లు, 5 ఫోర్ల సాయంతో 86 పరుగులు సాధించి నాటౌట్‌గా నిలిచాడు. టోబీ అల్బర్ట్ కంటే ముందు హాంప్‌షైర్ ఓపెనర్లు అలీ ఓర్ (105), బెన్ మేస్ (109) కూడా అద్భుతమైన సెంచరీలతో రాణించారు. ఈ ముగ్గురు బ్యాటర్ల తుఫాను ఇన్నింగ్స్‌ల పుణ్యమా అని హాంప్‌షైర్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 383 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. అనంతరం 384 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ససెక్స్ జట్టు, హాంప్‌షైర్ బౌలర్ల ధాటికి తట్టుకోలేక 332 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో హాంప్‌షైర్ జట్టు మ్యాచ్‌ను కైవసం చేసుకుంది.

# కిరణ్ అబ్బవరం 'ఇంద్రపుత్ర'..

## పాన్ ఇండియా స్థాయిలో భారీ మైథలాజికల్ చిత్రం






వరుస విజయాలతో మంచి ఫామ్‌లో ఉన్న యువ హీరో కిరణ్ అబ్బవరం తన కెరీర్‌ను మరో స్థాయికి తీసుకెళుతున్నారు. ప్రాంతీయ చిత్రాల పరిధిని దాటి పాన్ ఇండియా స్థాయిలో తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. ఆయన కథానాయకుడిగా 'ఇంద్రపుత్ర' అనే భారీ మైథలాజికల్ యాక్షన్ ఫాంటసీ చిత్రాన్ని సోమవారం అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన టైటిల్ పోస్టర్ సినిమాపై అంచనాలను పెంచుతోంది. ఇది కిరణ్ కు 15వ చిత్రం.

ప్రముఖ నిర్మాణ సంస్థ జీ స్టూడియోస్, గతంలో సుధీర్ బాబుతో 'జటాధార' నిర్మించిన ప్రేరణ అరోరా ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. శ్రీకాంత్ పుప్పాల ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు దర్శకత్వం వహించనున్నారు. ధర్మానికి, అధర్మానికి మధ్య జరిగే యుద్ధం నేపథ్యంలో రాబోయే ఒక సినిమాటిక్ యూనివర్స్‌లో ఇది తొలి భాగంగా ఉంటుందని చిత్రబృందం తెలిపింది. భారీ బడ్జెట్‌తో తెరకెక్కనున్న ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ 2026 అక్టోబరులో ప్రారంభం కానుంది. 2027లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.కెరీర్ ఆరంభంలో కొన్ని పరాజయాలు, సోషల్ మీడియాలో ట్రోలింగ్ ఎదుర్కొన్న కిరణ్ అబ్బవరం, ఇటీవల కాలంలో బలంగా పుంజుకున్నారు. 'కా', 'కే రాంప్', 'చెన్నై లవ్ స్టోరీ' వంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించి ఆయనకు మంచి మార్కెట్‌ను అందించాయి. ఈ విజయాలతో వచ్చిన ఆత్మవిశ్వాసంతోనే ఆయన ఇప్పుడు పాన్ ఇండియా ప్రాజెక్టులపై దృష్టి సారించారు.ప్రస్తుతం కిరణ్ చేతిలో పలు ఆసక్తికరమైన ప్రాజెక్టులు ఉన్నాయి. తన 13వ చిత్రంగా 'రియాలిటీ' అనే సినిమాను స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నారు. జాయ్ ఫిల్మ్స్ పతాకంపై సుధాకర్ చాగంటి నిర్మిస్తున్న ఈ చిత్రంతో కన్నడ నటి దేవిక భట్ పరిచయమవుతున్నారు. ఈ సినిమాను 2026 డిసెంబరులో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. దీనితో పాటు సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌పై వీర కొగటం దర్శకత్వంలో ఓ క్రైమ్ థ్రిల్లర్‌లో కూడా కిరణ్ నటిస్తున్నారు. వరుస చిత్రాలతో బిజీగా ఉంటూనే, 'ఇంద్రపుత్ర' వంటి భారీ చిత్రంతో పాన్ ఇండియా స్థాయిలో తనదైన ముద్ర వేయాలని కిరణ్ అబ్బవరం పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు.

# కొడుక్కి రామ్ చరణ్ పేరు..

## అభిమాని ప్రేమకు ఫిదా.. ఇంటికి పిలిచిన చిరంజీవి!



మెగాస్టార్ చిరంజీవి తన అభిమానులను సొంత కుటుంబ సభ్యుల్లా చూస్తారనడానికి మరో సంఘటన నిదర్శనంగా నిలిచింది. ఓ సాధారణ టెక్నీషియన్ చూపిన అభిమానానికి ముగ్ధుడై, అతడి కుటుంబాన్ని ఇంటికి ప్రత్యేకంగా ఆహ్వానించి ఆశ్చర్యపరిచారు. ఈ ఆత్మీయ భేటీలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కూడా పాల్గొనడం విశేషం. ఈ హృద్యమైన ఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.వివరాల్లోకి వెళితే.. ప్రస్తుతం చిరంజీవి 'మెగా 158' సినిమా షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ఈ చిత్రానికి కెమెరా విభాగంలో పనిచేస్తున్న నివాస్ అనే టెక్నీషియన్‌ను చిరంజీవి పలకరించారు. మాటల సందర్భంలో నివాస్ తాను రామ్ చరణ్‌కు వీరాభిమానినని, ఆ అభిమానంతోనే తన కుమారుడికి 'జస్వంత్ రామ్ చరణ్' అని పేరు పెట్టుకున్నానని చిరంజీవితో చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న మెగాస్టార్ ఎంతో సంతోషించి, భావోద్వేగానికి గురయ్యారు.వెంటనే నివాస్‌ను తన కుటుంబంతో సహా ఇంటికి రావాలని ప్రేమగా ఆహ్వానించారు. మెగాస్టార్ పిలుపుతో ఆనందంలో మునిగిపోయిన నివాస్, తన కుటుంబంతో కలిసి ఆయన నివాసానికి వెళ్లారు. అక్కడ వారికి మరో సర్‌ప్రైజ్ ఎదురైంది. చిరంజీవితో పాటు రామ్ చరణ్ కూడా వారిని ఆప్యాయంగా పలకరించి, వారితో సమయం గడిపారు. ముఖ్యంగా చిన్నారి జస్వంత్ రామ్ చరణ్‌తో చరణ్ కాసేపు సరదాగా గడిపారు. అనంతరం నివాస్ కుటుంబంతో కలిసి చిరు, చరణ్ ఫొటోలు దిగారు.ఈ అరుదైన క్షణాలకు సంబంధించిన ఫొటోలు బయటకు రావడంతో మెగా అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ హీరోల గొప్ప మనసును ప్రశంసిస్తూ కామెంట్లు పెడుతున్నారు. ఓ సాధారణ అభిమానికి మెగా ఫ్యామిలీ ఇచ్చిన గౌరవం, వారి మధ్య ఉన్న బంధానికి నిదర్శనమని అంటున్నారు.

# బాబీ దర్శకత్వంలో చిరు చిత్రం..

# గెస్ట్ రోల్‌లో యంగ్ బ్యూటీ?



మెగాస్టార్ చిరంజీవి తన 158వ చిత్రాన్ని దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వంలో చేయనున్న సంగతి తెలిసిందే. 'మెగా 158' అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రానికి సంబంధించి ప్రస్తుతం ఫిలింనగర్‌లో ఒక ఆసక్తికరమైన వార్త చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో యువ నటి మీనాక్షి చౌదరి ఒక కీలక పాత్రలో నటించనున్నట్లు ప్రచారం జరుగుతోంది.ఈ చిత్రంలోని ఒక పాత్ర కోసం చిత్రబృందం మీనాక్షి చౌదరితో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. అయితే, ఆమె ఇందులో కథానాయికగా కాకుండా, ఒక కీలకమైన అతిథి పాత్రలో మాత్రమే కనిపించనున్నారని సమాచారం. ముఖ్యంగా సినిమా ద్వితీయార్థంలో ఆమె పాత్రకు సంబంధించిన సన్నివేశాలు ఉంటాయని తెలుస్తోంది.ప్రస్తుతం ఈ సినిమాలో కథానాయిక ఎవరనే దానిపై అధికారిక ప్రకటన వెలువడలేదు. దీంతో అసలు ఈ చిత్రంలో పూర్తిస్థాయి హీరోయిన్ పాత్ర ఉంటుందా? లేదా? అనే అంశంపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఎస్ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈ ఏడాది డిసెంబర్‌లో సినిమాను విడుదల చేయాలని చిత్రబృందం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, మీనాక్షి చౌదరి చేరికపై చిత్ర యూనిట్ నుంచి అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది.




# ముందు కాల్చి,

## తర్వాతే మాట్లాడతాం..

### 'స్లమ్‌డాగ్' నుంచి టబు పవర్‌ఫుల్ గ్లింప్స్!

స్టార్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్, ప్రముఖ నటుడు విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో వస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'స్లమ్‌డాగ్ – 33 టెంపుల్ రోడ్'. ఈ సినిమాపై మొదటి నుంచి భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి, కీలక పాత్ర పోషిస్తున్న సీనియర్ నటి టబు క్యారెక్టర్ గ్లింప్స్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ వీడియో సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది.ఈ సినిమాలో టబు 'గౌరీ హెగ్డే' అనే పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. గ్లింప్స్ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. "భయంలేని, శక్తివంతమైన, ధైర్యవంతురాలు. భారతీయ సినిమా రత్నం టబును గౌరీ హెగ్డేగా పరిచయం చేస్తున్నాం" అని పూరి జగన్నాథ్ పేర్కొన్నారు. విడుదలైన వీడియోలో టబు తన పాత్రలో ఒదిగిపోయారు. కొందరిని కొడుతూ, బెదిరిస్తూ పవర్‌ఫుల్ ఆఫీసర్‌గా కనిపించారు. "మా స్టైల్‌లో మేము ముందు కాల్చి, ఆ తర్వాత మాట్లాడతాం" అంటూ విజయ్ సేతుపతికి ఆమె చెప్పే డైలాగ్ గ్లింప్స్‌కే హైలైట్‌గా నిలిచింది. చివర్లో "గౌరీ హెగ్డే – డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ ట్యాక్స్" అని ఆమె తన హోదాను వెల్లడించడం ఆకట్టుకుంది.

గతేడాది జులైలో ప్రారంభమైన ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయిందని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయని చిత్ర వర్గాలు తెలిపాయి. గతంలో విడుదల చేసిన టైటిల్ పోస్టర్‌లో విజయ్ సేతుపతి చేతిలో కత్తి, చుట్టూ డబ్బు కట్టలతో కనిపించి సినిమాపై క్యూరియాసిటీ పెంచారు. ఈ చిత్రాన్ని పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్.. జేబీ మోషన్ పిక్చర్స్‌తో కలిసి జేబీ నారాయణరావు కొండ్రొళ్ల నిర్మిస్తున్నారు.

ఈ సినిమాలో విజయ్ సేతుపతి సరసన సంయుక్త హీరోయిన్‌గా నటిస్తుండగా, కన్నడ స్టార్ దునియా విజయ్ ఓ కీలక పాత్ర పోషిస్తున్నారు. బ్రహ్మాజీ, వీటీవీ గణేష్ వంటి నటులు ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. 'అర్జున్ రెడ్డి' (నేపథ్య సంగీతం), 'యానిమల్' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలకు సంగీతం అందించిన హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# కపాలిలో హన్సిక ఫస్ట్ లుక్ విడుదల




నారా రోహిత్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కపాలి'. పోలీస్ బ్యాక్‌డ్రాప్‌తో సాగే డిఫరెంట్ సైకలాజికల్ హారర్ థ్రిల్లర్‌గా ఈ సినిమాను దర్శకుడు రామ్ గన్ని రూపొందిస్తున్నారు. ఇందులో హన్సిక మోత్వాని కథానాయికగా నటిస్తోంది. విభిన్నమైన కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ఆసక్తి నెలకొనగా.. తాజాగా హన్సిక పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన ఆమె ఫస్ట్ లుక్ మరింత క్యూరియాసిటీని పెంచింది. మేకర్స్ విడుదల చేసిన ఫస్ట్ లుక్‌ను ఎంతో క్రియేటివ్‌గా డిజైన్ చేశారు. హన్సిక ముఖాన్ని బ్లాక్ అండ్ వైట్ హ్యాండ్ స్కెచ్ తరహాలో చూపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆమె ఇంటెన్స్ ఎక్స్‌ప్రెషన్, సీరియస్ లుక్ చూస్తుంటే సినిమాలో ఆమె పాత్రకు చాలా ప్రాధాన్యత ఉన్నట్లు అనిపిస్తోంది. సాధారణమైన దుస్తులతో, మెడలో చిన్న చైన్‌తో కనిపిస్తున్న హన్సిక చూపుల్లో ఏదో తెలియని రహస్యం దాగి ఉన్నట్లుగా పోస్టర్‌ను రూపొందించారు. హన్సిక ముఖంతో పాటు పోస్టర్ బ్యాక్‌గ్రౌండ్‌లో కనిపించే అంశాలు కూడా సినిమా కథపై ఆసక్తిని పెంచుతున్నాయి. ప్రాచీన కాలానికి చెందినట్లుగా కనిపించే కొన్ని గుర్తులు, వింతైన సింబల్స్ పోస్టర్ చుట్టూ కనిపిస్తున్నాయి. మరోవైపు చీకటి అడవిలో భారీ చెట్ల మధ్య నుంచి సూర్యకాంతి ప్రసరించేలా రూపొందించిన విజువల్ కూడా ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా అడవిలో ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తి నీడ పోస్టర్‌లో మరింత సస్పెన్స్‌ను క్రియేట్ చేస్తోంది. దీంతో 'కపాలి' కేవలం సాధారణ హారర్ కథ కాకుండా.. మిస్టరీ, సైకాలజీ, సస్పెన్స్ అంశాలతో కూడిన డార్క్ థ్రిల్లర్‌గా ఉండబోతుందా అనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. సాధారణంగా కనిపించే దెయ్యాలు, భయపెట్టే సన్నివేశాలకే పరిమితం కాకుండా.. అంతుచిక్కని చీకటి ప్రపంచంలోకి ప్రేక్షకులను తీసుకెళ్లేలా 'కపాలి' కథ ఉండబోతున్నట్లు ఫస్ట్ లుక్ చూస్తే అర్థమవుతోంది. కనిపించని శక్తులు, పురాతన గుర్తులు, మిస్టరీ అంశాల చుట్టూ కథ నడుస్తుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కళ్యాణ చక్రవర్తి మంథినా, భాను కిరణ్ ప్రతాప నిర్మాతలుగా వ్యవహరిస్తుండగా.. విజయ్ కృష్ణ లింగమనేని ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. విజువల్‌గా కూడా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించేలా సినిమాను రూపొందిస్తున్నట్లు చిత్రబృందం చెబుతోంది.

# అమెరికా దద్దరిల్లేలా ప్లాన్

## టాక్సిక్ మెగా రిలీజ్!



రాకింగ్ స్టార్ యశ్ నటించిన 'కేజీఎఫ్' ఊచకోత తర్వాత వస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'టాక్సిక్'. ఈ సినిమా కోసం భారతీయ సినీ ప్రేక్షకులు మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ చిత్రం అమెరికాలో మైండ్ బ్లాకయ్యే రేంజ్‌లో భారీ విడుదలకు సిద్ధమవుతోంది. అక్కడ ఏకంగా 2000 పైచిలుకు స్క్రీన్లలో ఈ సినిమాను రిలీజ్ చేసేందుకు మేకర్స్ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక దీంతో ఓవర్సీస్‌లో ఇండియన్ సినిమా చరిత్రలోనే ఇది ఒక సరికొత్త రికార్డుగా నిలవబోతోంది. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ యాక్షన్ మూవీ అమెరికా థియేటర్లలో సరికొత్త హంగామా సృష్టించబోతోంది. అక్కడి అగ్ర పంపిణీదారులు ఒక భారతీయ సినిమాకు ఈ స్థాయిలో 2,000 కంటే ఎక్కువ స్క్రీన్లు కేటాయించడం చాలా అరుదు. ఇక రాకింగ్ స్టార్ యశ్ కు ఉన్న గ్లోబల్ మేనియాని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆగస్టు 26న విడుదల కానున్న ఈ సినిమా అమెరికా ప్రీమియర్స్ కలెక్షన్లలో పాత రికార్డులన్నింటినీ తుడిచిపెట్టేలా కనిపిస్తోంది. 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' చిత్రాన్ని కేవలం భారతీయ భాషల్లోనే కాకుండా ఇంగ్లీష్‌తో సహా మొత్తం ఆరు భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. ఇక కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ భారీ గ్యాంగ్‌స్టర్ థ్రిల్లర్‌లో యష్ నటుడిగానే కాకుండా సహ నిర్మాతగా కూడా వ్యవహరిస్తున్నారు. అధికారం, ద్రోహం, ప్రతీకారం చుట్టూ తిరిగే కథతో వస్తున్న ఈ సినిమా ట్రైలర్ ఇప్పటికే నెట్టింట ట్రెండ్ అవుతూ సినిమాపై అంచనాలను ఆకాశానికి ఎత్తేసింది.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com